మునుగోడులో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల నిరసన 3

# నిజం చెపుతాం

Nijam Cheputham తెలుగు దినపత్రిక

గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం 3

సూర్యాపేట ఆదివారం 04-08-2024 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 3 సంచిక: 161 పేజీలు: 4 వెల: రూ.1/-


# దళితబంధు దారి మళ్లితే చర్యలు

## డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరిక

ఖమ్మం,ఆగస్ట్3( నిజం చెపుతాం న్యూస్ )

దళితబంధు దారి మళ్లితే ఊరుకునేది లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క హెచ్చరించారు. చింతకానిలో దళిత బంధు అమలుపై డిప్యూటీ సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వారం లోపల దారి మళ్లిన వాటిని తిరిగి లబ్దిదారులకు అప్పగించాలన్నారు. దుర్వినియోగంలో లబ్దిదారుని పాత్ర ఎంతో స్పెషల్ ఆఫీసర్లది కూడా అంతేనన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన వారికి రెండో విడుత నిధులు విడుదల చేస్తామని చెప్పారు.

దళిత బంధు కింద మంజూరైనవి లబ్దిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా..? అనేది అధికారులు గుర్తించాలన్నారు. ఇతరులకు అమ్మారా, బదిలీ చేశారా? అనేది తేల్చాలని సూచించారు. వాటన్నిటిని వారంలోగా గుర్తించి తిరిగి లబ్దిదారులకు




అందించేందుకు ప్రత్యేక అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. దళిత బందు కింద మంజూరైన యూనిట్లను అమ్మడం, బదిలీ చేయడం నేరమని చెప్పారు. మేకలు, గొర్రెలు ఎందుకు చనిపోయాయని డిప్యూటీ సీఎం లబ్దిదా రులను ప్రశ్నించారు. వాటికి బీమా ఇప్పించారా..? అని అడిగారు. బర్రెలు, ఆవులు ఏమయ్యాయి..? వాటిని ఎక్కడ అమ్ముకున్నారని డిప్యూటీ సీఎం ప్రశ్నించారు. సీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ పనులలో ఉప యోగించాలని అధికారులకు సూచించారు. జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అధికారులు అనుసంధాన కర్తలుగా వ్యవహరించాలన్నారు.



# హిమాచల్‌లో కుంభవృష్టి విలయం

**ఒక్క ఇల్లును మిగిల్చి...గ్రామాన్ని తుడిచిపెట్టిన వరద**

సిమ్లా,ఆగస్ట్3(నిజం చెపుతాం న్యూస్ )

హిమాచల్ ప్రదేశ్‌లో కుంభ వృష్టి కారణంగా మెరుపు వరదలు పోటెత్తడంతో.. సిమ్లా జిల్లా రాంపూర్ ప్రాంతంలోని సమేజ్ ఖాడ్ తీవ్ర విషాదంలో మునిగిపోయింది. గ్రామంలో ఒక్క ఇల్లు తప్ప అంతా ధ్వంసమైంది. ఆ దుర్ఘటన నుంచి బయటపడిన అనితాదేవీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ తమ భయానక అనుభవాన్ని పంచుకున్నారు. ఆ విలయం సంభవించినప్పుడు మేమంతా నిద్రలో ఉన్నాం. ఒక్కసారిగా వినిపించిన పెద్దశబ్దంతో మా ఇల్లు దద్దరిల్లింది. ఏం జరిగిందో చూసేందుకు మేం బయటకువచ్చాం. తర్వాత చూస్తే అంతా నీరే. ఊరంతా కొట్టుకు పోయింది. అది చూసి మేం వణికిపోయాం. భయంతో మేమంతా భగవతి కాళీమాతా ఆలయం వద్దకు పారిపోయి, తల దాచుకున్నాం. ఈ వినాశనంలో మా ఇల్లు ఒక్కటే మిగిలింది. నా కళ్ల ముందే అంతా కొట్టుకుపోయింది. ఇప్పుడు ఇక్కడ ఎలా, ఎవరితో ఉండాలో తెలియదని అనిత తీవ్ర ఉద్వేగానికి గురయ్యారు. అదే గ్రామానికి చెందిన బక్షి రామ్‌కు ఈ విలయం తీరనినష్టాన్ని మిగిల్చింది. ఆమె 14 మంది కుటుంబసభ్యులను కోల్పోయింది. వారంతా ఈ వరదల్లో కొట్టుకుపోయారు. తెల్లవారుజామున నాకు ఈ విషయం తెలిసింది. నేనప్పుడు రాంపూర్‌లో ఉండటంతో ప్రాణాలతో ఉన్నాను. వెంటనే నేను ఇంటికి వచ్చి చూస్తే ఏమీ మిగల్లేదని చెప్పారు. తనవాళ్లు ఎవరైనా సజీవంగా ఉంటారేమోనని, ఆమె వెతుకుతున్న తీరుతో అక్కడున్నవారి కళ్లు చెమర్చుతున్నాయి. గల్లంతైన వారికోసం ముమ్మర గాలింపుచర్యలు చేపడుతున్నట్లు అధికారులు వెల్లడించారు. వారి జాడను కనిపెట్టేందుకు డ్రోన్లను సైతం మోహరించినట్లు చెప్పారు. ఇప్పటివరకు 8 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. 50 మందికి పైగా గ్రామస్థుల ఆచూకీ తెలియాల్సిఉంది. డిస్ట్రిక్ట్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఉన్నతాధికారి డీసీ రాణా మాట్లాడుతూ.. 60కి పైగా ఇళ్లు కొట్టుకుపోయాయని తెలిపారు. సమేజ్ ఖాడ్ నుంచి రాకపోకలు సాగించే రోడ్డు మొత్తం ధ్వంసమైందని, పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

# సిఎం రేవంత్‌తో ఆనంద్ మహీంద్రా భేటీ

హైదరాబాద్,ఆగస్ట్3( నిజం చెపుతాం న్యూస్ )

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో మహీంద్ర గ్రూపు చైర్మన్ ఆనంద మహీంద్ర సమావేశమయ్యారు. తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేయబోయే స్కిల్ యూనివర్శిటీలో ఆటోమేటివ్ విభాగాన్ని తీసుకోనున్నట్లు ఆయన తెలియజేశారు. జూబ్లీహిల్స్‌లో సీఎం నివాసంలో ఈ సమావేశం జరిగింది. రాష్ట్రంలో పెట్టుబడుల విషయంపై కూడా ఇద్దరి మధ్య చర్చలు జరిగాయి. స్కిల్ వర్ఇసటిలో భాగం కానున్నట్లు ఆనంద్ మహింద్రా తెలిపారు.

# సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు

- సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు
- పారదర్శకంగా సేవల అమలుకు కృషి
- కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం
- సహకార సంఘాల్లో సభ్యులుగా కౌలు రైతులకు చోటు
- ఆప్కాబ్ రాష్ట్రస్థాయి సమావేశంలో మంత్రి అచ్చన్నాయుడు



విజయవాడ,ఆగస్ట్3(నిజం చెపుతాం న్యూస్ )

సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందిస్తామని వ్యవసాశాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలు రైతు చట్టం రద్దు చేసి, త్వరలో కొత్త చట్టం తీసుకొస్తామని అచ్చెన్నాయుడుస్పష్టం చేశారు. సహకార సంఘాల ద్వారా రైతులకు అన్ని విధాలా సేవలు అందించి, కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని అన్నారు. విజయవాడలో శనివారం నిర్వహించిన ఆప్కాబ్ రాష్ట్ర స్థాయి సమీక్ష సమావేశానికి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొని పలు కీలక అంశాలపై చర్చించారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన కౌలురైతు చట్టం రద్దు చేసి.. త్వరలో కొత్త చట్టం తెస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి కౌలు రైతుకు న్యాయం జరగాలని తెలిపారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు ఇస్తామని అన్నారు. నేటి నుంచే వ్యవస్థలో మార్పు రావాలి.. లోపాలు సరిదిద్దాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహకార సంఘాల్లో అవినీతి జరిగిందని వస్తున్న వార్తలపై విచారణ చేయిస్తామని హెచ్చరించారు. ఆప్కాబ్ వాట్సాప్ బ్యాంకింగ్ సేవలు ప్రారంభిస్తా రని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. ఏ ప్రభుత్వానికైనా, ప్రజలకైనా వ్యవసాయం మరియు సహకార సంఘాలు అత్యంత ప్రాధాన్యమైనవి అన్నారు. ఈ రంగాలు లేని సమాజాన్ని కూడా ఊహించలేమన్నారు. 2019లో తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేసి 2016లో చేసిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. భూ యజమాని అంగీకారం ఉంటేనే కార్డు ఇవ్వాలని మెలిక పెట్టడంతో, గతంలో వచ్చిన ప్రయోజనాలు కూడా అందక రైతులకు అన్యాయం జరుగుతోందన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు, ప్రభుత్వ పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సహకార వ్యవస్థలో ఈ-కేవైసీ అమలు చేసి పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. కౌలు రైతులను సహకార సంఘాల్లో సభ్యులుగా చేర్చి రుణాలు అందించాలని, చిట్టచివరి కౌలు రైతుకు కూడా న్యాయం జరగాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. కమర్షియల్ బ్యాంకులకు ధీటుగా సహకార సంఘాలను తీర్చిదిద్దాలని, నూతన సంస్కరణలతో రైతుల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. సొంత రైతులే వ్యవసాయాన్ని వదిలేస్తున్న నేపథ్యంలో, సాగు బాధ్యతను కౌలు రైతులే తీసుకుంటున్నారని తెలిపారు.

# అధ్యక్ష అభ్యర్థుల మధ్య చర్చ

**కమలతో చర్చకు సిద్దమన్న ట్రంప్**





వాషింగ్టన్,ఆగస్ట్3(నిజం చెపుతాం న్యూస్ )

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అధికార డెమోక్రటిక్ పార్టీ తరపున కమలా హారిస్ అభ్యర్థిత్వం ఖరారైంది. ఈ నేపథ్యంలో ఆమెతో ముఖాముఖి చర్చ జరిపేందుకు రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి, మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సిద్ధమయ్యారు. ఈ మేరకు ఫాక్స్‌న్యూస్ ఆఫర్‌ను ఆయన అంగీకరించారు. ఈవిషయాన్ని ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియా ఖాతాలో తాజాగా వెల్లడించారు. వచ్చే నెలలో వీరి మధ్య డిబేట్ జరగనుంది. సెప్టెంబరు 4న ఫాక్స్ న్యూస్ నిర్వహించే ఈవెంట్‌లో కమలా హారిస్ తో డిబేట్ జరిపేందుకు అంగీకరించా. వాస్తవానికి ఇదే తేదీన ఏబీసీ ఛానల్‌లో జో బైడెన్‌తో నేను ముఖాముఖి చర్చలో పాల్గొనాల్సింది. అధ్యక్ష రేసు నుంచి ఆయన వైదొలగడంతో ఆ డిబేట్ రద్దయ్యింది. ఫాక్స్‌న్యూస్ డిబేట్ పెన్సిల్వేనియాలో జరుగుతుంది. బైడెన్‌తో జరిగిన చర్చలోని రూల్స్ అన్నీ దీనికి వర్తిస్తాయి. కానీ ఈసారి పూర్తిస్థాయిలో ప్రేక్షకులు కూడా ఉంటారని ట్రంప్ వెల్లడించారు. అయితే.. ఈ డిబేట్, దాని కండీషన్స్‌కు హారిస్ అంగీకరించారా? లేదా అన్నది మాత్రం ఇంకా తెలియరాలేదు. ట్రంప్‌తో చర్చ గురించి ఆమె ప్రతినిధులు ఇంకా స్పందించలేదు. అయితే, ఆయనతో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమేనని గతంలో కమలా హారిస్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అప్పటికి ఆమె అభ్యర్థిత్వం ఖరారు కాకపోవడంతో ట్రంప్ దానిపై స్పందించలేదు. తాజాగా హారిస్ పోటీ ఖాయమవడంతో డిబేట్‌కు అంగీకరిస్తున్నట్లు మాజీ అధ్యక్షుడు పేర్కొన్నారు. కమలా హారిస్, ట్రంప్ మధ్య ముఖాముఖి చర్చ జరిగితే.. అది ఈ ఎన్నికల్లో అధ్యక్ష అభ్యర్థుల మధ్య జరగనున్న రెండో డిబేట్ కానుంది.



# సిద్దిపేట జిల్లాలో అడుంగటుతున్న ప్రాజెక్టులు

- మిడ్ మానేరు నుంచి నీటిని పంపింగ్ చేయండి
- మంత్రి ఉత్తమ్‌కుమార్‌కు హరీష్ రావు లేఖ

హైదరాబాద్,ఆగస్ట్3(నిజం చెపుతాం న్యూస్ )

సిద్దిపేట జిల్లాలోని ప్రాజెక్టులు అడుగంటిపోతున్నాయని, జలాశయాల్లో నీళ్లు లేక, వర్షాలు రాక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. పంటలు వేయాలా? వద్దా అనే అయోమయంలో రైతులు ఉన్నారని చెప్పారు. మిడ్‌మానేరు నుంచి నీటిని పంపింగ్ చేసేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలంటూ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి లేఖ రాశారు. గతేడాది ఆగస్టులో ఆయా జలాశయాల్లో నీరు నిల్వ ఉన్నదని పేర్కొన్నారు. 'సిద్దిపేట జిల్లాలోని అన్నపూర్ణ (అంతగిరి) రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లు పూర్తిగా నీళ్లు లేక రిజర్వాయర్లు అడుగంటి పోయే పరిస్థితికి చేరుకున్నాయి. గత సంవత్సరం ఇదే ఆగస్టు నెలలో అనంతగిరి రిజర్వాయర్‌లో 3.32 టీఎంసీల నీళ్లు ఉంటే ప్రస్తుతం 0.75 టీఎంసీలు, రంగనాయక సాగర్‌లో 2.38 టీఎంసీలకుగాను ప్రస్తుతం 0.67 టీఎంసీలు, మల్లన్నసాగర్‌లో 18 టీఎంసీలకుగాను ప్రస్తుతం 8.5 టీఎంసీలు, కొండ పోచమ్మ సాగర్‌లో 10 టీఎంసీలకుగాను ప్రస్తుతం 4.5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయి. ఒకవైపు రిజర్వాయర్లలో నీళ్లు లేక, మరోవైపు వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. పంటలు వేయాలా వద్దా అనే అయోమయంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. గత సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే జిల్లాల పంటల సాగు విస్తీర్ణం కూడా తగ్గి పోయింది. కాబట్టి రాజకీయాలు పక్కనబెట్టి మిడ్ మానెర్ నుండి అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లకు నీటిని పంపింగ్ చేసేలా ఇరిగేషన్ అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలని, అదేవిధంగా కాలువల ద్వారా నీటిని విడుదల చేసి ఆయకట్టుకు నీళ్లందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రైతాంగం పక్షాన కోరుతున్నానని లేఖలో పేర్కొన్నారు.

# మిర్యాలగూడ డివిజన్ లో నయా సైబర్ మోసం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3 (నిజం చెపుతాం)

బాధితుల వీక్ నెస్ "క్యాష్"చేసుకుంటున్న ముఠా

పెట్రోల్ బంకు లే టార్గెట్ గా టాలెంట్ వాడేస్తున్న గ్యాంగ్

ముఠా ఆగడాలకు చెక్ పెట్టిన పోలీసులు

పెట్రోల్ బంకు కార్మికులు చాలా అలర్ట్ గా ఉండండి.కమీషన్ కు ఆశ పడి ఎవరికి పడితే స్వైపింగ్ ద్వారా డబ్బులు ఇస్తున్నారా...తస్మాత్ జాగ్రత్త. పది రూపాయలకు ఆశపడ్డారో...వేలకు వేలు డబ్బులు పోవడం పక్కా.అలాంటి ముఠా ఒకటి మీ చుట్టే తిరుగుతూ మోసాలకు పాల్పడుతుంది.నమ్మించి మోసం చేసే గ్యాంగ్ ట్రిక్స్ చూసి ఖాకీలే ఖంగుతిన్నారు.కొత్త తరహా సైబర్ మోసం చూసిన నల్గొండ జిల్లా పోలీసులు....పెట్రోల్ బంకు నిర్వహకులను అప్రమత్తం చేశారు.

పల్నాడు జిల్లాకు చెందిన ఐదుగురు ముఠా సభ్యులు సైబర్ మోసాల్లో నయా ట్రిక్స్ కనిపెట్టారు. వీరు గతంలో పెట్రోల్ బంకుల్లో క్యాషియర్ మరియు మేనేజర్ గా పనిచేశారు.స్వైపింగ్ మిశిన్ ఆపరేటింగ్ లో ఆరితేరి ఉన్నారు. ఆ అనుభవమే వారిని చెడు దోవ పట్టింది.మోసాలు ఎలా చేయాలో నేర్పించింది.ఇంకేం నెల జీతం ఉద్యోగానికి స్వస్తి చెప్పిన ముఠా... ఈజీ మనీపై దృష్టి పెట్టింది.ముఠాగా ఏర్పడి మోసాలు చేసేందుకు బయలు దేరింది.నల్గొండ జిల్లాలోని హైవేపై రద్దీగా ఉండే పెట్రోల్ బంకులే టార్గెట్ గా వారి టాలెంట్ అంతా వాడేశారు.

## మోసం ఎలా చేస్తారంటే ??

వారి వద్ద నున్న క్రెడిట్,డెబిట్ కార్డు పట్టుకుని పెట్రోల్ బంకులకు వెళ్తుంది గ్యాంగ్.కమీషన్ ద్వారా తమ కార్డు స్వైపింగ్ చేసుకుని క్యాష్ ఇవ్వాలని రిక్వెస్ట్ చేస్తారు ముఠా సభ్యులు.ఇక పది,ఇరవై రూపాయలకు ఆశపడ్డ క్యాషియర్స్ సహజంగానే రిక్వెస్ట్ యాక్సప్ట్ చేస్తారు.కార్డు ఇచ్చాకా పిన్ నెంబర్ ఎంటర్ చేసేటప్పుడు వారి టాలెంట్ చూపిస్తారు.అమౌంట్ సక్సెస్ ఫుల్ అని వచ్చాకా.... క్యాష్ లెక్క పెట్టి ఇచ్చే లోపే మాయ చేసేస్తారు.మాటల్లో పెట్టి స్వైపింగ్ మిషన్ లో గల "వైడ్" అనే ఆప్షన్ ద్వారా అమౌంట్ రీ బ్యాక్ చేసేసుకుంటారు.అయితే సహజంగా ఇలాంటి జిమ్మిక్కు ఎవరికి అర్థం కాదు.ఎంతసేపు క్యాష్ అకౌంట్ లో డెబిట్ అయ్యిందా...సక్సెస్ ఫుల్ మెసేజ్ వచ్చిందా అని చూసుకోవడం తప్పా.....బిజీలో పడి అమౌంట్ మళ్ళీ అవతలి వాల్ల అకౌంట్ లోకి మల్లిందన్న విషయాన్ని అస్సలు గమనించరు.సరిగ్గా ఇదే వీక్ నెస్ క్యాష్ చేసుకున్న ముఠా నల్గొండ జిల్లా లోని ఏడు బంకుల్లో ఈ తరహా మోసాలకు పాల్పడింది.చివరకు పాపం పండి కటకటాల్లో ఊచలు లెక్కిస్తుస్తుంది.వేములపల్లికి చెందిన భాదితుడు ఇచ్చిన ఫిర్యాదుతో పోలిసులు తీగ లాగితే డొంక కదిలింది. నయా సైబర్ మోసం వెలుగు చూసింది.

## నిందితులు ఎలా పట్టుబడ్డారంటే లి??

బ్యాంక్ అకౌంట్స్ ప్రూఫ్స్ ద్వారా ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు వారిని రిమాండ్ కు తరలించారు.పట్టుబడ్డ నిందితుల నుంచి లక్షా 80 వేల నగదు,డెబిట్,క్రెడిట్ కార్డ్స్,రెండు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు.కాగా కమీషన్ కు ఆశ పడి పెట్రోల్ బంకు కార్మికులు...ఇలాంటి నేరగాళ్ల మాయలో పడొద్దని పోలీసులు హెచ్చరిస్తున్నారు. స్వైపింగ్ మిషిన్ గుర్తు తెలియని చేతిలో పెట్టవద్దని సూచిస్తున్నారు.

# గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం



బోలగాని జయరాములు కెజికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

వలిగొండ ఆగస్టు 3 (నిజం చెపుతాం)

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కల్లుగీత కార్మిక ఉద్యమాలలో పనిచేస్తూ అమరులైన బొమ్మగాని ధర్మ బిక్షం, బైరు మల్లయ్య, తొట్ల మల్సూర్, సూదగాని ఎట్టయ్య లాంటి ఎందరో అమరవీరులు కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం వారి అభివృద్ధి కోసం తమ జీవితాలను త్యాగం చేసిన వారిని స్మరిస్తూ వారు చూపిన మార్గంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో కల్లుగీత కార్మిక సంఘం కార్మికుల సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తామని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బోలగాని జయరాములు అన్నారు. శనివారం వలిగొండ పట్టణంలోని శివశక్తి ఫంక్షన్ హాల్ కేజీకేఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన అమరుల యాది సభ పలుసం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జయరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తిపై ఆధారపడి ఉన్నాయని కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం ఏ ప్రభుత్వాలు కూడా సంపూర్ణ ప్రయత్నాలు చేస్తలేవు అని వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తున్నారని వారికి హామీల వరకే పరిమితం అవుతున్నారని అభివృద్ధి కోసం సంక్షేమం కోసం అధిక నిధులు కేటాయించకపోవడం వృత్తి రక్షణకు ఆధునీకరణ చేయకపోవడంతో కల్లుగీత వృత్తిలో గీతా కార్మికులు క్రమంగా తగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేసి కల్లుగీత కార్మిక సంఘం నాయకులు కొన్ని హక్కులను సాధించారని వాటిని కాపాడుకుంటూ కల్లుగీత వృత్తి రక్షణ కోసం కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం అధిక నిధులు విడుదల చేయడం కోసం ఆధునికరించడం కోసం భవిష్యత్తులో గీతా కార్మికులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అందుకు వృత్తి రక్షణ కోసం పనిచేసే అమరులైన అమరుల స్ఫూర్తితో సంఘం ముందుకు వెళుతుందని తెలిపారు. కేజీకేస్ జిల్లా అధ్యక్షులు రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా నందనం వద్ద ఉన్న నీర కేంద్రానికి నిధులు కేటాయించి వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మికుల ప్రయోజనాల కోసం నిరంతరం పనిచేస్తున్న కేజీ కేఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య మండల అధ్యక్షులు పబ్బతి మల్లేశం మండల నాయకులు కొండూరు సత్తయ్య కొండూరు అంజయ్య పలుసం లింగం బంధారపు ధనంజయ గాజుల వెంకటేశం గంధమల్ల గోపాల్ పలుసం చంద్రమౌళి శంకరయ్య లోడే మల్లేశం మద్దెల మారయ్య మండలంలోని వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో టిఆర్ ఎస్ వి ఆధ్వర్యంలో నిరసన



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3 (నిజం చెపుతాం)

జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరసిస్తూ రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను మిర్యాలగూడ ఆర్టీసీ బస్టాండ్ వద్ద దహనం ను అడ్డుకున్న పోలీసులు మిర్యాలగూడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నదని ఆరోపిస్తూ, టిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి సోయెబ్ నేతృత్వంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను ఆర్టీసీ బస్టాండ్ వద్ద దహనం చేయడానికి ప్రయత్నించినప్పటికీ, పోలీసులు వెంటనే అప్రమత్తమై నిరసన కారులను అడ్డుకున్నారు. నిరసన సందర్భంగా ఉద్రిక్తత నెలకొనడంతో పోలీసులు నిరసన కారులను అరెస్టు చేసి, పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ ఘటనలో ప్రధానంగా టిఆర్ఎస్వి ప్రధాన కార్యదర్శి షోయబ్ ను పోలీసులు అడ్డుకోవడం జరిగింది. నిరసన కార్యక్రమంలో భాగంగా నిరుద్యోగ యువతను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో వివరిస్తూ, ఆ పార్టీ నాయకత్వాన్ని ఖండించారు.నిరసన కారులు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం, జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేయడం వంటి విషయాలను తిప్పికొట్టారు.

## తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు తొలగించకూడదు



తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ డిమాండ్

ఆలేరు ఆగస్టు 3 (నిజం చెపుతాం)

భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు కోసం ముఖ్యంగా తెలుగు మాట్లాడే వారికి ప్రత్యేక తెలుగు రాష్ట్రం కావాలని ఆమరణ నిరాహార దీక్ష చేసి ఆత్మబలిదానం గావించి తెలుగు రాష్ట్రాన్ని సాధించి తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని కాపాడిన మహనీయుడు పొట్టి శ్రీరాములు.ఆ మహనీయుడి జ్ఞాపకార్థం మన తెలుగు విశ్వవిద్యాలానికి వారు పేరు పెట్టుకుని భావితరాలకు వారి త్యాగాన్ని గౌరవించుకుంటున్నాము .కానీ శుక్రవారం నాడు జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు బదులుగా సురవరం ప్రతాపరెడ్డి పేరు పెట్టాలని భావించడం ఎంత మాత్రం సరికాదనీ సురవరం ప్రతాపరెడ్డి తెలంగాణకు అందించిన సేవలు చిరస్మరణీయం ప్రతాప్ రెడ్డి ని గౌరవించే క్రమంలో పొట్టి శ్రీరాములు పేరును తొలగించడం భావ్యం కాదనీ సురవరం ప్రతాప్ రెడ్డి జ్ఞాపకార్థం కొత్త ప్రాజెక్టుకు వారి పేరు పెట్టి వారిని గౌరవించాలి కానీ తెలుగు విశ్వవిద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరు ఉంచాలని తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ తరఫున ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాస్ యాదాద్రి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవాదళ్ కమిటీ అధ్యక్షులు,కస్తూరి వెంకటేష్ యాదాద్రి జిల్లా ఆర్యవైశ్య మహాసభ యువజన సంఘం జిల్లా కోశాధికారి,సముద్రాల శివ సమావేశం లో పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



దేవస్థానం ఉద్యోగుల బదిలీల పై బీజేపీ ధర్నాను తీవ్రంగా ఖండిస్తున్నాము

గంధ మల్ల ప్రాజెక్టుతో ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తా

యాదగిరిగుట్ట,ఆగస్టు3( నిజంచెపుతాం) యాదగిరిగుట్ట పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను శనివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య లబ్ధిదారులకు పంపిణీ చేశారు.మొదటి రోజు యాదగిరిగుట్ట బొమ్మలరామారం, తుర్కపల్లి,రాజపేట మండలాల లబ్ధిదారులకు పంపిణీ చేశారు.బొమ్మలరామారం మండలంలో 79 మందికి,తుర్కపల్లి మండలంలో 63 మందికి రాజపేట మండలంలో 76 మందికి,యాదగిరిగుట్ట పట్టణం,మండలంలో 114 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు.తొమ్మిది రోజుల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అన్ని శాఖల పద్దుల పై పూర్తి స్థాయిలో చర్చలు కొనసాగాయని అన్నారు.ఆలేరు నియోజకవర్గంలో తాగు సాగు నీరు అందలేదన్నారు.అదేవిధంగా నియోజకవర్గ అభివృద్ధి కి నోచుకోలేదన్నారు.నవాబ్ పేట రిజర్వార్ ద్వారా నియోజకవర్గనికి నీరు అందిచాలని ప్రతిపాదన చేశామన్నారు.బస్వాపుర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం నియోజకవర్గలోని పలు తాండలు, గ్రామాల భూములు కోల్పోయారాని,ఇంకా కూడా బాధితులకు నష్టపరిహారం అందలేదని,వారికి నష్టపరిహారం ఇవ్వలని ప్రభుత్వన్నీ కోరామన్నారు.గంధమల్ల చెరువు అభివృద్ధి చేసి పెద్దగా చేస్తే 10మండలాల వరకు సశ్యసమలం అవుతుందన్నారు.గంధమల్ల ప్రాజెక్టును 1.3 టిఎంసి,2 టిఎంసిల,వరకు ప్రాజెక్ట్ నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.అదేవిధంగా పలు ప్రాంతాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందియడం కోసం కూడా చర్యలు చేపట్టాలన్నారు.1800కోట్లు రూపాయల తో యాదగిరిగుట్ట అభివృద్ధి జరిగిన స్థానికులు ఎవరు సంతోషంగా లేరన్నారు. యాదాద్రి అభివృద్ధి పేరు మీద భూములు కొంచుకోవడం జరిగిందని వారికి ఇప్పటికీ పారితోషకం ఇవ్వలేదు అన్నారు. రైతు బీమా, రైతు భరోసా కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్ఓసి చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందిస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల కోసం మాట్లాడితే యాదాద్రి ఆలయం కోసం మాట్లాడినట్టు మాటలను వక్రీకరించి బిజెపి నాయకులు చేసిన ధర్నాను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈనాడు యాదగిరిగుట్ట అభివృద్ధి %బాశ్రీశీష% మాట్లాడని నాయకులు ఇప్పుడు మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. యాదాద్రిలో నూతనంగా 1000 గదులతో సత్ర నిర్మాణం చేయాలని సంబంధిత మంత్రిని కోరడం జరిగిందన్నారు. యాదాద్రి ఆలయంలో అవినీతి అధికారులు,ఉద్యోగులను ఉపయోగించేది లేదన్నారు. నిరంతరం ప్రజల్లో ఉంటూ అభివృద్ధి సేవలు చేస్తుంటే నిరాదరణ లేని ఆరోపణలు మంచిది కాదన్నారు. మొదటి తిరుపతి గా అభివృద్ధి చెందుతున్న యాదాద్రి ఆలయానికి అందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వీరసారపు యాదగిరి గౌడ్, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, కానుగు బాలరాజు గౌడ్, మున్సిపల్ చైర్మన్ సుధా, కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజపేటలో తల్లిపాల వారోత్సవాలు



రాజపేట,ఆగస్టు3(నిజంచెపుతాం) రాజాపేట సెక్టార్ పరిధిలో శనివారం తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మూడవ రోజు ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణకుమారి ఆధ్వర్యంలో నమిల గ్రామంలో నిర్వహించారు. ఆరు నెలలు నిండిన చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించి పాల్గొన్న తల్లులతో తల్లిపాలు అమృతం కన్నా గొప్పనైనవని, తల్లులందరు తల్లిపాలనే పిల్లల పట్టించాలని తల్లులు పౌష్టికరమైన ఆహారాన్ని తిన్నప్పుడే బిడ్డకి పాలు సమృద్ధిగా వస్తాయని వివరించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పాముకుంట, కాషాగూడం, మోల్లగూడెం,నర్సాపురం, రేణిగుంట గ్రామాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు ఏఎన్ఎంలు ఆశలు తల్లులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు. కుర్రారం అంగన్వాడి కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ర్యాలీ గర్భిణీ బాలింతలకు తల్లులకు తల్లిపాల యొక్క ప్రాముఖ్యత గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం మాధవి అంగన్వాడి టీచర్ స్వప్న, మహేశ్వరి, ఆశ స్వరూప, గర్భిణీ బాలింతలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఇన్నోవేటర్ 2024' దరఖాస్తు గడువు ఆగస్టు 10వ తేదీ వరకు పొడిగింపు




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 03(నిజం చెపుతాం)

ఇంటింటా ఇన్నోవేటర్ 2024 కార్యక్రమం కోసం అప్లికేషన్స్ దరఖాస్తు చేసుకునే గడువును పొడిగిస్తున్నట్లు తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ ప్రకటిస్తోంది. ఆవిష్కర్తలు తమ ఎంట్రీలను సమర్పించడానికి ఆగస్టు 10వ తేది వరకు ఆఖరీ తేదీని పొడిగించడం జరిగింది. ఈ ఏడాది 6వ ఎడిషన్ తో ముందుకు వచ్చిన ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమం గ్రామీణ తెలంగాణాలో ఆవిష్కరణ, వ్యవస్థాపకతను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. స్థానిక సవాళ్లకు పరిష్కారాలను తీసుకువచ్చే ఉద్దేశంతో, తమ ఆలోచనలతో సరికొత్త ఆవిష్కరణలు తయారు చేసిన ప్రజలను రాష్ట్ర ప్రజలకు పరిచయం చేస్తూ, ఆ ఆవిష్కరణలను ఆగస్టు 15న ప్రదర్శించే అవకాశాన్ని అందిస్తుంది. గ్రామీణ తెలంగాణలో ఉన్న ప్రతి ఒక్క ఆవిష్కర్తను ఇంటింటా ఇన్నోవేటర్ కు దరఖాస్తు చేసుకోవలసిందిగా కోరడం జరిగింది.తమ అద్భుతమైన ఆలోచనలతో,స్థానిక సమస్యలకు ఆవిష్కరణలు తయారు చేసి ఆ సమస్యకు అడ్డుకట్ట వేసిన ప్రతి ఒక్క ఆవిష్కర్తను దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానిస్తున్నాము. సవాళ్లను పరిష్కరించే అత్యంత ఆశాజనకమైన పరిష్కారాలు ఆగస్టు 15, 2024న అవార్డులతో వారిని అభినందించడం జరుగుతుంది.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

తుర్కపల్లి, ఆగష్టు 03(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి, కొండాపూర్ గ్రామానికి చెందిన ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను లబ్ధిదారులకు శనివారం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ,వాసాలమర్రి గ్రామానికి చెందిన దొమ్మాట రాములమ్మ, కనుక మనెమ్మ ,కొండ నరసింహులు, గొరింకల రవి, కొండాపూర్ గ్రామానికి చెందిన తూటి యాదయ్యకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసాలమర్రి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొమ్మాట బాబు, మండల నాయకులు శివరాత్రి జహంగీర్, దేవరాజు పవన్ రాజు, పలుగుల వెంకటేశ్వర్లు, పలుగుల జనార్ధన్, ఆకుల శ్రీనివాస్, పోగుల నర్సింలు, మండల భాను, మచ్చ నరేష్ ,మచ్చ బాబు, దొమ్మాట రాజు, గడ్డమీది వేణు, చిన్నూరి అజిత్ , పలుగుల యాదగిరి, మండలి దుర్గాప్రసాద్, చిన్నూరి మహేష్, , చిన్నూరి దానయ్య, చిన్నూరి బాల మల్లేష్, చిన్న రాజు నవీన్, పలుగుల బిక్షపతి, పోగుల శ్రీనివాస్, చిన్నూరి హరీష్, పోతరాజు బాబు, పోతరాజు మహేందర్, పలుగుల ప్రేమ్చందర్, బెజ్జన బోయిన మహేష్ ,దొమ్మాట కుమార్, చిన్న రాజు సురేష్, మధు, బాబు, అశోక్, చుక్క రామనర్సయ్య ,లక్కాకుల నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



## ఏబిసిడి వర్గీకరణతో మాదిగల అభివృద్ధికి దోహదం: మంద శివ మాదిగ



మిర్యాలగూడ ప్రతినిధి, ఆగస్టు 3 (నిజం చెపుతాం):

ఎస్సీ ల వర్గీకరణతో మాదిగల అభివృద్ధి

బిజెపి దళిత మోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ మాదిగ ఎస్సీల ఏబిసిడి వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టులో తీర్పు ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. శనివారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గత 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ కోసం సుదీర్ఘ పోరాటం జరుగుతుందని, ఈ సుదీర్ఘ పోరాటంలో ఎంతోమంది అమరులైనారని తెలిపారు.గత ప్రభుత్వాలు ఏమీ పట్టించుకోని సందర్భంలో, ఎన్డీఏ గవర్నమెంట్ గౌరవనీయులు శ్రీ నరేంద్ర మోడీ గారు మాదిగలకు జరిగిన తీవ్ర అన్యాయాన్ని గ్రహించి, స్వయంగా మోడీ గారి చొరవతో దీనికి పరిష్కారం మార్గం లభించిందని తెలిపారు. ఏబిసిడి వర్గీకరణతో మాదిగల అభివృద్ధికి ఎంతో దోహదం పడుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన చిమిర్యాల మాజీ సర్పంచ్,సర్పంచ్ ఫోరం మాజీ మండల అధ్యక్షులు దోనూరు జైపాల్ రెడ్డి

సంస్థాన్ నారాయణపూర్ ఆగస్టు 3 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండలం చిమిర్యాల గ్రామానికి చెందిన సుర్వి మల్లయ్య 60000/-,మల్లేపల్లి వీరారెడ్డి 45000/-,మండలోజు లక్ష్మ చారి 28500/-,కేసాని రాములు 22500/- రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు మునుగోడు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సిఫార్సు చేయగా,వారి సహకారంతో ఈ చెక్కులను మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దోనూరు జైపాల్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కేసాని రాజు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుర్వి ముత్యాలు,సుర్వి నరేష్,దవుల నవీన్,వర్కల శ్రీకాంత్,కేసాని మల్లేశం,తరుణ్,గ్రామస్తులు దేవనగోని అంజయ్య,కేసాని స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## కులగనన 42 శాతం రిజర్వేషన్ల కొరకై బీసీ సంక్షేమ సంఘం నిరసన ఆర్డిఓ కి వినతి పత్రం..పోలగాని వెంకటేష్ గౌడ్



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3(నిజం చెబుతాం). కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీని అమలు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆర్ కృష్ణయ్య ఆదేశానుసారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవో ఆఫీసు ముందు నిరసన తెలిపారు. అనంతరం ఆఫీసు సిబ్బందికి రిప్రజెంటేషన్ అందజేశారు. వేములపల్లి బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పల్ల వెంకటయ్య, మిర్యాలగూడ మండల బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు నక్క నగేష్ ఆధ్వర్యంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో శిలా శాసనాలు అనే పేరు ప్రకటించినట్లు తక్షణమే కులగణన చేసి వారు ప్రకటించినట్లు 42 శాతం బీసీ రిజర్వేషన్లు స్థానిక సంస్థలలో పెంచాలని, కోరుచున్నాము కేంద్ర ప్రభుత్వం కుల గణన అంశాన్ని హేళన చేసే విధంగా కులాలు లేని వారే కుల గణన అంశాన్ని కోరుతున్నారనే వ్యాఖ్యలను నిరసించాలని ఈనెల 3 తేదీ నుంచి జాతీయ బీసీ సంక్షేమ సంఘం టైగర్ ఆర్ కృష్ణ అన్న ఆధ్వర్యంలోఅన్ని జిల్లాల కేంద్రాల్లో నిరసనకై తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ పిలుపుమేరకు జరిగే నిరసన కార్యక్రమాలలో ఇవి ప్రధాన డిమాండ్లు...

1. తక్షణమే కుల గణన షెడ్యూలు ప్రకటించాలి.
2. ఇచ్చిన హామీ మేరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచి తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి.
3. దీనిపై బిజెపి రాష్ట్ర పార్టీ తమ వైఖరి తెలియజేయాలి. ఇందుకే పెంచిన బీసీ రిజర్వేషన్లు (42%) అన్ని రంగాలలో అమలకై షెడ్యూలు 9లో పెట్టి పార్లమెంటులో ఆమోదింప చెయ్యాలి. నామినేటెడ్ పోస్టులలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు అవకాశం కల్పించాలి మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీని బీసీలకు కేటాయించాలని కోరుచున్నాము కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు జెలా వెంకటేశ్వర్లు సైదులు రామకృష్ణ విష్ణు శ్రీను రాములు నాగయ్య వీరమల్ల సైదులు బీసీ నాయకులు పాల్గొన్నారు

## శతమన్యు కి కాంస్య పథకం

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3(నిజం చెపుతాం).

స్కేటింగ్ పోటీల్లో కాంస్య పతకం..హైదరాబాదులోని బాచుపల్లి లో నిర్వహించిన ఐదవ ఇంటర్ స్కూల్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్షిప్ 2024 పోటీల్లో మిర్యాలగూడ విద్యార్థి బట్టు శతమన్యు కాంస్య పథకం సాధించాడు. పట్టణానికి చెందిన ప్రముఖ గైనకాలజీ వైద్యురాలు రమాదేవి, న్యాయవాది వెంకటేశ్వర్లు దంపతులు కుమారుడైన శతమన్యు స్థానిక విశ్వ భారవి పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్నాడు. చిన్నతనం నుంచి స్కేటింగ్లో తల్లిదండ్రులు శిక్షణ ఇప్పిస్తుండగా గతంలో పాఠశాల స్థాయిలో జిల్లా స్థాయిలో పలు బహుమతులు సాధించాడు. 9 ఏళ్లలోపు వయసు వారి విభాగంలో శతమన్యు ప్రతిభచూపి పథకం సాధించాడు. శతమన్యును పలువురు అభినందించారు

## తల్లిపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం..



.ఏఎన్ఎం సరిత....

తిరుమలగిరి సాగర్ మండలం.. మెగ్యతండ: గ్రామం లో తల్లి పాల వారోత్సవాలు ఘనంగా జరిగాయి .

తల్లిపాల తోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యమని ఏఎన్ఎం సరిత అన్నారు. శనివారం మండల పరిధిలో మెగ్యతండ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డ ప్రసవం జరిగిన అరగంటలోపు తల్లి ముర్రుపాలు పట్టించాలన్నారు. తల్లిపాల ద్వారా పిల్లలలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అదేవిధంగా పుట్టినప్పటి నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం మొదలు పెడుతూ ప్రతి బిడ్డకు 24 నెలలు వచ్చేంతవరకు తల్లిపాలు కొనసాగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ పూలమ్మ, జ్యోతి,కార్యదర్శి సోనీ ఆశా కార్యకర్తలు పి పద్మ ,ఆర్ పద్మ పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడ

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3(నిజం చెపుతాం)

మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడగా తీర్చిదిద్దరమే లక్ష్యంగా మన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. మన మిర్యాలగూడ తెలంగాణ రాష్ట్రంలో ప్లాస్టిక్ రహిత ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలని సంకల్పానికి మద్దతుగా ఈరోజు మిర్యాలగూడ నగర సేవా ప్రముఖ సరికొండ ప్రీతం రాజు గారి ఆధ్వర్యంలో ఆర్య సమాజం మిర్యాలగూడ, బస్తీ సేవా ప్రముఖులు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో సమావేశమయ్యారు. తదుపరి, మిర్యాలగూడలోని రైతు బజార్లో రైతులకు ప్లాస్టిక్ కవర్స్ నిషేధం గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్య సమాజం కమిటీ సభ్యులు చెరుపల్లి కరుణాకర్, గూడూరు శ్రీనివాస్, అంకెనపల్లి సుధాకర్, తిప్పన వెంకట్ రెడ్డి గారు, రామ్ చందర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రద్దు – పర్యావరణానికి ముద్దులి

ఈ సందేశం ద్వారా మిర్యాలగూడ ప్రజలకు ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని పిలుపునిస్తున్నారు. ప్లాస్టిక్ రహిత మిర్యాలగూడ లక్ష్యం సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు.

## జే.ఎం.జే పాఠశాలలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం




ఆలేరు ఆగస్టు 3 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో శనివారం నాడు ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు.ఈ ప్రమాణ స్వీకారం మహోత్సవం ప్రిన్సిపల్ సిస్టర్ జయ భార్గవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆ పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ అనిస్ హాజరయ్యారు. ఇలాంటి ప్రోగ్రామ్స్ స్కూల్లో ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థుల్లో లీడర్షిప్ క్వాలిటీస్ పెరుగుతాయని పాఠశాల వయసు నుంచే ఇతరులకు సహాయం చేయాలి మంచి చేయాలని ఆలోచన అలబడుతుందని అన్నారు. స్కూల్ ఎలక్షన్స్ నిర్వహించిన వలన విద్యార్థులకు ఎలక్షన్ల పై అవగాహన ఏర్పడుతుందని అన్నారు.అనంతరం పాఠశాలలో ఏర్పాటుచేసిన విద్యార్థుల మార్చి ఫస్ట్,సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,ఉపాధ్యాయేతర సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ పి ఆర్ స్కూల్లో మిషన్ పరివర్తన్' ప్రోగ్రామ్-సి.ఐ నాగార్జున




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3(నిజం చెపుతాం)

మాదకద్రవ్యాల రహిత జిల్లాయే లక్ష్యంగా నల్లగొండ జిల్లా ఎస్పీ శ్రీ శరత్ చంద్ర పవర్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు ఈరోజు ఎస్ పి ఆర్ స్కూల్ నందు మిషన్ పరివర్తన్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు మాదకద్రవ్యాల వల్ల కలుగు దుష్ప్రభావాల గురించి మరియు సైబర్ నేరాలు, షీ టీం %డ% డయల్ -100 ల యొక్క ప్రాముఖ్యత గురించి టూ టౌన్ సీఐ నాగార్జున గారు అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్పీఆర్ స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు, టీచర్లు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం ద్వారా యువతకు మరియు ప్రజలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు మరియు సైబర్ నేరాల పట్ల అవగాహన పెంపొందించడం జరిగింది.

## మునుగోడులో ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల నిరసన



అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

బ్లాక్ రిబ్బన్లు ధరించి మౌన ప్రదర్శన

చలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

మునుగోడు ఆగస్టు..03 : భారతదేశ ప్రధాన న్యాయస్థానం అయినటువంటి సుప్రీం కోర్టు ఈనెల ఒకటవ తేదీన ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు నివ్వాదని వ్యతిరేకిస్తూ మునుగోడు మండల కేంద్రములో జాతీయ మాలమహానాడు ఆధ్వర్యములో డాక్టర్ బి అర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాలబిషేకం నిర్వహించారు..అనంతరం అంబేద్కర్ విగ్రహం ముందు నోటికి నల్ల రిబ్బన్లు ధరించి నిరసన వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా ఈనెల 7,8,9 వ తేదీలలో నిర్వహించే సమాజిక చైతన్య దీక్షల కడ పత్రాలను ఆవిష్కరించారు...జాతీయ మాలమహానాడు జాతీయ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు పాల్గొని మాట్లాడారు.. జాతీయస్థాయిలో మాల,మహార్ అనుబంద కులాల సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పూర్తిగా రాజ్యాంగ వ్యతిరేకం అని దళితుల విభజన ప్రయత్నాలు మానుకోవాలని డిమాండ్ చేశారు.సుప్రీం కోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఇవ్వడానీ తీవ్రంగా ఖండించారు.. ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని గతంలో చెప్పిన కోర్టులే మరల ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు ఇవ్వడానిపై సుప్రింపై ధ్వజమెత్తారు.. కలిసిమెలిసి ఉన్న మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు...న్యాయస్థానాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి.రాజ్యాంగ పీఠికను ప్రేయర్ లలో తప్పకుండా చదివేల చేయాలన్నారు.మాలలు కాంగ్రెస్ పార్టీని ఒక కుటుంబ పార్టీగా బావిస్తు ముందుకు పోతున్న తరుణంలో సిఎం రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణకు మద్దతు ఇవ్వడం సమంజసం కాదని,రేపు రాబోయే ఎన్నికల్లో రేవంత్ రెడ్డికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు..మాట్లాడాల్సిన చోట మౌనంగా ఉండడం మౌనంగా ఉండాల్సిన చోట మాట్లాడడం రెండు తప్పే అని తెలిపీన అంబేద్కర్ అడుగుజాడల్లో పలు జాతియస్థాయి డిమాండ్ల పరిష్కారం కోరుతూ నిజాతీయ మాల మహానాడుగా గొంతెత్తి ఢిల్లీలో పోరుబాటకు సిద్ధమైందన్నారు. సామాజిక చైతన్య పోరాటానికి దళిత బహుజన మేధావి సబ్బండ వర్గాలు మద్దతు ఇవ్వాలని ఆగస్టు 7, 8, 9 తేదీలలో డిల్లీలో జరిగే సమాజిక చైతన్య దీక్షలకు పెద్ద యెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు....ఈ కార్యక్రమములో జాతీయమాల మహనాడు నాయకులు పెరుమాల్ల ప్రమోద్ కుమార్,మాలమహానాడు నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లపు బాల శివారాజు,మండల అధ్యక్షుడు చలిచీమల యాదగిరి,బొల్లు సైదులు,జంగిలి నాగరాజు,పెరుమాల్ల ప్రణయ్,ఈద ప్రవీణ్,ఈద పవన్,బొల్లు శ్రీను,బసనగర రాము,నిరుడు రవివర్మ,ముచ్చపోతుల పవన్,గోలి రాములు,చింతపల్లి సాగర్,గోలి మహేందర్,చింతపల్లి వంశీ,జిల్లా మండల నాయకులు పాల్గొన్నారు..

## యాదాద్రి ఆలయంలో పనిచేస్తున్న అవినీతి అధికారులను బదిలీ చేయాలి

బీజేపీ కార్యకర్తలు రెచ్చగొడుతున్న కాంగ్రెస్ నేతలు

బేస్మెంట్ లేకుండానే కమ్యూనిటీ హాల్ కాంపౌండ్ వాల్ నిర్మిస్తున్న 5 వ వార్డు కౌన్సిలర్

బీజేపీ పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్

యాదగిరిగుట్ట,ఆగస్టు 3 (నిజంచెపుతాం)యాదాద్రి ఆలయ ఉద్యోగుల బదిలీల విషయంలో కొన్ని రోజులుగా బీజేపీ, కాంగ్రెస్ ఆరోపణలు ప్రత్యారోపణలు చేసుకుంటూ నేపథ్యంలో యాదగిరిగుట్ట పట్టణ బీజేపీ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు రోజుల క్రితం బీజేపీ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని. అయితే ఇట్టి నిరసన కార్యక్రమం తరువాత కాంగ్రెస్ నాయకులు విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసి వారే సవాళ్లు విసురుకొని వారే పాదాల వద్ద ప్రమాణాలు చేసుకోవడం ఏమిటని, ఆరోపణలు వచ్చిన ఎమ్మెల్యే మాత్రం ఇంతవరకూ స్పందించడం లేదని అన్నారు. ఉద్యోగుల బదిలీల వ్యవహారంలో డబ్బులు చేతులు మారాయని ఆరోపించారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాలలోని పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దేవస్థానం అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత నాలుగైదు నెలలుగా జీతాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఇలా ఎన్నో సమస్యలు ఉండగా ఉద్యోగుల బదిలీ అనేది ఎమ్మెల్యేకు పెద్ద సమస్యగా కనిపిస్తుందా అని ప్రశ్నించారు. కొండపైన అత్యంత అవినీతి అధికారులను బదిలీ చేయకపోతే మాత్రం ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు.కాంగ్రెస్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మాట్లాడుతూ మా నాన్న కర్రె మల్లయ్య గత 40 ఏళ్లుగా బదిలీ లేకుండా కొండపైన ఉద్యోగం చేస్తున్నారని విమర్శించారని కానీ ఆయన నాలుగవ తరగతి ఉద్యోగస్తుదని, ఆలయాలలో నాల్గవ తరగతి ఉద్యోగులకు బదిలీలు ఉండవనే విషయం ఆమె తెలుసుకోవాలని హితవు పలికారు.గుట్టలో అక్రమంగా ఇసుక, నల్ల చెరువు లో మట్టి అమ్ముకొని అక్రమంగా సంపాదించలేదని, వాటర్ ట్యాంకర్లను పెట్టి మున్సిపల్ లో బిల్లులను దోచుకున్నారని, బినామీ పేరు మీద మున్సిపల్ ఫంక్షన్ హాల్, లాడ్జ్ లీజుకు తీసుకొని దానిని సబ్ లీజుకు ఇచ్చి లక్షలు సంపాదించరని తెలిపారు.బీసీ కమ్యూనిటీ హాల్ బేస్మెంట్ లేకుండా కాంపౌండ్ కడుతున్న చరిత్ర మీది ఇట్టి విషయాలను ఒకసారి గుర్తు చేసుకోవాలని మీరు వ్యక్తిగత విషయాల మీద మాట్లాడితే మేము కూడా మాట్లాడాల్సి వస్తదని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిజెపి నాయకులు నిరసనలు,ధర్నాలు చేస్తే దాడులు చేస్తామని కాంగ్రెస్ నాయకులు అంటున్నారని, అనవసరంగా కార్యకర్తలను రెచ్చగొడితే మాత్రం తరువాత జరిగే పరిణామాలకు కాంగ్రెస్ పార్టీ బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి కదురి అచ్చయ్య,మండల అధ్యక్షులు గుంటి పల్లి సత్యం ,ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, బోడా బుచ్చి బాబు,తదితరులు పాల్గొన్నారు

## బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా అధ్యక్షురాలుగా మౌనిక, ప్రధాన కార్యదర్శిగా వెంకటలక్ష్మి



రాజాపేట,ఆగస్టు3( నిజంచెపుతాం) రాజపేట మండలం బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా బూరుగు మౌనిక ప్రధాన కార్యదర్శిగా జంగా వెంకటలక్ష్మి లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేశారు. శనివారం రాజాపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు వివరాలు చెబుతూ అభినందించారు.ఈ కార్యక్రమంలో ఓబిసి అధ్యక్షులు కుమ్మరి లక్ష్మణ్,కిసాన్ మోర్చా నాయకులు భగవాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆలేరు రెవెన్యూ డివిజన్ కోసం చెక్క వెంకటేశ్ 1 రోజు ఉపవాస దీక్ష కరపత్రం విడుదల



ఆలేరు ఆగస్టు 3 (నిజం చెపుతాం)

ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో ఆలేరును రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని 5వ తేదీన సోమవారం సి.పీ.ఐ పార్టీ ఆద్వర్యంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ చెక్క వెంకటేష్ ఒకరోజు ఉపవాస దీక్ష చేపట్టబోతున్నారు. దీనికి సంబంధించిన కరపత్రం శనివారం నాడు విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య,సిపిఐ టౌను సహకార కార్యదర్శి బొడ్డు ఆంజనేయులు ,సిపిఐ మండల నాయకులు నమిలి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వార్డులో అర్హులైన ప్రతి ఒక్కరికి గృహ జ్యోతి పథకాన్ని అదేవిధంగా చేస్తాం...



కౌన్సిలర్ తంగేళ్ళపల్లి శ్రీవాణి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 03(నిజం చెపుతాం)

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల కోసం ప్రవేశపెట్టి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీ పథకాల్లో గృహజ్యోతి పథకము లో అర్హులైన వారికి వర్తింప చేస్తామని వార్డు కౌన్సిలర్ తంగేళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ తెలిపారు. వార్డులో కొన్ని కుటుంబాలకు గృహ జ్యోతి పథకంలో సాంకేతిక కారణాలతో అమలు జరగడంలేదని వాడు ప్రజలతో వార్డు ప్రజలతో విద్యుత్ డిఈ డి.ఎస్ మల్లికార్జున్, ఏ.ఈ. సాయి కృష్ణతో కలిసి అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా డిఇ మాట్లాడుతూ...వార్డులో ఎలాంటి ప్రమాదకరమైన సమస్యలు ఉన్నట్లయితే వెంటనే పరిష్కారం చేస్తామని జ్యోతి గృహ జ్యోతి పథకాన్ని స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని లాగిన్ ద్వారా దరఖాస్తు చేస్తున్న ప్రతి పేద కుటుంబానికి అర్హులైన వారికి పథకాన్ని వర్తింప చేస్తామని హామీ ఇచ్చారు, అనంతరం విద్యుత్తు సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎలిమినేటి కుమార్, జోగు ఆంజనేయులు, ముత్యాల రాజు,సురేష్, కిష్టయ్య,గొర్రెంకల లక్ష్మి, లక్ష్మి, రేణుక,పద్మ పుష్ప, గీత,జోగు మంగమ్మ, మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో గ్రాపర్స్ కుటుంబానికి ఆర్థిక సాయం..



సంస్థాన్ నారాయణపురంన ఆగస్టు 3(నిజం చేపుతాం): సంస్థాన్ నారాయణపురంమండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్ నూతి సైదులు తల్లీ నూతి సతమ్మ అనారోగ్యంతో మరణించారు,నిరుపేద కుటుంబంగా భావించి తోటి ఫొటో గ్రాపర్స్ కలిసి వారి కుటుంబానికి 10,000 రూపాయల ఆర్థిక సాయాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫొటో గ్రాపర్స్ మండల అధ్యక్షుడు ఒరుగంటి లింగస్వామి,గౌరవ అధ్యక్షుడు పాలకూర్ల యాదయ్య,ఎస్ కె.పాషా,కొండ శ్రీకాంత్,ఉపాధ్యక్షులు గంగాపురం సాయి గౌడ్,ఫొటో గ్రాఫర్ కమిటీ సభ్యులు ఉప్పరమోని లింగస్వామి,నీళ్ల శివ,నీళ్ల రాజు ,టేకుమట్లా నగేష్,చిలివేరు శేఖర్,బొంగు మధు తదితరులు పాల్గొన్నారు.

## 24 దొంగ కలెక్షన్లతో బిజినెస్ చేస్తున్న విరికి సహకరించే కరెంట్ డిపార్ట్మెంట్ అధికారులేనా?







మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ మండలం తుంగపహాడు గ్రామస్తులు కందుకూరు పెద్ద సైదులు మిర్యాలగూడ విద్యుత్ శాఖ అధికారులు డి ఈ. ఏడి .ఏఈ వారికి వినతిపత్రం అందజేశారు. ఒక సాధారణమైన కుటుంబం కరెంట్ మీటర్ లేకుండా ఒక ఇంటికి కరెంట్ మీటర్ లేదని వైరు కట్ చేసి మరియు కరెంటు మీటర్ ఉన్న కరెంటు బిల్లు కట్టలేదన్న కారణంతో వైరు కట్ చేసి వారిపై కేసు బుక్ చేస్తుంటారు.24 దొంగ కలెక్షన్లతో గత కొన్ని సంవత్సరాల నుండి కరెంట్ స్తంభాలకి కేబుల్ రన్ చేయటానికి టెర్మినేటర్ బాక్సుల ద్వారా బిజినెస్ చేస్తున్న వెంకట్ రెడ్డి పగిడిమర్రి కృష్ణ 24 దొంగ కలెక్షన్లు ఎక్కడెక్కడ ఉన్నాయి హద్దులు వారి పేర్లు తో ఎవిడెన్స్ ఫోటోలు వీరికి సహకరించే వారిపై కూడా చట్టపరమైన చర్య తీసుకోవాలని అధికారుల కి వినేత పత్రం అందజేశారు మీడియాతో మాట్లాడారు ...

## సూర్యాపేట శాసనసభ్యులు మాజీ మంత్రివర్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట్ ఆగస్టు 3 నిజం చెపుతాం న్యూస్ :

ఆదేశానుసారం, స్థానిక 26 వార్డ్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి ,తదనంతరం వార్డులో రోడ్లపై నిల్వ ఉన్న మురికి నీటిని పరిశీలించి డెంగ్యూ నివారణ పై వార్డ్ ప్రజలకు అవగాహన కల్పించిన 26 వ వార్డ్ కౌన్సిలర్ నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్ఈ కార్యక్రమంలోఅంగన్వాడి టీచర్లు జ్యోతి ,వీరమ్మ , ఆశ వర్కర్లు లింగమ్మ, ఆర్పీలు రెహనా, సోమమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన మాజీ సర్పంచ్.

తుర్కపల్లి, ఆగష్టు 03(నిజం చెపుతాం) :

తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామానికి చెందిన ఇంజ బాబు మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి శనివారం అందజేశారు .ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ దేశపాండ్యలక్ష్మి, గ్రామస్తులు రాళ్ల బండి సుగ్రీవ చారి, పెద్ద బాలయ్య, చిన్న బాలయ్య, బర్మ పెంటయ్య, పెద్దమాతిరి రాములు, జాగిల్లపురం భూమయ్య, అల్వాల లక్ష్మయ్య, పాంగల లక్ష్మయ్య ,కావలి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీమంత్రి మోత్కుపల్లికి శుభాకాంక్షలు తెలియజేసిన బీసీ నేత జూకంటి ప్రవీణ్



రాజాపేట,ఆగష్టు 3(నిజంచెపుతాం)ఎస్సీ ఉప కులాలను వర్గీకరించే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో మాజీ మంత్రివర్యులు మోత్కుపల్లి నరసింహులు ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జూకంటి ప్రవీణ్ కుమార్, చీర వెంకటయ్య శనివారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం మోత్కుపల్లి నర్సింహులు చేసిన కృషి అమోఘమైంది అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఉందన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

తుర్కపల్లి, ఆగష్టు 03(నిజం చెపుతాం) :

ఈ మూడు మాసాలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అవసరం ఉన్నచోట జర సర్వేను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుమంతుజెండాగే వైద్యశాఖ అధికారులు ఆదేశించారు శనివారం తుర్కపల్లి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.మందులకు సంబంధించిన రిజిస్టర్లు పరిశీలించారు. వానాకాలం మూడు నెలలు సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అందుకు సంబంధించిన మందులన్నీ ఆరోగ్య కేంద్రాల్లో ఉండాలని ఆదేశించారు.మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి కేసులు ఏవైనా వచ్చాయా అని అడిగి తెలుసుకున్నారు.ఏమైనా కేసులు బయటపడితే ఆ ప్రాంతంలో జర సర్వే చేయాలని లైన్ డిపార్ట్మెంటల్ సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.గర్భిణీ కేసుల గురించి అడిగారు ఒక్క డెలివరీ అయిన సంగతి వైద్య సిబ్బంది కలెక్టర్కు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దేశ నాయక్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం టక్కరు గుర్తుతెలియని వ్యక్తి మృతి-ఎస్సై మిర్యాలగూడ రూరల్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 3(నిజం చెపుతాం). 03-08-2024 సాయంత్రం సుమారు 5.00 గంటలకు మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామ శివారు లో నార్కెట్ పల్లి%-%అద్దంకి రహదారి ప్రక్కన రోడ్డు మార్జిన్ లో ఒక మగమనిషి సుమారు 45-50 సం.లు మధ్య వయస్సు గల వ్యక్తి రోడ్డు ప్రమాదముతో రెండు కాళ్ళకు, చేతులకు తలకు తీవ్ర రక్త గాయాలతోటి చనిపోయి పడి ఉండగా, పశువుల కాపరులు చూచి గుర్తించి గూడూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారికి తెలుపగా వెళ్ళి చూచి పోలీసు స్టేషన్ నందు సమాచారం ఇవ్వడమైనది. ఇట్టి గుర్తు తెలియని వ్యక్తి కిష్టాపురం గ్రామం వైపుకు రోడ్డు వెంట నడుస్తూ వెళ్ళుచున్న క్రమములో, ఏదో గుర్తు తెలియని వాహనము టక్కరు ఇచ్చి ఆపకుండా వెళ్ళిపోయినందున అట్టి వ్యక్తి రెండు కాళ్ళకు, చేతులకు, తలకు రోడ్డు ప్రమాద (ఎగిరి పడిన) తీవ్ర రక్తగాయాలు అయి అక్కడి కక్కడే చనిపోయి రోడ్డు మార్జిన్ క్రింది భాగములో పడిపోయి ఉండి చనిపోయి ఉన్నాడు. మృతుని ఒంటిపైన పెసర రంగు ఫుల్ షర్ట్ తెలుపు చుక్కలు గలది, నలుపు రంగు ప్యాంటు, బ్లూ, ఎరుపు అంచులు గల, గోదుమ రంగు గళ్ళ కొత్త టవల్ ధరించి ఉన్నాడు. మృతుని గుర్తించుటకు శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మిర్యాలగూడ మార్చురి లో భద్రపరచనైనది.

అన్నీ దిన పత్రికలలో, వాట్సాప్ లలో అతనిని గుర్తించుటకు సమాచారం ఇవ్వనైనది. గూడూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ గారు ఇచ్చిన దరఖాస్తు పై కేసునమోదు చేయడం జరిగినది అని రూరల్ ఎస్సై చెప్పినారు.

## అమరాజీవి పొట్టి శ్రీరాములు పేరు మార్చొద్దు



ఆర్య వైశ్య సూర్యాపేట జిల్లా పొలిటికల్ చైర్మన్ తాటికొండ సీతయ్య

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 3 నిజం చెపుతాం

తెలుగు విశ్వ విద్యాలయానికి ఉన్నటువంటి అమరజీవి పొట్టి శ్రీరాములు పేరును మార్చి సురవరం.. పేరును పెట్టాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించు కోవాలి.. స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ తో పాల్గొని తదనంతరం భాషాప్రాయుక్త రాష్ట్రలు ఏర్పాడాలని 41రోజు ఆమరణ నిరాహారా దీక్ష చేపట్టి ఆత్మ త్యాగం చేసిన మహనీయుడని అలాంటి మహనీయుల పేరు మార్చాలనుకోవదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.. ఈ ఆలోచన ఆర్య వైశ్య జాతిని కించపరిచే విధంగా ఉందని, విరమించకోకపోతే ఆర్య వైశ్యులందరం ముకుమ్మడిగా ఉద్యమిస్తామని.. సురవరం.. పేరును ఇంకా దేనికైనాకొత్త దానికి పెట్టాలని అన్నారు.. పొట్టి శ్రీరాములు తెలుగు ప్రజల ఆరాధ్య దైవమని.. ఆర్య వైష్యుల ఆణి ముత్యమని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి చర్యలకు పాలు పడితే ఆర్యవైశ్యులు సహించరని హెచ్చరించారు.

ఈ సమావేశంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఓరుగంటి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి ఈగ నాగన్న కోశాధికారి మా శెట్టి వెంకన్న భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు పాలవరపు సంతోష్ గౌరవాధ్యక్షులు ఈగ లక్ష్మయ్య మహిళా అధ్యక్షురాలు తల్లాడ సూర్య కళ గోపారపు సత్యనారాయణ తల్లాడ బిక్షం తల్లాడ కేదారి తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుంగతుర్తి దవాఖాన సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్



తుంగతుర్తి ప్రతి నది ఆగస్టు 3 నిజం చెపుతాం

గ్రామాల్లోని ప్రజలు డయేరియా టైఫాయిడ్ మలేరియా అంటు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని తుంగతుర్తి దావాఖాన సూపరిండెంట్ డాక్టర్ నిర్మల్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిజం న్యూస్ తో మాట్లాడుతూ, వర్షాకాలం వాతావరణం పరిస్థితుల దుష్ట ప్రజలు వేడి చేసి చల్లార్చిన నీటిని, ఎప్పటికప్పుడు వేడి పదార్థాలను మాత్రమే తీసుకోవాలని అన్నారు. తినుబండారాలకు దూరంగా ఉంటే చాలా మంచిదని తెలిపారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని కోరారు. దోమల నివారణ కోసం దోమతెరలు, ఇంటి పరిసరాలలో నీరు నిలవకుండా, దోమల మందును పిచికారి చేసుకోవాలన్నారు. దీనికి తోడు గ్రామాల్లో ఒక పక్క కుక్కలు మరొక పక్కల కోతుల బెడద ఉన్నందున, కరిచిన వెంటనే దవాఖానకొచ్చి సంబంధించిన టీకాలు అందుబాటులో ఉన్నాయని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జలుబు ,జ్వరాలు , డెంగు ఉన్నట్లయితే తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

## ఎస్సీ వర్గీకరణలో ధర్మం గెలిచింది



ఎమ్మార్పీఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింత వినయ్ బాబు

ఎమ్మార్పీఎస్ 30 ఏళ్ల పోరాటానికి దక్కిన ఫలితం ఎస్సీ వర్గీకరణ

ఎమ్మార్పీఎస్ కు అండగా నిలిచిన అన్ని వర్గాలకు ప్రతిఒక్కరికి సామాజిక ఉద్యమ అభివందనాలు

సూర్యాపేట్ ఆగస్ట్ 3 నిజం చెపుతా%శీ% న్యూస్ :

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం ద్వారా ఎస్సీలకు 15%శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత అంబేద్కర్ గారిది అయితే రాజ్యాంగం ఏర్పడి ఇప్పటికి దశాబ్దాలు గడుస్తున్న సమాజంలోని సామాజిక అసమానతలు కారంగా ఎస్సీ లలో ఉండబడినటువంటి మాదిగ ఉపకులాల 59అన్ని కులాలకు చెందిన జనాభా తమాషా సమానమైన విద్య ఉద్యోగాలలో పంపిణీ జరగాలని న్యాయమైన డిమాండ్ తో 1994.సం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ (%ూూా%) ప్రకాశంజిల్లాలోని ఈదుముడి గ్రామంలో మాదిగల మహాత్ముడు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీల అగ్ర వర్ణాల పేదల పెన్నిధి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఏర్పడి (ఎమ్మార్పీఎస్) 30.సంవత్సరాలలో ఎన్నోపోరాటాలు పాదయాత్రలు సైకిల్ యాత్రలు లాటిదెబ్బలు ఆమరణ రిలేదీక్షలు ర్యాలీలు ధర్నాలు అనేకం చివరగా భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ద్వారా ఎస్సీ వర్గీకరణ న్యాయమైన డిమాండ్ అని తీర్పు వెలువడినందు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి పోరాట ఫలితమే ఈ విజయం అన్నారు భవిష్యత్తులో తీసుకోబోయే నిర్ణయం ఏ నిర్ణయం కైనా మందకృష్ణ మాదిగ అన్న వెంటనే తన పయనం అన్నారు

## కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..కారింగుల వెంకన్న సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు




సూర్యాపేట్ ఆగస్టు 3 నిజం చెపుతాం న్యూస్

కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ( ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మకూర్ (%ూ) వీ=ూ% ఆఫీస్ ముందు ధర్నా చేసి %వీ=ూ% గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు కారింగుల వెంకన్న మాట్లాడుతూ కాంగ్రెస్ ఎలక్షన్ల ముందు ప్రభుత్వం వస్తే ప్రజలకు 6 గ్యారంటీలను ఇస్తామని హామీ ఇచ్చింది ప్రభుత్వం వచ్చి 7 నెలలు కావస్తున్న అందులో కొన్ని హామీలను నెరవేర్చి ఈరోజు వరకు ముఖ్యమైన హామీలు కొన్ని నెరవేర్చకుండా అలాగే కాలయాపన చేస్తుంది కాబట్టి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రతి పేదవాడికి 126 గజాల ఇంటి స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయల కేటాయించాలని అదేవిధంగా నిరుద్యోగ భృతి ఇవ్వాలని ఒంటరి మహిళలకు 2500 ఇవ్వాలని వీలైనంత త్వరలో రేషన్ కార్డులు మంజూరు చేయాలని గత బి. ఆర్.ఎస్ ప్రభుత్వంలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను వెలికి తీసి అర్హులైన పేదలకు పంచాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ సూర్యాపేట డివిజన్ నాయకులు ఎస్కే సయ్యద్ పిడమర్తి లింగన్న చిత్తలూరు లింగన్ననవీన్ రెడ్డి కారింగుల సైదులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపికైన వైష్ణవి ,నితిన్ ఎంపిక పట్ల హర్షం

ప్రతి సంవత్సరం వెంపటి ప్రాథమిక పాఠశాల నుండి ఎంపిక..

ఉపాధ్యాయులకు హాట్సాఫ్ చెబుతున్న ...గ్రామస్తులు.



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 3 నిజం చెపుతాం

తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(షాట్స్)ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్రంలో గల మూడు క్రీడా పాఠశాలలు (హకింపేట్, కరీంనగర్, ఆదిలాబాద్) కోసం ఎంపిక పోటీల్లో భాగంగా 2024-2025 సంవత్సరమునకు గాను నాలుగవ తరగతి ప్రవేశానికి జరిగిన రాష్ట్రస్థాయి ఎంపికలలో.. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటికి చెందిన బద్ది వైష్ణవి-కరీంనగర్ క్రీడాపాఠశాలకు, పుల్లూరు నితిన్ ఆదిలాబాద్ క్రీడా పాఠశాలకు,ఇద్దరురాష్ట్రస్థాయిలో ఎంపికయ్యారు.. వారిని మా పాఠశాల ఉపాధ్యాయబృందం అభినందించి మెమొంటోలు అందజేయడం జరిగిందిఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తలూరి వెంకటరామనర్సమ్మ మాట్లాడుతూ.. జూన్ నెల28వ తారీఖున జరిగిన సూర్యాపేటజిల్లాస్థాయి ఎంపికలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎంపికై, హైదరాబాదులో జూలై 10వ తారీఖున హకీమ్ పేట కేంద్ర%శీ%గా రాష్ట్రస్థాయి ఎంపికలలో పాల్గొని రాష్ట్రస్థాయిలో రెండు క్రీడాపాఠశాలలకు ఇద్దరు విద్యార్థులుఎంపిక కావడం.. సంతోషదాయకమని, విద్యార్థులుఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యా,క్రీడా రంగాలలో రాణించాలన్నారు . దీనితో వెంపటి గ్రామ ప్రజలు యువకులు మేధావులు హర్ష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం పాలకుర్తి ఎల్లయ్య,పాలకూరి జ్యోతి,మల్లెపాక రవీందర్,గుండ్ల ఆంజనేయులు, శీలోజ రమాదేవి, అబ్బగాని మంజుల పాల్గొన్నారు

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భూగర్భ జలాలు పైకి రాకపోవడంతో రైతుల అష్ట కష్టాలు



పెన్ పహాడ్ ఆగస్టు 3 నిజం చెబుతాం:
పెన్ పహాడ్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సరి అయిన వర్షాలు కురవకపోవడంతో భూగర్భ జలాలు పైకి రాక రాకపోవడంతో రైతులు బోర్లు సరిగా పోయక పోవడంతో రైతులు అష్ట కష్టాలు పడుతున్నారు. మే నెలలో ఎండలు తీవ్రత అధికంగా ఉండడం వలన భూగర్భ జలాలు అడుగంటిపోయినాయి సరియైన వర్షాలు కురవక బోర్ల క్రింద వ్యవసాయం చేస్తున్న రైతులు గతంలో రెండు ఎకరాలు నాటుపెట్టిన రైతు ప్రస్తుత తరుణంలో ఎకరం కూడా నాటు పెట్టడం లేదు కాలం అయితుందో ఏమో అని, వర్షాల కోసం రైతులు కళ్ళల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురు చూస్తున్నారు ఇప్పటికైనా వరుణుడు కనికరించి వర్షం కురిస్తే తప్ప వ్యవసాయం ముందడుగు వేసే పరిస్థితి లేదు అని మండల రైతులు అంటున్నారు. పెన్ పహాడ్ మండలంలో గతంలో కాలేశ్వరం జలాలు రావడం వలన కుంటలు చెరువులు నిండి రైతుల బోర్లు పుష్కలంగా పోసేవి ఇప్పుడు కాలేశ్వరం కాల్వ రాకపోవడంతో రైతుల ఆశలు అడియాశలు అవుతున్నాయి ఏది ఏమైనా వర్షం కురువనిది రైతులకు వరి నాట్లు పెట్టే పరిస్థితి లేదు నార్లు మొత్తం నాటు దిశకు వచ్చి, వర్షాలు సమయానుకూలంగా కురవకపోవడంతో రైతాంగాన్ని గందరకోలానికి గురిచేస్తున్నాయి.

## కొప్పుల వేణారెడ్డి నీ సన్మానించిన నారాయణ ప్రవీణ్ రెడ్డి



పెన్ పహాడ్ ఆగస్టు 3 నిజం చెప్పుతాం:
పబ్లిక్ క్లబ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా కొప్పుల వేనారెడ్డి నీ పెన్ పహాడ్ మండల కాంగ్రెస్ నాయకులు నారాయణ ప్రవీణ్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీతికి నిజాయితీకి మారుపేరు అయినా కొప్పుల వేనారెడ్డి పబ్లిక్ క్లబ్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. మాజీ మంత్రివర్యులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి ఆశీస్సులతో రానున్న రోజుల్లో ఎన్నో ఉన్నంత పదవులు అలంకరించి గొప్ప నాయకునిగా ఎదగాలని కోరుకుంటున్నామని కాంగ్రెస్ పార్టీ తరపున ఆయన కోరినారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల పై దృష్టి సారించండి భావ సారూప్యత గల పార్టీలతో పొత్తు పెట్టుకోండి




సూర్యాపేట జిల్లా సిపిఐ విస్తృత నిర్మాణ కౌన్సిల్లో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు దిశా నిర్దేశంలిలి
సూర్యాపేట్ ఆగస్టు 3 నిజం చెపుతా%శీ
% భావ సారూప్యత గల పార్టీలతో పొత్తు పెట్టుకుని, స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలిచేందుకు దృష్టి సారించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు జిల్లా సిపిఐ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన సిపిఐ పార్టీ జిల్లాస్థాయి విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ... పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మ లన్న జాతిపిత మహాత్మా గాంధీ మాటల్లో ఎంతో వాస్తవం దాగి ఉన్నదని, అందుకని స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు జడ్పీటీసీలు సిపిఐ పార్టీ గెలుచుకోవడం ద్వారా క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసుకోవడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా చూడవచ్చని, అందుకొరకు భావ సారూప్యతగల బలమైన రాజకీయ పక్షాలతో పొత్తు కుదుర్చుకొని అధిక స్థానాలు కైవసం చేసుకోవడం కొరకు వ్యూహం రూపొందించుకోవాలని ఆయన ఉద్బోధించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పల్లా వెంకటరెడ్డి మాట్లాడుతూ... గ్రామీణ స్థాయిలో వివిధ వృత్తుల్లో జీవిస్తున్న వారిని సమీకరించి ఆయా వృత్తులకు సంబంధించిన సంఘాలు నిర్మించడం ద్వారా క్షేత్రస్థాయిలో ప్రజాసంఘాల నిర్మాణం బలోపేతవుతుందని తద్వారా పార్టీ బలం మరియు ఇమేజ్ పెరుగుతుందని ఆయన అన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీకి సిద్ధాంతమే పునాది అని శ్రమకు తగ్గ ఫలితం లభించాలనిశ్రమ దోపిడీ లేని ఒక నూతన సమాజం నిర్మించాలనే లక్ష్యంతో 100 సంవత్సరాలనాడు భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించిందని ఓట్లతో సీట్లతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలే అజెండాగా దేశవ్యాప్తంగా విద్యార్థి యువజన కార్మిక కర్షక మహిళ రైతాంగ ఉద్యమాలు నిర్వహించిన ఘన చరిత్ర సిపిఐ పార్టీది అని ఆయన కొనియాడారు.
సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. సూర్యాపేట జిల్లాలో సిపిఐ పార్టీ ఒక ప్రత్యేక స్థానం అని ఈ జిల్లాలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాల్లో సిపిఐ పార్టీ తన పాత్రను సమర్థవంతంగా పోషించిందని, రాష్ట్ర సిపిఐ పార్టీ చేసిన దిశా నిర్దేశాన్ని జిల్లాలో తూ.చ. తప్పకుండా పాటిస్తామని తెలిపారు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు జిల్లా పార్టీ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టారు నిర్మాణ విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఉస్తెల నారాయణరెడ్డి అధ్యక్షత వహించగా... స్వాతంత్ర సమరయోధులు దొడ్డ నారాయణరావు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యల్లావుల రాములు, మేకల శ్రీనివాసరావు యల్లంల యాదగిరి ధూళిపాళ ధనుంజయ నాయుడు, మండవ వెంకటేశ్వర్లు కంబాల శ్రీనివాస్ బద్దం కృష్ణారెడ్డి బత్తినేని హనుమంతరావు పోకల వెంకటేశ్వర్లు ఎస్కే లతీఫ్ దేవరం మల్లీశ్వరి, బూర వెంకటేశ్వర్లు, గుండు వెంకటేశ్వర్లు అనంతుల మల్లీశ్వరి పాల్గొన్నారు

# ప్రైవేట్ టీచర్లను ముఖ్యమంత్రి కించపరచడం... అవివేకమే



తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 3 నిజం చెపుతాం
ఎల్బీ స్టేడియంలో ప్రైవేట్ టీచర్లను ను కించపరుస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని తెలంగాణ ప్రైవేటు టీచర్స్ ఫోరం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు గోపగాని లింగమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో పని చేస్తున్న ప్రైవేటు ఉపాధ్యాయులు కూడా తెలంగాణ రాష్ట్ర ప్రజలేనని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రభుత్వ ఉపాధ్యాయులలో ప్రేరణ కల్పించడం కోసం ముఖ్యమంత్రి చేసిన ప్రసంగంలో ఇంటర్ పాస్ అయిన వాళ్ళు డిగ్రీ ఫెయిల్ అయిన వాళ్లే ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని అయినా ప్రైవేట్ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులు చదువుతున్నారని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులను గొప్ప జ్ఞానం కలవారని డాక్టరేట్ కలవారిని పొగుడుతూ ప్రైవేటు టీచర్లను చులకన చేసి మాట్లాడడం తీవ్రంగా ఖండించదగ్గ విషయం అన్నారు. మీరు ప్రభుత్వం ఉపాధ్యాయులను పొగడండి ఆకాశానికి ఎత్తండి మాకేం అభ్యంతరం లేదు కానీ ప్రైవేట్ ఉపాధ్యాయులను కించపరచడం సమంజసం కాదు అన్నారు. రాష్ట్రంలోని దాదాపు 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో మూడు లక్షల మందికి పైగా విద్యాబోధన చేస్తున్నారని మేము కూడా ఓటర్లమేనని తెలంగాణ రాష్ట్రంలో అంతర్భాగమని మరిచిపోవద్దని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో మేము చేసిన పోరాటం మర్చిపోవద్దని అన్నారు. ప్రభుత్వం ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరు ప్రభుత్వ టీచర్లతో సహా దాదాపు 90 శాతం మంది ఉద్యోగుల పిల్లలకు మా ప్రైవేటు టీచర్లు బోధన చేస్తున్నారు మరి వారు ప్రైవేట్ పాఠశాలలకు ఎందుకు పంపిస్తున్నారో ఒకసారి ఆలోచించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్నారంటే అది మా ప్రైవేట్ టీచర్ల యొక్క కృషి అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండటం వలన మేము వాటిని సాధించలేకపోతున్నాం కానీ టాలెంట్ లేక కాదు అని అన్నారు. ముఖ్యమంత్రి ఈ విధంగా మాట్లాడడం అతని అవి వేకానికి నిదర్శనం అన్నారు...

## ప్రత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ కై కాండానికి బొట్టు పెట్టే పద్ధతి పై వ్యవసాయ విద్యార్థులకు అవగాహన



గరిడేపల్లి ఆగస్టు 03 (నిజం చెపుతాం)
ప్రస్తుతం ప్రత్తి పంటను రసం పీల్చే పురుగులు (పేనుబంక, పచ్చ దోమ, తెల్ల దోమ) ఆశించడం గమనించడం జరిగినది. రసం పీల్చే పురుగులు ప్రత్తిలో తొలి దశ నుంచి మలిదశ వరకు ఆశించి పంటను నాశనం చేస్తుంటాయి. వీటి నివారణకై రైతులు తొలి రెండు నెలల లోపే రెండు మూడు సార్లు మందులు పిచికారి చేస్తున్నారు. దీని వలన రైతులకు ఖర్చు పెరిగిపోతుంది, అలాగే వాతావరణం కాలుష్యంగా మారుతుంది మరియు మిత్ర పురుగుల సంఖ్య తగ్గిపోయి జీవవైవిధ్యం దెబ్బతింటోంది. కావున మందు పిచికారిల సంఖ్యను తగ్గించుకుని, కాండానికి మందు పూత విధానాన్ని వ్యవసాయ విద్యార్థులకు కేవీకె లో వేసిన ప్రత్తి డేమో యూనిట్లో అవగాహన కల్పించినట్లు కె.వి.కె సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. దీనికి రోలింగ్ స్టెమ్ అప్లికేటర్ సహాయంతో పత్తి కాండానికి మధ్య భాగాన ఒక అంగుళం మేర మందును పూయడమే ఈ మందు పూత విధానం. దీని వల్ల తక్కువ సమయంలో ఎక్కువ పంట విస్తీర్ణానికి మందు పోయొచ్చు . ఈ ప్రక్రియ వలన మొక్క మందును పీల్చుకొని రసం పీల్చే పురుగులను అడ్డుకుంటుంది. పంట విత్తిన 20, 40, 60 రోజులకు మూడు సార్లుగా మోనోక్రోటోఫాస్ 1:4 నిష్పత్తిలో లేదా ఇమిడాక్లోప్రిడ్ 1:20 నిష్పత్తిలో మందును పూయాలని సూచించారు. ఈ విధానాన్ని చేపట్టడం వల్ల పిచికారిల సంఖ్య తగ్గడంతో పాటుగా మందు పరిమాణం కూడా తగ్గి పర్యావరణ హితంగా ఉంటుందని తెలిపారు. మందు పూతను బొట్టు పెట్టే పద్ధతిగా కూడా వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో కె వి కె ఇన్చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేష్, కెవికె శాస్త్రవేత్తలు, యంగ్ ప్రొఫెషనల్ జి సంతోష్, ఏ కిరణ్ జగన్నాథ్ బి ఎస్ సి అగ్రికల్చర్ విద్యార్థులు మోహన్, రమేష్, వినయ్ పాల్గొన్నారు.

## స్వేచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

పెన్ పహాడ్ ఆగస్టు 3 నిజం చెపుతాం మండల కేంద్రంతో పాటు 28 గ్రామపంచాయతీలలో సోమవారం నాటి నుండి శుక్రవారం వరకు స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం నిర్వహించబడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జన్ననాల వెంకటేశ్వరరావు తెలిపినారు ఈ సందర్భంగా శనివారం ఆయన నిజం న్యూస్ తో మాట్లాడుతూ పచ్చదనం పరిశుభ్రత పచ్చని చెట్టు తోనే మానవ ప్రగతి సాధ్యమవుతుందని స్వేచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్లు కార్యదర్శులు గ్రామపంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు.

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..



నేరేడు చర్ల 3 నిజం చెపుతాం న్యూస్:
హుజూర్నగర్ ప్రాజెక్టు పరిధిలోని నేరేడుచర్ల సెక్టార్లో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది నేరేడుచర్ల సెక్టర్ సూపర్వైజర్ల సూపర్వైజర్ ఎన్. రాజ్యలక్ష్మి గారు మాట్లాడుతూ మూడవ త్రైమాసికంలోని గర్భిణీ స్త్రీలు( 7-9 నెలల) తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మురుపాల ప్రాముఖ్యతని ,ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ ఆహార ప్రాముఖ్యతను వివరిస్తూ, ఈరోజు నేరేడుచర్ల సెక్టార్ పరిధిలోని నేరేడుచర్ల 4,3,6 వ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ లు వేముల నాగవేణి, సాయిరాం వార్డ్ ఆఫీసర్లు అనిత, హెల్త్ సూపర్వైజర్ దానమ్మ గర్భిణి %డ% బాలింతలు, 0-6 సంవత్సరాల పిల్లలు, అంగన్వాడి టీచర్లు జయమ్మ, సరిత ,పాపమ్మ మరియు ఆశ వర్కర్లు, వార్డు పెద్దలు పాల్గొన్నారు.

## ప్రత్తిలో రసం పీల్చే పురుగుల నివారణ కై కాండానికి బొట్టు పెట్టే పద్ధతి పై వ్యవసాయ విద్యార్థులకు అవగాహన




గరిడేపల్లి ఆగస్టు 03 (నిజం చెపుతాం)
ప్రస్తుతం ప్రత్తి పంటను రసం పీల్చే పురుగులు (పేనుబంక, పచ్చ దోమ, తెల్ల దోమ) ఆశించడం గమనించడం జరిగినది. రసం పీల్చే పురుగులు ప్రత్తిలో తొలి దశ నుంచి మలిదశ వరకు ఆశించి పంటను నాశనం చేస్తుంటాయి. వీటి నివారణకై రైతులు తొలి రెండు నెలల లోపే రెండు మూడు సార్లు మందులు పిచికారి చేస్తున్నారు. దీని వలన రైతులకు ఖర్చు పెరిగిపోతుంది, అలాగే వాతావరణం కాలుష్యంగా మారుతుంది మరియు మిత్ర పురుగుల సంఖ్య తగ్గిపోయి జీవవైవిధ్యం దెబ్బతింటోంది. కావున మందు పిచికారిల సంఖ్యను తగ్గించుకుని, కాండానికి మందు పూత విధానాన్ని వ్యవసాయ విద్యార్థులకు కేవీకె లో వేసిన ప్రత్తి డేమో యూనిట్లో అవగాహన కల్పించినట్లు కె.వి.కె సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్ తెలిపారు. దీనికి రోలింగ్ స్టెమ్ అప్లికేటర్ సహాయంతో పత్తి కాండానికి మధ్య భాగాన ఒక అంగుళం మేర మందును పూయడమే ఈ మందు పూత విధానం. దీని వల్ల తక్కువ సమయంలో ఎక్కువ పంట విస్తీర్ణానికి మందు పోయొచ్చు . ఈ ప్రక్రియ వలన మొక్క మందును పీల్చుకొని రసం పీల్చే పురుగులను అడ్డుకుంటుంది. పంట విత్తిన 20, 40, 60 రోజులకు మూడు సార్లుగా మోనోక్రోటోఫాస్ 1:4 నిష్పత్తిలో లేదా ఇమిడాక్లోప్రిడ్ 1:20 నిష్పత్తిలో మందును పూయాలని సూచించారు. ఈ విధానాన్ని చేపట్టడం వల్ల పిచికారిల సంఖ్య తగ్గడంతో పాటుగా మందు పరిమాణం కూడా తగ్గి పర్యావరణ హితంగా ఉంటుందని తెలిపారు. మందు పూతను బొట్టు పెట్టే పద్ధతిగా కూడా వ్యవహరిస్తారు. ఈ కార్యక్రమంలో కె వి కె ఇన్చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి నరేష్, కెవికె శాస్త్రవేత్తలు, యంగ్ ప్రొఫెషనల్ జి సంతోష్, ఏ కిరణ్ జగన్నాథ్ బి ఎస్ సి అగ్రికల్చర్ విద్యార్థులు మోహన్, రమేష్, వినయ్ పాల్గొన్నారు.

## పవిత్రమైన చట్ట సభలలో అసభ్యకరమైన మాటలు సహించరానివి.



-రాపోలు నవీన్ కుమార్.
నేరేడు చర్ల 3 (నిజం చెపుతాం న్యూస్):
స్థానిక నేరేడుచర్ల మండల కేంద్రం లో హుజుర్నగర్ నియోజకవర్గ బిఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూపవిత్రమైన చట్ట సభ లో అసభ్యకరమైన మాటలు సహించారనిది ఇలాంటి వాక్యాలు మళ్ళీ పునరావృత్తం కాకుండా చూడాల్సిన బాధ్యత హౌస్ లీడర్ కి ఉంది దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ ప్రజల పక్షనా కోరుతున్నాం ఇలాంటి వాక్యాలు సభ్యాసమాజనికి మంచిది కాదు అని శాసనసభ లో ఇంత దారుణమైన మాటలు. బిఆర్ యస్ నాయకులపై కోడకా. బయట తిరగనీయ్యమని దానంనాగేందర్. బూతులు తిట్టడం ఇది సమాజమా, లేక అడివా, రాష్ట్రాన్ని కాపాడే శాసనసభ్యులు ఇలా మాట్లాడితే ఇక రాష్ట్ర ప్రజల పరిస్థితి ఏంటి? ఇందుకేనా కాంగ్రెస్ ని గెలిపించింది. ఈరోజు సభ్యసమాజం తలదించుకునేలా శాసనసభలో దానంనాగేందర్. ప్రవర్తన తన బాషా సరళి ఉంది అని పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ యస్ నాయకులు గరిడేపల్లి మండల అధికార ప్రతినిధి రాం సైదులు, గరిడేపల్లి మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఎండీ మన్సూర్ అలీ పాల్గొన్నారు.

## సోమవారం టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు కాలం కోటయ్య మరణానికి నివాళులర్పించిన నేరేడుచర్లమండల తెలుగుదేశం పార్టీ నాయకులు.



నేరేడు చర్ల 3 (నిజం చెపుతాం న్యూస్):
నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు , గ్రామ పార్టీ అధ్యక్షుడు కాలం కోటయ్య అనారోగ్యంతో మరణించగా వారి బౌతికగాయంపై పార్టీ జెండా కప్పి ఘన నివాళులు అర్పించి ఈసందర్భంగా నేరేడుచర్ల మండలాధ్యక్షులు ఇంజమూరి వెంకటయ్య , పార్టీ సీనియర్ నాయకులు పాల్వాయి రమేష్ మాట్లాడుతూ కాలం కోటయ్య గారి మరణం పార్టీకి తీరని నష్టం అనీ తను అభిమానించిన నాయకుడి నాయకత్వంలో తను నమ్మిన సిద్ధాంత కొరకు చివరి శ్వాస విడిచేంత వరకు పార్టీ జెండా భుజాన మోస్తూ పార్టీ మారకుండా ఉండడమనేది అందరికీ సాధ్యం కాదని అది కాలం కోటయ్య గారికి దక్కిందనీ నిజమైన కార్యకర్త కోటయ్య గారి లాంటి వారు ఉండడం వల్లనే పార్టీ నాలుగు దఫాలుగా అధికారంలో లేకున్నా పార్టీ బలంగా ఉన్నదనీ తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొంటూ వారి పవిత్ర ఆత్మశాంతించాలని కోరుతూ వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి కాలం కోటయ్య గారు పార్టీకి చేసిన సేవల పట్ల తెలియపర్చి వీలైనంత మేరకు ఆదుకునేందుకు తోడ్పడతామని ఇంజమూరి వెంకటయ్య , పాల్వాయి రమేష్ లు పేర్కొన్నారు. ఇట్టి విషాద కార్యక్రమంలో నేరేడుచర్ల పట్టణ పార్టీ అధ్యక్షుడు పొనుగోటి జంగయ్య , టీడీపీ టౌన్ ఉపాధ్యక్షుడు మరియు ఆటో యూనియన్ అధ్యక్షుడు చందమళ్ళ వెంకన్న , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యడవల్లి వెంకటకృష్ణ , జింకల పిచ్చయ్య నాయుడు కాలం సైదులు , సోమగాని ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదపంగ అజయ్ పాల్గొని నివాళులు అర్పించారు.

## నర్సయ్య గూడెం అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాస కార్యక్రమం



నేరేడు చర్ల 3(నిజం చెపుతాం న్యూస్):
ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా శనివారం నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు నర్సయ్య గూడెం అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టీచర్ నన్నే పంగ విజయ చిన్నపిల్లలకు అన్నప్రాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు దివ్య ఔషధమన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు తాగిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుందని, వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. పిల్లలకు తల్లిపాలు తప్ప ఇతర డబ్బా పాలు తాపించరాదన్నారు. డబ్బాపాలతో పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా ఇంజమూరి సమాధానం, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నపిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థాన చైర్మన్ పదవివీరశైవ లింగాయత్ లకు కేటాయించాలి



కర్నూలులో బసవ భవన్ ఏర్పాటు చేయాలి

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు విజ్ఞాపన పత్రం అందజేత

ఆదోని ఆగస్టు 03 (నిజంచెబుతాం) శ్రీశైల దేవస్థానం చైర్మన్ పదవిని వీరశైవ లింగాయత్ లకు కేటాయించాలని వీరశైవ లింగాయత్ టిడిపి రాష్ట్ర నాయకులు బాడద కౌశిక్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు శనివారం రోజున విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరి నందు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సుమర్యాదపూర్వకంగా కలిసి వీరశైవ లింగాయత్ లను ఓబీసీలో చేర్చుట కొరకు అసెంబ్లీలో తీర్మానం చేయాలని, జిల్లా కేంద్రమైన కర్నూలు నందు బసవ భవన్ ను ఏర్పాటు చేయాలని వినతిపత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అందజేసినట్లు వీరశైవ లింగాయత్ టిడిపి రాష్ట్ర నాయకులు బాడద కౌశిక్ కుమార్ తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకులంగా స్పందించినట్లు తెలిపారు

## జయహెూ నల్లమిల్లి!ప్రజాసేవకు ప్రణమిల్లి!!



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)

నిజం చెపుతాం న్యూస్.. ఆగష్టు 3..

తండ్రి మూలారెడ్డికి తగ్గ తనయుడుగా ఘన కీర్తి

వర్తమాన రాజకీయాలలో నిత్యస్ఫూర్తి

ప్రజానేతగా ప్రజలతో మమేకం

సమస్యపై అవగాహన,సునిశిత పరిశీలన నల్లమిల్లి సొంతం

రాష్టంలోనే కాకుండా సెంటర్ లెవెల్ ఛరిష్మాతో ప్రత్యేక గుర్తింపు

"టైగర్ నల్లమిల్లిగా" అభిమానుల గుండెల్లో కొండంత అభిమానం కొల్లగొట్టిన నేత

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి... వర్తమాన రాజకీయాల్లో ప్రముఖంగా వినిపిస్తున్న పేరు.గల్లీ నుండి ఢిల్లీ వరకు విశేష అభిమానం సంపాదించుకున్న నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా బీజేపీ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించిన మరుక్షణం నుండి ప్రజలతో మమేకమవుతతూ, సమస్యకు సమాధానంగా నిలుస్తున్నారని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు.అనపర్తి నియోజకవర్గంలో తిష్ట వేసుకుపోయిన అనేక సమస్యలను పరిష్కరించుటకు సంబందిత మంత్రులను,అధికారులను నిర్విరామంగా కలుస్తూ, సత్వర పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్టాల్లోనే కాకుండా సెంట్రల్ లెవెల్ లో కూడా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డికి ప్రత్యేకమైన ఇమేజ్ ఉంది.ఆయన ఎక్కడ పర్యటనకి వెళ్లిన అక్కడి స్థానికులు, అధికారులు కూడా నల్లమిల్లితో ప్రత్యేకంగా మాట్లాడేందుకు ఆసక్తి చూపుతున్నారు. సాక్షాత్తు సీఎం చంద్రబాబు నాయుడు కూడా ఇటీవల జరిగిన సమావేశాల్లో నల్లమిల్లి పేరు ప్రత్యేకంగా ప్రస్తావించడం గమనార్హం.అభివృద్ధికి పెద్ద పీట వేస్తునే సంక్షేమం,వ్యవసాయం, ఉపాధి,ప్రజారోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇస్తూ నల్లమిల్లి వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నారు.ఇటీవల తన తండ్రి, మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ నల్లమిల్లి మూలారెడ్డి వర్థంతి సందర్బంగా మెగా వైద్య శిబిరం,రక్త దాన శిబిరాలు విజయవంతంగా నిర్వహించారు.స్పష్టమైన మాట తీరుతో, పూర్తి అవగాహనతో విషయాలను మాట్లాడే నైపుణ్యం నల్లమిల్లి సొంతం."సమస్య ఉంటే తక్షణమే మీ ముందు ఉంటా "అని భరోసా ఇచ్చే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని అభిమానులు టైగర్ నల్లమిల్లి అని కొనియాడుతున్నారు.ఉద్యమ

స్ఫూర్తితో అనపర్తి నియోజకవర్గం నల్లమిల్లికి విజయ పట్టాభిషేకం చేసింది. "జయహెూ నల్లమిల్లి"అని నినదించింది. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కూటమి ప్రభుత్వంలో మరింత కీలక భూమిక పోషించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి..

## అన్న క్యాంటీన్ భవనానికి పూర్వ వైభవం



పార్వతీపురం ఆగష్టు 3, (నిజం చెపుతాం ప్రతినిధి) : 2014-19 తెలుగు దేశం పార్టీ అధికారం లో కేవలం 5 రూపాయలకే పేదలకు భోజనం అందించడానికి అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసింది. గత వైసిపి ప్రభుత్వం ఈ క్యాంటీన్లను పూర్తి గా మూసివేసింది. ఈ భవనాలను కొన్ని ప్రభుత్వ కార్యాలయాలకు, స్టోర్ రూమ్ లు గా కేటాయించింది. మళ్లీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వీటిని తిరిగి తెరవడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. క్యాంటీన్ల భవనాలకు మరమ్మతులు చేసి, వాటిలో సౌకర్యాలు కల్పించేందుకు ఇప్పటికే ప్రభుత్వం నిధులు విడుదల చేసింది. రాష్ట్రం అంతా ఆగస్టు 15 న స్వతంత్ర దినోత్సవం రోజున మొదటగా 100 అన్న క్యాంటీన్ లను ప్రారంభించలని కసరత్తు చేస్తోంది. 100 అన్న క్యాంటీన్ ల పునరుద్ధరణ లో భాగం గా పార్వతీపురం నియోజకవర్గం లో అన్న క్యాంటీన్ భవనానికి పూర్వ వైభవం తీసుకురావాలని స్థానిక ఎమ్మెల్యే విజయ చంద్ర అధికారులను ఆదేశించారు. ఎన్నికల సూపర్ సిక్స్ హామీలు లో భాగం గా ఈపాటి కే అవ్వ తాత లకు 3000 నుంచి 4000 పెంచిన పెన్షన్ ను నెల మొదట రోజే అందిస్తున్నారు. పేద ప్రజలకు కేవలం 5 రూపాయలు కే భోజనం అందించాలని ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల లో చంద్ర బాబు నాయుడు అన్న క్యాంటీన్ లను తిరిగి ప్రారంభం చేస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం కోసం ఆగస్టు 15న రాష్ట్రమంతా వంద అన్న క్యాంటీన్ భవనాలను ప్రారంభిస్తుంది.

## కూటమిలో కుమ్ములాటలు వల్ల అభివృద్ధి కుంటుపడే అవకాశం ఉంది



మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి నూర్ అహ్మద్

ఆదోని ఆగస్టు 03 నిజం(చెబుతాం)నియోజకవర్గంలో కూటమి కొట్లాటలు,పంపకాల్లో కిరికిరీలు రోజు రోజుకు శృతి మించి రోడ్డున పడక ముందే, ఏదైనా పెను విపత్తు సంభవించక ముందే అధికార పార్టీ నాయకులు దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, శాంతియుత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి తరపున డిమాండ్ చేస్తున్నామని అన్నారువివిధపోస్టులు,పనులు,ఆదాయం మాకు దక్కాలంటే కాదు మాకు దక్కాలని కూటమి నాయకులు తమలో తాము కొన్ని కొన్ని సార్లు, విపక్షాలతో పల్లెల్లో,పొలాల్లో, పట్టణంలో,పాఠశాలల్లో కొట్టుకోవడం చూస్తుంటే పరిస్థితి ఆందోళనకరంగా మారుతుందనే విషయం తెలుస్తోంది.

రాబోయే రోజుల్లో కూటమిలో గాని బయట వ్యక్తులతో గాని గొడవలు కొట్లాటలు జరగకుండా చర్చలుజరిపి ప్రభుత్వం రాజకీయపరమైన ఆర్థిక గొడవలు జరగకుండా నిరోధించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు రాజకీయ పంపకాల గొడవల దెబ్బకు ఆదోని అభివృద్ధి మరుగున పడే ప్రమాదమున్నది కాబట్టి రాజకీయ పెద్దలు, నాయకులు ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు ఇగోలు పక్కన పెట్టి ముందడుగు వేయాలని విజ్ఞప్తి చేసారు పరిస్థితి ఇలాగే కొనసాగితే ప్రజల ముందు ఎమ్మెల్యే మరియు కూటమి నాయకులు చులకనయ్యే పరిస్థితి ఉంది. కాబట్టి ఇప్పటికైనా పరిస్థితులను కట్టడి చేయాలని అన్నారు

## విఠంరాజుపల్లి గ్రామపంచాయతీలో స్టాప్ డయారియా కార్యక్రమం



వినుకొండ రూరల్ ఆగస్టు 3 (నిజం చెపుతాం) పల్నాడు జిల్లా వినుకొండ మండలం విఠం రాజు పల్లి గ్రామపంచాయతీ నందు ఎస్సీ కాలనీలోని ఎంపీపీ స్కూలు విద్యార్థిని విద్యార్థులకు స్టాప్ దయారియా వ్యాధులు రాకుండా అవగాహన కలిగించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛ భారత్ మండల రిసోర్స్ కోఆర్డినేటర్ ప్రభాకరరావు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని చేతులు పరిశుభ్రంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ప్రతి ఒక్క విద్యార్థి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, డయేరియా డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాదులు రాకుండా ఉండాలంటే అందరం కలిసి డయోరియా అరికడదాం అనే నినాదంతో ఇంటి ముందు కాలువలను శుభ్రంగా ఉంచాలని, చెత్త నిలువలు లేకుండా చూసుకోవాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అన్నారు పెద్దలు ప్రతి ఒక్కరు మరొకరికి విషయాన్ని షేర్ చేయాలని, అంగన్వాడి టీచర్స్ తల్లిదండ్రులకు వివరించాలని వ్యాధి గురించి పిల్లలు జాగ్రత్తగా కాపాడుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ స్కూల్ ఇన్చార్జి హెచ్ఎం శ్రీనివాసరావు గారు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ బాలేశ్వర నాయక్, ఏఎన్ఎం అమల, అంగన్వాడి వర్కర్ ఆశ వర్కర్స్ కోటేశ్వరమ్మ లీలమ్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ఇలాగైతే... పూడిక తీసేదెలా..?



ఏలూరు ఆగస్టు 3 నిజం పత్రిక ప్రతినిధి: ఏలూరు నగరపాలక సంస్థ 18వ డివిజన్ లో కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేయడానికి వీలు లేక పారిశుధ్యం పడకేసి డ్రైన్ లలో మురుగు తీసే వీలు లేక అపరిశుభ్ర వాతావరణంలో దుర్వాసన, దోమలు విజృంభిస్తున్నాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ళ ముందు దేరాలు తొలగించి పనులు చేపడితేనే కాలువలు శుభ్రపడే అవకాశం ఉంటుంది. కాలనీలోని కొన్ని ఇళ్ళ ముందు దేరాలు తొలగించక పోవడంతో పారిశుద్ధ్య కార్మికులు పనులు తూ తూ మంత్రం చేస్తున్నారని, దీనివల్ల పూడిక పూర్తిగా తలగే అవకాశం లేక మురుగుపారుదలకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని నివాసితులు పేర్కొంటున్నారు. కాలనీలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ముందు దేరాలు కారణంగా డ్రెయిన్ లలో పారిశుద్ధ్య కార్మికులు పనులు తాత్కాలికంగా నిలిపివేశారు. డ్రెయిన్ లు మురుగుతో నిండి పోవడంతో ప్రధాన రహదారిపై వర్షం నీరు నిలిచి రహదారి చిద్రంగా మారి పాదచారులకు, వాహనదారులకు ఇబ్బందికరంగా మారి అవస్థలు పడుతున్నారు. సానిటరీ ఇన్ స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతో సమస్య మరింత జటిలంగా మారిందని, పారిశుద్ధ్య విభాగం అధికారులు కల్పించుకొని పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## పాచిపెంట పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి,ఐపిఎస్



పార్వతీపురం ఆగష్టు 3, (నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ ఎస్.వి.మాధవ్ రెడ్డి, ఐపిఎస్ శనివారం పాచిపెంట పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా పోలీసు స్టేషన్ లోని రిసెప్షన్ కేంద్రం, రికార్డుల నిర్వహణ,ప్రాపర్టీ భద్ర పరిచే గదులు,పోలీసు స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పలు ముఖ్యమైన రికార్డుల నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించి,రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. సిబ్బందికి కేటాయించిన విధులు,పనితీరును ఆరాతీశారు.పెండింగ్ కేసులు పై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి రోజు ఉదయం,సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ నిర్వహించి గంజాయి,నాటుసారా అక్రమ రవాణాలు అరికట్టాలని,అసాంఘిక కార్యకలాపాలు నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం స్టేషన్ చుట్టుపక్కల పరిశరాలు పర్యవేక్షిస్తూ,భద్రతా ఏర్పాట్లు గురించి అడిగి తెలుసుకొని అధికారులకి తగు సలహాలిచ్చారు.

## విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలి



వినుకొండ న్యాయమూర్తి యం మహతి

వినుకొండ ఆగస్టు 3 (నిజం చెపుతాం) విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలని న్యాయమూర్తి ఎం మహతి అన్నారు. జాతీయ లీగల్ సెల్ అథారిటీ న్యూఢిల్లీ వారి ఆదేశాలతో, ఆంధ్రప్రదేశ్ లీగల్ సర్వీస్ అథారిటీ అమరావతి వారి సూచనలతో వినుకొండ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు న్యాయ విజ్ఞాన సదస్సు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎస్ ఎన్ వి నాయుడు, సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దీన్ ఖాన్ అధ్యక్షతన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో నాయుడు మాట్లాడుతు విద్యార్థులు ఇప్పటినుంచే మంచి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని, సమయపాలన కలిగి ఉండాలని, మంచి నడవడికతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు. సీనియర్ మహిళా న్యాయవాది

అరె సామ్రాజ్యం మాట్లాడుతూ పిల్లలు మొబైల్ ఫోన్లో వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. విద్యార్థులు గురువులని గౌరవించాలని తల్లిదండ్రులని ప్రేమించాలని తెలియజేశారు. న్యాయవాది ఆళ్ల మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డ్రగ్స్ వాడటం వల్ల జరిగే అనర్థాలు నష్టాలు, గురించి వివరిస్తూ, డ్రగ్స్ తీసుకోవడం వలన చాలా సమస్యలు ఉత్పన్నమవుతాయని వివరించారు డ్రగ్స్ వాడడం వలన యువత పెడదారి పట్టి తమ విలువైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని తెలియజేశారు. ముఖ్య అతిథి న్యాయమూర్తి ఎం మహతి మాట్లాడుతూ విద్యార్థులు మంచి నడవడిక కలిగి ఉండాలని ఇప్పటి నుంచే భవిష్యత్తును జాగ్రత్తగా మలచుకోవాలని , తోటి విద్యార్థిని విద్యార్థులను , గురువులను గౌరవిస్తూ సమాజంలో మంచి పౌరులుగా జీవించాలని తెలియజేశారు. ఈ డ్రగ్ మహమ్మారి నుంచి జాగ్రత్తగా ఉండాలని డ్రగ్స్ వాడడం వల్ల ఎన్నో కుటుంబాలు చితికిపోయాయని న్యాయమూర్తి తెలియజేశారు. డ్రగ్స్ వాడడం వలన మెదడు పనితీరు మందగిస్తుందని మనిషి నియంత్రణ కోల్పోతారని తెలియజేశారు. విద్యార్థులు ఇప్పటి నుంచే భవిష్యత్తుకు పునాది వేసుకోవాలని తెలియజేశారు. సమాజంలో మంచి గుర్తింపు కలిగిన వారిని రోల్డ్ మోడల్ గా తీసుకొని ఆ దిశగా అందరూ కష్టపడి ఎదగాలని తెలియజేశారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఇక్కడ చదువుకుంటున్న పిల్లలు అందరూ ఎక్కువగా వ్యవసాయ ఆధారిత కుటుంబాల నుంచి వచ్చారని, మంచి క్రమశిక్షణతో చదువుకోవాలని, మంచి పేరును తల్లిదండ్రులకు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కె ఎస్ ఎన్ వి నాయుడు, సెక్రటరీ పఠాన్ గౌస్ మొహిద్దిన్ ఖాన్, ఆరే సామ్రాజ్యం, ఆళ్ల మహేశ్వర్ రెడ్డి, దూళ్ళ నాగరాజు, ముట్లూరు చంటి, జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ప్రభాకరు, అధ్యాపకులు , పోలీసులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు గంటలోపు మురుపాలు పట్టించాలి..డాక్టర్ పావని..



పోడూరు ఆగష్టు 03,నిజం న్యూస్ ప్రతినిధి.

అప్పుడే పుట్టిన శిశువుకు మొదటి వ్యాధి నిరోధక టీకాగా తల్లిపాలు విధిగా పట్టించాలని డాక్టర్ పావని అన్నారు. ఆచంట పంచాయతీ పరిధి కానుపోతు గుంట కొడమంచిలి గ్రామాలలో తల్లిపాలు వారోత్సవాలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ పావని, ఐటీడీఎస్ అధికారి కృష్ణకుమారి లు పాల్గొని మాట్లాడుతూ పుట్టిన శిశువుకు మొదటి వ్యాధి నిరోధక టీకగా తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు ఆహార నియమాలు, తల్లిపాలు ప్రాముఖ్యత,వ్యక్తిగత పరిశుభ్రత, రక్తహీనత గురకాకుండా ఉండేందుకు తగిన సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఇరువురు మాట్లాడుతూ శిశువు పుట్టిన గంటలోపు తల్లిపాలు అందించాలని సూచించారు. బాలింతల్లో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృత అవగాహన కల్పించేందుకు, స్రి శిశు సంక్షేమ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వారం రోజులపాటు తల్లిపాలు వారోత్సవాలు గ్రామ గ్రామాన విస్తృత ప్రసారం చేపట్టామని తెలిపారు. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే పుట్టిన వెంటనే మురుపాలు పట్టించడంతోపాటు ఆరు మాసాల వరకు తల్లిపాలు బిడ్డకు పట్టించాలని ఆమె వివరించారు. తల్లిపాలు ఇవ్వడం ద్వారా బిడ్డకు ఆరోగ్యవంతమైన జీవితాన్ని అందించడంతోపాటు తల్లికి రొమ్ము క్యాన్సర్ వంటి లక్షణాలు దరికి చేరవని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్యామలంబ, హెల్త్ సూపర్వైజర్ ప్రసాద్, వైద్య సిబ్బంది , డి పుష్పరాజ్యం, రమణ, వల్లి ,దివ్య, అంగన్వాడీ కార్యకర్త జి శ్రీదేవి, రజిని తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి వర్గీకరణ మాలలం ఖండిస్తున్నాం. రంగారావు.



పోడూరు ఆగష్టు 3,నిజం న్యూస్ ప్రతినిధి.ఎస్సి వర్గీకరణ ధర్మశానం తీర్పు ఇవ్వడం రాజ్యాంగ విరొద్ధమని జాతీయ మాల మహానాడు అధ్యక్షులు సిహెచ్ రంగారావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు తాసిల్దార్ కార్యాలయం వద్ద శనివారం మాల మహానాడు ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ ఈనెల 1వ తేదీన ఢిల్లీలో సుప్రీంకోర్టు ధర్మాసనంఆయా రాష్ట్రాలలో ఎస్సీ వర్గీకరణ ఏబిసిడిలుగా వర్గీకరణ చేసుకోవచ్చని చెప్పడం రాజ్యాంగానికి విరుద్ధం అన్నారు ఈ తీర్పును పునః పరిశీలించాలని ఆయన కోరారు. ఎస్సి లను ఏ బి సి డి లుగా వర్గీకరించటం రాజకీయ కుట్రగా భావిస్తున్నామని ఆయన అన్నారు.భారత రాజ్యాంగం రాసేటప్పుడు అప్పటి జనాభా ప్రకారం 15 శాతం రిజర్వేషన్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారు అన్నారు. జివిస్ ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పుడు జనాభా లో ఎస్సీలు పెరుగుదల ఉంది కాబట్టి ఎస్సీలకు 22 శాతం రిజర్వేషన్ కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కుల గణన చేయాలని ఆయన కోరారు. రాజ్యాంగానికి విరుద్ధంగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ దేశవ్యాప్తంగా జరగాలేచేయలే గాని రాష్ట్రాలకు అధికారం ఇవ్వడం అంటే రాజ్యాంగ బద్ధంగా కాకుండా దొడ్డి దారిలో తీర్పునిచ్చినట్లు ఉందని ఆయన ఎద్దే వేశారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలకు ఇవ్వడానికి పూర్తిగా విరుద్ధంగా మాల మహానాడు తరపున పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు ఎస్సీ వర్గీకరణ ప్రయత్నం విరమించుకోవాలని. అలాకాకుంటే రాష్ట్ర ప్రభుత్వాలకి ఎస్సి వర్గీకరణ చేయాలని ఇస్తే కనుకమాలల జనాభా 40 లక్షల ఉందని, మాకు 10శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆయన కోరారు. అంతేకాకుండా ఎస్సీలకు ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలన్నారు. సోమవారం ధర్మశానం వద్దకు 12మంది వెళుతున్నామని మాలలో అధికారులు, ఆయా హెూదాలో ఉన్నవారు అంతా సహకరించాలని అయన కోరారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## " అమ్మ పాలు అమృతం, బంగారం కంటే విలువైనవి తల్లి పాలు.

– అంగన్వాడి కేంద్రం నెం. 01 లో తల్లి పాలు పై అవగాహన కార్యక్రమం.

కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 03 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):–కల్వకుర్తి పట్టణంలోని కన్యకాపరమేశ్వరి దేవాలయం వాసవి నగర్ పరిధిలోని కల్వకుర్తి ప్రాజెక్ట్ అంగన్వాడీ కేంద్రం నెం. 01 సెంటర్లో అంగన్వాడీ టీచర్స్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు తల్లిపాల వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ పద్మావతి, డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ తల్లి పాల ప్రాముఖ్యత, తల్లి పాలు బిడ్డకు ఎంత అవసరమో తెలియజేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని సూపర్వైజర్ పద్మావతి,డాక్టర్ లక్ష్మి తెలియజేశారు. వైద్య ఆరోగ్య శాఖ తో పాటు స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతి రాజ్ శాఖ ల సమన్వయము తో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. బిడ్డ పుట్టిన మొదటి గంట లో తల్లి పసుపు రంగులోని చిక్కటి పాలు ( ముర్రుపాలు ) బిడ్డ కు అమృతం లాంటివి అని వివరించారు. తల్లి పాలు సంపూర్ణ ఆహారం అని అన్?%దీ

## వెలకట్టలేనిది విలువైనది స్నేహమే

**- జీవితంలో వెలకట్టలేని ఒక్కటే ఆది స్నేహం**
**- స్నేహమేరా జీవితం, స్నేహమేరా శాశ్వతం**



వెల్గటూర్ ఆగస్టు 03(నిజం చెపుతాం )ప్రపంచంలో ఏ రక్త సంబంధం లేకుండా మనకంటూ జీవిత కాలం తోడుగా నీకు చేయి స్నేహితులేనని, ఆగస్టు మొదటి ఆదివారం ప్రపంచ స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల పాషిగామాలో విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కట్టుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ మాట్లాడుతూ జీవితంలో వెలకట్టలేని విలువైనది స్నేహమేనని, అన్ని కాలాలలో స్నేహితులతో కలిసిమెలిసి ముందుకు సాగాలని విద్యార్థులకు ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు అందజేసి, స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్, అంగన్వాడి టీచర్ రాజేశ్వరి, ఆశా కార్యకర్త జ్యోతి, మధ్యాహ్న భోజన నిర్వాహకురాలు రామక్క విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పుట్టిన పసిబిడ్డకు తల్లిపాలు



నిజాంసాగర్/ నిజం చెపుతా%శీ% ఆగస్టు 3 కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలలోని నర్సింగ్ రావు పల్లి గ్రామంలో శనివారం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ లక్ష్మి మాట్లాడుతూ...... బిడ్డ పుట్టిన వెంటనే తల్లి ముర్రు పాలు తప్పకుండా తాగించాలని అన్నారు. క్రమం తప్పకుండా బిడ్డ పుట్టిన నుండి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలను మాత్రమే అందజేయాలి అన్నారు. ఏడవ నెల నుండి అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు నిండే వరకు తల్లిపాలు తాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ లక్ష్మి తో పాటు ఏఎన్ఎం పుష్పలత , సవిత, ఆశా వర్కర్ మంజుల,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి పాలె బిడ్డకు శ్రేష్ఠం

**– అంగన్వాడీ కార్యకర్త అవుసలి కవితలి**



సంగారెడ్డి నారాయణ ఖేడ్ ప్రతినిధి తుక్కారెడ్డి తల్లి పాలు బిడ్డలకు అమృతం వంటివి అని అందులో రోగ నిరోధక శక్తి సంపూర్ణంగా ఉంటుందని పోట్ పల్లి గ్రామ అంగన్వాడీ కార్యకర్త అవుసలి కవిత అన్నారు. తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా పోట్ పల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ మహిళలు. పిల్లల తల్లులతో ఆమె సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు. బాల్లెంతలు మంచి పోషకాలు ఉన్న ఆహారం మన వద్ద ఉన్న మన పోలంలో దొరుకే కాలానుగున ఆకు కూరలు కాయగూరలు తప్పకుండా తినాలని. అప్పుడే పుట్టిన పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని. మరియు బాలింతలు తమ పిల్లలకు తల్లి పాలు ఇవ్వాలని తల్లి పాలలో ఉన్న శక్తి ఏ పాలలో ఉండదని అన్నారు.. ఈ కార్యక్రమంలో ఏ ఎన్ ఎమ్ శ్రీదేవి. ఆశ కార్యకర్త తేజమ్మ. గర్భిణీలు. బాలెంతలు గ్రామస్తులు పాల్గొన్నారు

## చిల్కానగర్ ఉప్పల్ డివిజన్ ప్రజలకు ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3,( నిజం న్యూస్ )చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఉప్పల్ మరియు చిల్కానగర్ డివిజన్ ప్రజలకు ఆషాడ మాస బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు, ఆషాడ మాస బోనాల పండుగను పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ తమ కుటుంబ సభ్యులతో కలిసి బోనాల పండుగ జరుపుకోవాలని, ఆ అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు,

# దివ్యాంగులు నూతన రెన్యువల్ సదరం సర్టిఫికెట్లు పొందుట కొరకు క్యాంప్ కు హాజరు కాగలరు

**- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ (ఐ.ఎ.ఎస్ ).**
**- వికలత్వం సదరం క్యాంప్ కు దివ్యాంగులు హాజరు కాగలరు - జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ - నాగర్ కర్నూల్.**




District Rural Development Agency

నాగర్ కర్నూలు జిల్లా ఆగస్ట్ 03 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):–నాగర్ కర్నూల్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా వైకలత్వం వారిగా సదరం క్యాంపు తేదీ స్లాట్ వివరములు.నాగర్ కర్నూలు జిల్లాలోని దివ్యాంగులు నూతన రెన్యువల్ సదరం సర్టిఫికెట్లు పొందుట కొరకు తేది . 03 ఆగస్ట్ – 2024ఉ. 1045 ని. నుండి మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోగలరు. స్లాట్ బుక్ చేసుకొనటకు రూ. 35/– చెల్లించవలసి ఉంటుంది. స్లాట్ బుక్ అయినవారు స్లాట్ రసీదు పొందవలెను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా సదరం క్యాంపుకు వచ్చి స్లాట్ బుక్ కానీ వారు మళ్లీ మళ్లీ మీ సేవకు వెళ్లి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్లాట్ బుక్ కానీ వారికి వెయిటింగ్ లిస్ట్ డబ్ల్యు / ఎల్ ( స్లాట్ రిజర్వ్ )అవకాశం కల్పించింది.కావున వారుకూడా రూ. 35/– చెల్లించి, వెయిటింగ్ లిస్ట్ డబ్ల్యు /ఎల్ ( స్లాట్ రిజర్వ్ ) స్లాట్ రషీద్ పొందగలరు, వెయిటింగ్ స్లాట్ పొందిన వారు మళ్లీ మీ సేవకు వెళ్ళవలసిన పనిలేదు. తర్వాత నెలలలో స్లాట్ బుక్ అయ్యే మీరు మీ సేవ నందు ఎంట్రీ చేయించిన ఫోన్ నెంబర్ కు స్లాట్ బుక్ అయినా వెంబడే మీరు క్యాంపుకు హాజరు కావాల్సిన తేదీ స్థలము సమయము వివరములు వస్తాయి. అట్టి స్లాట్ బుకింగ్ తేదీ ప్రకారం సదరం క్యాంపుకు హాజరు కాగలరు. ఆగస్టు – 2024 నెల సదరం క్యాంపులు ఈ క్రింది తేదీల లో నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు నిర్వహించబడును. కానీ మానసిక వైద్యులు అందుబాటులో లేనందున మానసిక దివ్యాంగుల సదరం క్యాంప్ మహబూబ్ నాగర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు హాజరుకావలెను. శారీరక దివ్యాంగుల సదరం క్యాంప్ తేది . 05 /08/2024,నుండి తేది . 12/08/2024. తేదీలలో ఉ. 10.00 లకు నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు హాజరు కాగలరు. వినికిడి లోపం గల దివ్యాంగుల సదరం క్యాంపు తేది. 07/08/2024 నుండి 21/08/2024 తేది లలో ఉ. 10.00 లకు, నాగర్ కర్నూల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నందు హాజరు కాగలరు. కంటి చూపు లోపం గల దివ్యాంగుల సదరం క్యాంపు తేది. 12/08/2024 నుండి తేది. 27/08/2024 తేది లో ఉ. 10.00 లకు నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రి నందు హాజరు కాగలరు. మానసిక దివ్యాంగుల సదరం క్యాంపు తేది. 09/082024 నుండి తేది. 23/08/2024 లలో ఉ. 10.00లకు మహబూబ్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నందు హాజరుకావలెను. కావున ఇటీ సదరం క్యాంపులకు హాజరు అవుటకు ముందుగా అనగా తేది. 03/08/2024 ఉ. 10.45 ని. నుండి మీ సేవ కేంద్రాలలో స్లాట్ బుక్ చేసుకుని,స్లాట్ బుకింగ్ తేదీ ప్రకారం సదరం క్యాంపుకు హాజరు కాగలరని క్యాంపుకు వచ్చినప్పుడు 1. స్లాట్ బుక్ చేసుకున్నారా శిధితోపాటు మీ సేవలో ఇచ్చిన పాస్పోర్ట్ సైజ్ ఫోటో, 2. ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, 3. ఇదివరకు మీరు ప్రభుత్వ లేదా ఇతర ఆసుపత్రిలో చేయించుకున్న మెడికల్ రిపోర్ట్ అనగా శారీరక వైకలత్వం వారు ఎముకలకు సంబంధించిన ఎక్రే, స్కానింగ్, సివిఏ ( పక్ష పాతం) దివ్యాంగులు ఎమ్మారై అండ్ సిటీ స్కానింగ్ రిపోర్ట్స్ ఒరిజినల్ జిరాక్సులు, వినికిడి వైకలత్వం గలవారు పిటిఐ/ బిఈఆర్ఏ వంటి రిపోర్ట్స్ తప్పక తీసుకొని రావలెను, మానసిక వైకలత్వం, కలవారు ప్రభుత్వ లేదా ఇతర ఆసుపత్రిలో చేయించుకున్న మెడికల్ రిపోర్ట్స్ ఒరిజినల్ జిరాక్స్ తీసుకొని రాగలరు అట్టి రిపోర్ట్స్ తీసుకుని రానిచో సదరం సర్టిఫికేట్ కొరకు అటు వారిని చూడబడదు అని సంబంధిత డాక్టర్లు తెలియజేసినారు. ఇటీ విషయాన్ని మీసేవ కేంద్రాల వారు సమ్మతిత దివ్యాంగులకు గమనించగలరు. 4. ఇదివరకు సదరం సర్టిఫికేట్ పొంది ఉంటే అతి సదరం సర్టిఫికేట్ జిరాక్స్ కాపీ వంటి మొదలుగా పత్రములు వెంట తీసుకొని రాగలరు. అని జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి నాగర్ కర్నూల్ జిల్లా ద్వారా ప్రజలు హాజరు కాగలరని కోరారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో అలరించిన భరతనాట్యం,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3,( నిజం న్యూస్)ఉప్పల్ మినీ శిల్పారామం లో నేహా సింగ్ శిష్య బృందం చే భరతనాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. పుష్పాంజలి, అలరిపు, గణేశా కౌతం, జతిస్వరం, పార్వపతే శంభో., కృష్ణ భజన, గణేశా పంచరత్న, శ్రీరామ చంద్ర, శివ పంచాక్షరీ, అభంగ్, అయిగిరినందిని, కావడి చిందు తిల్లాన అంశాలను కుమారి నేహా సింగ్, జెస్విత, జ్యోస్నా , శ్రీష్టి అనీష్, శ్రీవిద్య అనీష్, స్వీకృతి, లాస్య, తరుణశ్రీ, జాహ్నవి, అనన్య, హంసిని, హంసిక, హిరణ్మయి స్వంతమయి మొదలైన కళాకారులూ ప్రదర్శించి మెప్పించారు.

## విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలు అలవర్చుకొని సమాజం లో మంచి పౌరులు గా ఎదగాలి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**- ఇందిరా హై స్కూల్ లో విద్యార్థుల పట్టాభిషేక మహోత్సవం.**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3,( నిజం న్యూస్ )శనివారం ఇందిరా హై స్కూల్ లో ఇన్వెస్టిట్యూర్ సరమనీ ఘనంగా జరిగింది.ముందుగా నృత్య ప్రదర్శన తో కార్యక్రమం ప్రార%శీ%భించారు. ఈ పట్టాభిషేక మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , నాచారం కార్పొరేటర్ శాంతి సాయజెన్ శేఖర్ నాచారం ఎస్పై మెహబూబ్ అలీ హాజరై విద్యార్థులకు బ్యాడ్జెస్ స్లాసెస్ అందజేశారు.ఈ కార్యక్రమం లో విద్యార్థుల కు చిన్న తనం లో నాయకత్వం లక్షణాలు ఎంతో అవసరం అని ఇందిరా హై స్కూల్ విద్యార్థుల కు తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్ అన్వర్ మోహిను ద్దీన్, అఫ్సర్ మోహినుద్దీన్ ప్రిన్సిపాల్ షహనాజ్ బేగం వైస్ ప్రిన్సిపాల్ అయేషా, పి ఈ టి శేఖర్ టీచర్స్, పేరెంట్స్, విద్యార్థులు పాల్గున్నారు.

## బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు మేకల హనుమంత రెడ్డి జన్మదిన వేడుకలు, పాల్గొన్న ఉప్పల్ టిఆర్ఎస్ నాయకులు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3,( నిజం న్యూస్)శనివారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మేకల హనుమంత రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని బిఆర్ఎస్ శ్రేణులు అభిమానులు, కాలనీవాసులు భారీ ఎత్తున విచ్చేసి మేకల హనుమంత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తెలియజేయడం జరిగినది.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ,మంచికంటి రాజవర్ధన్ గుప్తా , గోనె అర్జున్ రెడ్డి మించ కృష్ణ గౌడ్ , గోనె ప్రేమ్ సాగర్ రెడ్డి రంగ భాస్కర్ గౌడ్ ముత్యం శివ కుమార్, గుమ్మడిల్లి కృష్ణ ,,బూత్కూరి నవీన్ , సలీం , నరసింహారావు , జాన్ భాష , బూడిద జాంగిర్ గౌడ్ , తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు...

## మంద క్రిష్ణ మాదిక కు పాలభిషేకం చేసిన,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుశనపెల్లి రవి



వెల్గటూర్ ఆగస్టు 03(నిజం చేపుతాం )వెల్గటూర్ మండల కేంద్రంలో స్థానిక మాదిగ, మాల సంఘం ఆధ్వర్యంలో సంచలనత్మక తీర్పు ఎస్సి ఏ బి సి డి వర్గీకరణపై తీర్పునిచ్చిన న్యాయ మూర్థులకు ప్రత్యేక ధన్యవాదలు.ఇట్టి వర్గీకరణ పై ఇట్టి ఉద్యమన్ని అలుపెరుగకుంట ముప్పై సంవత్సరాలు నడిపి వర్గీకరణ ఫలలను మాదిగలకు అందించిన మంద కృష్ణ మాదిగ గారికీ మరియు నాయకులు గ్రామ వ్యాప్తంగా వున్నా ఉద్యమన్ని దేశ వ్యాప్తంగా తీసుకెళ్లి భారత అత్యున్నత న్యాయ స్థానం లో ఎస్సి ఏ బి సి డి అంశం మీద ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ఎవరి వాటాను వారికీ ఇవ్వమని తీర్పునివ్వడం చాలా ఆనందదయకం ఈ తెలంగాణ రాష్ట్రం లో పన్నెండు శతమ్ వున్నా మాదిగలు విద్య వైద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనుకబడి వున్నా మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేలా తీర్పు వచ్చినందున వెల్గటూర్ మండల కేంద్రంలో మాదిగ, మాదిగ ఉపాకులలు డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి మాదిగ ఉద్యమ రధసారధి మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి ఉద్యమంలో మాదిగ పాలలకై పోరాటం చేసి అశువులు బసిన అమరులకు గననివాళులు అర్పించినారు తధానంతరంలో నాయకులు స్వీట్ పంపిణి చేసుకొని సంబరాలు చేసుకోవడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుశనపెల్లి రవి నాయకులు రామిళ్ల సనీల్ ధావుల లక్ష్మాన్ గాజుల బానేష్ అరెల్లి మల్లేష్ ఎనగందుల రవి ధావుల శశి గాజుల శ్రీకాంత్ కుశనపెల్లి రవి రాజేశం కుమార్ రాజు చిన్నయ చంద్రయ రవి రాజు పాల్గొన్నారు

## రామానుజ సర్కిల్ కొరకు అరవై అయిదు లక్షల రూపాయల నిధులు మంజూరు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3,( నిజం న్యూస్ )శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి నానక్ రాంగుడా, కొండాపూర్ లోని పలు కూడలిలను పరిశీలించడం జరిగింది.ఎలిఫెంట్ సర్కిల్ వద్ద కూడలిని కూడా పచ్చదనంతో అందమైన గార్డెనింగ్, స్కల్ప్చర్స్, ఫూట్ పాత్ తదితర అంశాలలో అధికారులకు సూచించిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరిలాల్ డి ఈ రూపా, ఏ ఈ శ్రవంతి స్థానిక నాయకులు తాండవాసు గౌడ్, ఫైళ్ల ప్రవీణ్ కుమార్, దూల్మిట్ట దయాకర్ రెడ్డి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03 (నిజం న్యూస్)ఆపరేషన్ ముస్కాన్–ఎక్స్ బృందం దాడులలో 38 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించామని జిల్లా ఎస్పీ ఎగిరి గోతం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ జులై నెలలో 01వ తేదీ నుండి 31వ తేదీ వరకు జిల్లాలో ఆపరేషన్ ముస్కాన్–ఎక్స్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని బాల కార్మిక వ్యవస్థ నిర్మూలించడానికి ప్రభుత్వం వివిధ రకాల చర్యలను చేపడుతున్న ఇది సామాజిక ఆర్థిక సమస్యతో ముడిపడి ఉన్నదని దీనిని రూపుమాపేందుకు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించి కిరాణా షాపులలో, పొలం పనులలో, ఇంటి నిర్మాణ పనులలో, గొర్రెల కాపరిగా, హోటళ్లలో బాల కార్మికులుగా పనిచేస్తున్న 38 మంది బాలలను గుర్తించామన్నారు. అందులో 33 మంది బాలికలు, 05 బాలురు ఉన్నారని, వారిని సంబంధిత అధికారుల ద్వారా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించామని, అలాగే బాలలను పనిలో పెట్టుకున్న వారిపై 01 కేసు నమోదు చేయడం జరిగిందని, పనిలో పెట్టుకున్న ఓనర్లకు ముగ్గురికి 39 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.బాల కార్మికులు లేని జిల్లాగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎస్పీ కోరారు. ప్రజలు ఎవరైనా పిల్లలను బాల కార్మికులుగా పనిలో పెట్టుకున్నా లేక వారితో బలవంతంగా పని చేయించిన, 1098 కి లేదా 112, డయల్–100 కి సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 03(నిజం చెపుతాం):–నిజాంపేట్ మండలం జమ్మికుంట గ్రామానికి చెందిన కే. పండరి గారికి ఆసుపత్రి వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి గారి సహాయ నిధి 16,500 రూపాయల చెక్కును అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు గ్రామ నాయకులు మాణిక్ రెడ్డి, మధుసూదన్, సంజీవ్, జైపాల్, ఉదయ్ తదితరులు ఉన్నారు.

## మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో... కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన చైర్మన్ మనాలి ఠాకూర్



రామగుండం ఆగస్టు 3, నిజం న్యూస్. శనివారం రోజున పాలకుర్తి మండల కేంద్రంలో మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో.. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా.. ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. అనంతరం మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ మాట్లాడుతూ ....మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతిఒక్కరికి ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళు న్నాం. అదే క్రమంలో ఈ రోజు పాలకుర్తి మండలం గుడిపల్లి జయ్యారం గ్రామాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు మరియు భారీఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

## అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ -ఎక్స్ విజయవంతం

**- కమీషనరేట్ లో 70 మంది బాల కార్మికులకు విముక్తి**



రామగుండం ఆగస్ట్ 3,నిజం న్యూస్.బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి సంవత్సరంలో రెండు సార్లు ఆపరేషన్ స్మైల్, మరియు ఆపరేషన్ ముస్కాన్ కార్యక్రమాలను నిర్వహించి తప్పిపోయిన/ వదిలివేయబడిన, వివిధ రకాల బాల కార్మికులు కిరాణం షాప్ లలో,మెకానిక్ షాపులలో,హోటళ్లలో, వివిధ కంపని లలో పనిచేస్తూ మరియు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్ కు పంపించడం జరుగుతుంది. దానిలో భాగంగా కమీషనరేట్ వ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్-%శ% కార్యక్రమం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, హెల్త్ డిపార్ట్మెంట్, వివిధ శాఖల సమన్వయంతో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం గా ముగిసిందని రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.,(ఐజి) ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్.ఐ మరియు నలుగురు సిబ్బందిని నియమించి టీం లు ఏర్పాటు చేసి ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలను గుర్తించి విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సంవత్సరం జులై 1 నుండి 31 వరకు ఆపరేషన్ ముస్కాన్-10 కార్యక్రమాన్ని కమీషనరేట్ వ్యాప్తంగా విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ, దానిలో కమీషనరేట్ పరిదిలో 70 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.పెద్దపల్లి జిల్లా పరిదిలో బాలురు-33, బాలికలు -07 మొత్తం మంది -40, మంచిర్యాల జిల్లా పరిదిలో బాలురు-23, బాలికలు -07 మొత్తం మంది-30మంది బాలకార్మికులను గుర్తించి తల్లితండ్రులకు అప్పగించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ... బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైనా ఉన్నదని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. బాలల హక్కులను, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ఆపరేషన్ స్మైల్, మరియు ముస్కాన్ కార్యక్రమాలను నిరంతరం నిర్వహించడం జరుగుతుందనీ, అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్న, ఎక్కడైనా పనిచేసిన, తప్పిపోయిన వదిలివేయబడిన బాలల సమాచారం తెలిసిన వెంటనే డయల్ 100 కి కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వగలరనీ తెలిపారు. బాలకార్మికులుగా పెట్టుకున్న వారిపై కూడా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.పోలీసు శాఖతో కలిసి ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం చేయడంలో కృషి చేసిన వివిధ శాఖల అధికారులను, సిబ్బందిని సీపీ అభినందించారు.

## ఖని:రెండవ డివిజన్ లో ఎమ్మెల్యే సతీమణి మనాలి ఠాకూర్ పర్యటన





రామగుండం ఆగస్టు 3,నిజం న్యూస్.పెద్దపల్లి జిల్లా: రామగుండం నియోజకవర్గంలోని, స్థానిక 2వ డివిజన్ లోని ప్రజలని కలుస్తూ.. వారి బాగోగులు తెలుసుకుంటూ అక్కడ ప్రజలు డివిజన్ లో ఎదురుకుంటున్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకుని, అమలు కాని అర్హులందరికీ ఎం.ఎల్.ఎ రాజ్ ఠాకూర్, తొందర లోనే వచ్చేలా చూస్తాడని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే వారి డివిజన్ లో ఏ సమస్య ఉన్న ఎం.ఎల్.ఎరాజ్ ఠాకూర్ దృష్టికి తీసుకు రావాలని చెప్పడం జరిగింది. అలాగే వర్షాకాలం వచ్చింది కనుక మన ఇంటి చుట్టూ.. ప్రక్కల ప్రాంతాలని శుభ్రంగా ఉండేలా చూసుకోని విషజ్వరాలు ప్రబళకుండా చూసుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు, నేషనల్ అవార్డు గ్రహీత, పాత్రికేయులు, కనుకుంట్ల రమేష్ ను ఘనంగా సన్మానించిన ఈశ్వర కృప వృద్ధాశ్రమం నిర్వాహకులు



రామగుండం ఆగస్టు 3, నిజం న్యూస్. గోదావరిఖని కి ప్రాంతానికి చెందిన కనుకుంట్ల రమేష్ ని ఈ ప్రాంతంలో సామాజిక సేవా మరియు వివిధ రంగాలలో సేవలో చేస్తున్న సేవలను గుర్తించి నిన్న వారిని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో.. వ్యవస్థాపక అధ్యక్షులు పిటి స్వామి మరియు వారి యొక్క కమిటీ సభ్యులు అందరూ కలిసి వారికి శాలువాతో సన్మానం చేసి ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా.. పి.టి స్వామి మాట్లాడుతూ.. రమేష్, ఈ ప్రాంతంలో..సామాజిక సేవకుడిగా, దళిత సంఘం నాయకుడిగా, పాత్రి కేయుడిగా.. తనదైనా శైలి లో.. వివిధ రంగాలలో సేవలను అందిస్తూ..ప్రజల మన్ననలను పొందుతున్నారని,రానున్న రోజులలో ఈ ప్రాంతానికి మరింతగా తన సేవలను అందించాలని కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు మరియు వృద్ధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనం కొరకు భూపాలపల్లికి చేరుకున్న మంత్రుల బృందం



జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగస్టు 03 : భూపాలపల్లి జిల్లాకు హెలికాప్టర్ లో చేరుకున్న మంత్రులు పొంగులేటిశ్రీనివాస్ రెడ్డి, సీతక్క, శ్రీధర్ బాబు చేరుకున్నారు. ఈ సందర్భంగా వారికి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. అక్కడి నుంచి వారు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు, గణపురం గాంధీనగర్ గుట్టలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు పనులకు శంకుస్థాపన చేసి మహోత్సవాన్ని నిర్వహించారు. అలాగే మంత్రులు మాట్లాడుతు యువతను ఉద్దేశించి,యువతకు అనేక ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా కృషి చేస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి మంత్రులు శ్రీధర్బాబు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇతర ప్రముఖులు హాజరయ్యారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని మంత్రులు చెప్పుకొచ్చారు.స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. పనిచేసే నాయకులకు అండగా ఉంటాం అని హితవు పలికారు. భూపాలపల్లి ప్రాంతానికి మంచి చేయాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పని చేస్తున్నారని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. పనిచేయాలనే ఆసక్తితో అన్ని శాఖలతో ఎమ్మెల్యే గండ్ర సమన్వయం చేసుకుంటూ నియోజకవర్గానికి నిధులు తీసుకు వస్తున్నారని చెప్పారు. పనిచేసే నాయకులకు అండగా ఉంటామన్నారు.

## ఎస్సీ వర్గీకరణకై సుప్రీం కోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమైనది

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**



కురవి,నిజంచెపుతాం,ఆగస్ట్, 03:ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు పట్ల సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.కురవి మండల కేంద్రం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ...దశాబ్దాల కాలంగా ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ చేస్తున్న న్యాయమైన పోరాటాన్ని మొదటి నుండి సిపిఐ స్పష్టమైన వైఖరితో మద్దతు తెలుపుతుందని ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన చారిత్రాత్మకమైన తీర్పుతో ఎస్సీ ల లోని ఆయా వర్గాలకు సరైన న్యాయం దక్కుతుందని,సుప్రీం తీర్పుపట్ల సిపిఐ ఆనంద హర్షాతి రేఖాలు వ్యక్తం చేస్తుందని అన్నారు.సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వర్గీకరణ చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి కరణం రాజన్న,కన్నె వెంకన్న లు పాల్గొన్నారు.

## జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో పెండింగ్ లో ఉన్న నూతన తరగతి గదుల పనులు పూర్తి చేయాలి

**- స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ గారు స్పందించి పెండింగ్లో ఉన్న బిల్లులను విడుదల చేయాలి.**

**- ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యులు కొలిపాక వీరేందర్.**






కురవి,నిజంచెపుతాం,ఆగస్టు, 03:ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కురవి మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా కొలిపాక వీరేందర్ మాట్లాడుతూ..మండల కేంద్రంలోని ప్రభుత్వ జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో నిర్మాణంలో ఉన్న తరగతి గదులు ప్రభుత్వం నుంచి వచ్చే బిల్లులు ఆగిపోవడం వలన తరగతి గది పనులు సగంలోనే ఆపేయడం జరిగింది.బిల్లులు విడుదల కాక కాంట్రాక్టర్లు ఎటు దోచని పరిస్థితిలో అయోమయంలో ఉన్నారు.దీంతో విద్యార్థిని,విద్యార్థులకు తరగతి గదులు సరిపోకపోవడం వలన మరియు టాయిలెట్స్, కిచెన్ రూమ్ సగ నిర్మాణంలోనే ఉన్నందున తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కావున స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ స్పందించి. ప్రభుత్వ పాఠశాలకు సంబంధించిన ఏవైతే పెండింగ్లో బిల్లులు ఉన్నాయో వాటిని తక్షణమే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ తరుపున డిమాండ్ చేస్తున్నాం. కురవి మండల కేంద్రం జిల్లా లోనే చాలా పెద్దది కాబట్టి చుట్టుపక్కల,మారుమూల ప్రాంత తండాల నుంచి కూడా విద్యార్థులు చదువుకోవడానికి మండల కేంద్రానికి వస్తారు కాబట్టి వసతులు తక్కువగా ఉన్నాయి.కావున ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ తరపున డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో నాయకులు ప్రేమ్ కుమార్,ఉజ్జు,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణపై శ్రీపతి గోపి తీర్పు మాదిగల ఉద్యమం ఫలితం



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 3 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వడివిజన్ లో పరకాల శాసనసభ్యులు రేవిడి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతిస్తూ దుప్పకుంట అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాల సమర్పించిన్నారు. ఈ కార్యక్రమంలో 17వ డివిజన్ ఎల్లాపురం భరత్ కుమార్ హాజరై భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి అంబేద్కర్ విధానాలతో ఓవర్తించారు అనంతరం మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ ఉద్యమం అనేక రంగాల్లో మాదిగల మూడు దశబ్దర సుదీర్ఘ పోరాటం ఫలితమే ఈ వర్గీకరణ విజయం అని అన్నారు మాదిగ దండోరా కులాలకు వర్గాలకు స్ఫూర్తినిచ్చింది ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు స్ఫూర్తి ఈ మాదిగ దండోరా అని అన్నారు ఎస్సీ రిజర్వేషన్లు వర్గీకరణ పై దేశంలో అత్యంతమైన ధర్మశాల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన సుస్ఫూర్తిగా మాదిగల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు ఎంతోమంది మాదిగ యూదులు ఈ వర్గీకరణ కోసం జీవితాలను పనంగా పెట్టి పోరాటం చేశారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు బొజ్జ సురేష్ బరిగల రాజేష్ యువకులు తదితరులు పాల్గొన్నారు

## తిమ్మారాయినిపహాడ్ గ్రామంలో ఎత్తిపోతల పథకం ప్రారంభించిన దొంతి



చెన్నరావుపేట్ రిపోర్టర్ ఆగష్టు 3(నిజం న్యూస్ )చెన్నారావుపేట మండలం తిమ్మారాయినిపహాడ్ గ్రామంలో సంజీవని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రీ,శే, ఏటుకూరి రాయన్న - శాంతమ్మ జ్ఞాపకార్థం 25 లక్షల రూపాయలతో పాఖల వాగు నుండి మాసూరు గుట్టల వరకు రెండు కిలోమీటర్ల పొడువు నిర్మించిన ఎత్తిపోతల పథకాన్ని నర్సంపేట శాసనసభ్యులు శ్రీ దొంతి మాధవరెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారులి

## ఎవరైనా ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ పాల్పడితే వెంటనే షీ టీమ్స్ ను ఆశ్రయించాలి



రామగుండం ఆగస్ట్ 3, నిజం న్యూస్.హాట్ స్పాట్ ఏరియాలో మఫ్టీల్లో నిఘా...నూతన చట్టాలతో మహిళలకు మరింత రక్షణ : పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్. రామగుండము పోలీస్ కమీషనరేట్ పరిదిలోని, మహిళలు, బాలికల, విద్యార్థిని విద్యార్థుల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీమ్ పనిచేస్తునట్లు రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్.(ఐజీ ) తెలిపారు.రామగుండం పోలీస్ కమిషనరేట్ లో రెండు షీ టీం బృందాలు పని చేస్తున్నాయని షీ టీం ఆధ్వర్యంలో.. వివిధ ప్రదేశాలలో ,స్కూల్స్ ,కాలేజీ లలో ర్యాగింగ్/ఈవ్ టీజింగ్/పోక్సో/ గుడ్ టచ్ బ్యాడ్ టచ్ /టి సేఫ్ అప్/ఆత్మహత్యలు/డ్రగ్స్ /బాల్య వివాహాలు/వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తునట్లు తెలిపారు. టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, ఆన్లైన్, క్యూ ఆర్ కోడ్ వాట్సప్ ద్వారా.. కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు, బాలికలపై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు బాలికలు విద్యార్థులు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు. ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో.. రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం సెల్ నెంబర్. 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. జూలై నెలలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం కి మొత్తం 08 పిర్యాదులు రావడం జరిగింది.అందులో 06 పిర్యాదులు పెద్దపల్లి షీ టీం కార్యాలయానికి వచ్చి ఫిర్యాదు చేయడం జరిగింది. 02 పిటిషన్ లు మంచిర్యాల షీ టీం వారికీ వాట్సప్ ద్వారా.. ఫిర్యాదు చేయడం జరిగింది . 03 పిర్యాదులను సంబందించిన పోలీస్ స్టేషన్ కి తదుపరి విచారణ నిమిత్తం పంపించి విచారణ అనంతరం 03 ఎఫ్ఐఆర్ లు నమోదు చేయడం జరిగింది. 05 పిటిషన్ లో తల్లితండ్రులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 58 షీ టీం అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -30, మంచిర్యాల జోన్ పరిదిలో - 28 అదేవిధంగా 235 హాట్ స్పాట్స్ విజిట్ అందులో పెద్దపల్లి జోన్ పరిదిలో -121, మంచిర్యాల జోన్ పరిదిలో - 114 మరియు డెకొయి ఆపరేషన్స్ నిర్వహించడం జరిగింది.

## రోడ్డుకు ఇరువైపులా చెట్లను జి డబ్ల్యూ ఎం సి సిబ్బందితో తొలగించిన కార్పొరేటర్ గద్దె బాబు

వరంగల్ ప్రతినిధి ఆగస్టు 3 నిజం న్యూస్గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 17వ డివిజన్ పరిధి గాడేపల్లి నుండి దుపకుంట వరకు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముండ్ల పొదలు మరియు చెట్లను మున్సిపాల్ సిబ్బందితో మరియు జెసిబి తో రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించడం జరిగింది. ఇదే కాకుండా గాడేపల్లి నుండి వసంతపురం వెళ్లే దారికి ఇరువైపులా ఉన్న ప్రమాదకరంగా ఉన్న చెట్లను కూడా తొలగించడం జరుగుతుంది అన్నారు.డివిజన్లో ఏ గ్రామానికి వెళ్లిన ఏ రోడ్డు చూసినా కూడా రోడ్డుకు ఇరువైపులా నీటుగా ఉండేలా మున్సిపల్ సిబ్బందితో సహా అన్ని గ్రామాలకు రోడ్డుకు ఇరువైపులా చెత్త ముళ్ళు చెట్లు లేకుండా చూస్తానని కార్పొరేటర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు జనుపాల హరీష్ బండి రవి శివ మున్సిపల్ జవాన్ శ్రీధర్ మరియు మున్సిపల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## గుడుంబాస్తావారాలపై దాడులు నిర్వహించిన ఎక్సేంజ్ శాఖ పోలీస్ శాఖ

**- గూడూరు సిఐ బాబురావు**

**- గూడూరు ఎక్స్చేంజ్ సీఐ బిక్షపతి ఆధ్వర్యంలో గుడుంబా స్థానాలపై దాడులు నిర్వహించారు**



గూడూరు ప్రతినిధి ఆగస్టు 03 (నిజం చెబుతాం)గూడూరు మండలం మహబూబాబాద్ సుధీర్ రామ్నాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాల మేరకు గూడూరు సిఐ కె. బాబురావు ఎక్స్చేంజ్ సిఐ బిక్షపతి ఆధ్వర్యంలో గూడూరు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ తో కలిసి ఉదయం ఎర్రకుంట తండా మరియు సురేష్ నగర్ లో గుడుంబా రైట్స్ చేయడం జరిగింది. ఈ రైడ్లలో భాగంగా 2000 లీటర్ల జాగిరి వాష్ ను ధ్వంసం చేయటం 60 లీటర్ల గుడుంబాను సీజ్ చేయడం జరిగినది. ఈ రైడ్లలో గూడూరు ఎక్సైజ్ సిఐ బిక్షపతి మరియు సిబ్బంది గూడూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## మృతదేహానికి పూలమాల వేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



చెన్నరావుపేట్ రిపోర్టర్ ఆగష్టు3 (నిజం న్యూస్ )సూరిపల్లి గ్రామానికి చెందిన పసునూరి సంజీవ సతీమణి పసునూరి శ్రీలత మరణించగా వారి వ్ర్ృతదేహానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏఎస్ఐ పేరుతో సైబర్ మోసగాడి, ఘరానా మోసం

**- మహాదేవపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**
**- మోసపోయిన మీసేవ సెంటర్ నిర్వాహకుడు.**




మహదేవపూర్(భూపాలపల్లి) ఆగస్టు 03 (నిజం చెపుతాం న్యూస్ )జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మహదేవపూర్ పోలీస్ స్టేషన్ నుంచి ఏఎస్సైని మాట్లాడుతున్నా ,కానిస్టేబుల్ భార్య పరిస్థితి విషమంగా ఉంది, హెూంగార్డు ద్వారా 90,000 రూపాయలు పంపిస్తున్నా,తొందరగా మీరు నా ఖాతాకు ఆన్లైన్ ద్వారా డబ్బులు జమ చేయాలని' మహాదేవపూర్ కి చెందిన మీ సేవా నిర్వాహకుడికి ఫోన్ వచ్చింది. అతను ఏమీ ఆలోచించకుండా, నిజమే అనుకొని, మీ సేవా నిర్వాహకుడు రూ.90 వేలను ఆన్ లైన్ ద్వారా డబ్బులు జమ చేశాడు. ఎంత సేపటికి హెూంగార్డు ద్వారా డబ్బలు అందకపోవడంతో, మీ సేవా నిర్వాహకుడు చీర్ల తిరుపతి మహదేవ పూర్ ఠాణాకు వెళ్లి పోలీసులను అడిగారు. దీంతో పోలీసులు ఇక్కడ ఏఎస్సై అసలు లేరని, మీకు ఎవరు ఫోన్ చేశారో..? మీరు ఎవరికి డబ్బులు పంపారో.. అనడంతో అవాక్కయ్యాడు. ఈ విషయం పై పూర్తిగా ఆరా తీయగా ఏఎస్సై పేరుతో సైబర్ మోసగాడు ఎర వేసినట్లు గ్రహించాడు. ఈ ఘటనతో పోలీసులు కూడా ఆశ్చర్యపోయారు. వెంటనే సైబర్ క్రైం ఫోన్ నంబరు 1930కు సమాచారం అందించి ఫిర్యాదు చేశారు. విచారణ చేస్తున్నామని, కేసు నమోదు చేయనున్నట్లు ఎస్ఐ పవన్ కుమార్ తెలిపారు.

## తల్లి పాల వారోత్సవాల మీద అవగహన సదస్సు

**- డాక్టర్ అభినవ్.**

ఏటూరునాగారం(కన్నాయిగూడెం)ఆగస్టు3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:కన్నాయిగూడెం మండల కేంద్రంలోని ముప్పనపల్లి గ్రామంలోతల్లిపాలవారోత్సవాల లో భాగంగా కన్నాయిగూడెం పరిధిలోని ఎస్సీ కాలనీ అంగన్వాడిసెంటర్లోబాలింతలకు, గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తల్లిపాల యొక్క ఆవశ్యకత మరియు దానివల్ల వచ్చే లాభాలను వివరిస్తూ తల్లి పాలు పట్టించే విధానాన్ని వివరించి గర్భిణీ స్త్రీలు ప్రతి నెల తరచుగా ఆరోగ్య చెకప్ లకి రావాలని పలు సూచన సలహాలు చేసిన డాక్టర్ అభినవ్,అనంతరం గర్భిణీ స్త్రీలు బిడ్డ పాలు పెట్టేటప్పుడు ఎలాంటిజాగ్రత్తలుపాటించాలి,తెలియచేశారు. ఇదే విధంగా ముప్పనపల్లి గ్రామంలో యాంటీ లార్వా మెసేజ్ లో భాగంగా ఈరోజు మొదటి రౌండు ఏ సి ఎం స్ప్రేయింగ్ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం ప్రాథమిక వైద్యాదికారి డాక్టర్ అభినవ్ పిహెచ్సి వైద్యాధికారి రావిష్, ఆస్పిరేషనల్ బ్లాక్ కోఆర్డినేటర్ హెల్త్ అసిస్టెంట్ లక్ష్మణ్ ఏఎన్ఎం కవిత ఆశా వర్కర్లు మరియు అంగన్వాడీ టీచర్లు,గ్రామంలో ని గర్భిణీ స్త్రీలు,బాలింతలు ఉన్నారు.

## మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం

.

**- ఏబిసిడి వర్గీకరణను స్వాగతిస్తూ.. సుప్రీంకోర్టు తీర్పుతో మాదిగల సంబరాలు,స్వీట్ల పంపిణీ**
**- తూడిచెర్ల దుర్గయ్య మాదిగ ఎంఎస్పి మహాదేవపూర్ మండల ఇంచార్జీ**



మహాదేవపూర్(భూపాలపల్లి) ఆగస్టు 03 (నిజం చెపుతాం న్యూస్)జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాదేవపూర్ మండలం సూరారం ప్రధాన కూడలి వద్ద మాదిగలు, మాదిగ ఉపకులాలు శనివారం నాడు తుడిచెర్ల దుర్గయ్య మాదిగ ఆధ్వర్యంలో అణగారిన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ సీట్లు పంచారు. ఈ సందర్భంగా దుర్గయ్య మాదిగ మాట్లాడుతూ.. సుదీర్ఘమైన పోరాటం 30 సంవత్సరాల పోరాటంలో అధర్మం ఓడిపోయి, ధర్మం గెలిచిందని మాదిగలు, మాదిగ ఉపకులాలకు భవిష్యత్తులో ఈ ఏబిసిడి వర్గీకరణ వలన విద్యలో ఉద్యోగంలో రాజకీయంలో అందరికీ సముచిత స్థానం జరుగుతుందని, మందకృష్ణ మాదిగ కల నెరవేరిందని, ఈ దేశంలో అన్ని రాష్ట్రాల మాదిగలు, మాదిగ ఉప కులాలకు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగంలో పొందు పరిచిన హక్కులు, అందరికీ సమానంగా అందాలన్నదే మంద కృష్ణ మాదిగ కల అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొయ్యల మల్లయ్య, మాజీ వార్డ్ మెంబర్ ఆయిల్ల సంధ్య లక్ష్మణ్, మందపల్లి వెంకటస్వామి, కొయ్యల శ్రీనివాస్, తూడిచెర్ల సుమన్, దేవేందర్, పులియాల మహేష్, మరియు పలువురు పాల్గొన్నారు.

## వేలుబెల్లి పాఠశాల లో వైద్య శిబిరం నిర్వహించిన ఎం ఎల్ హెచ్ పి థెరిస్సా



నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 3(నిజం న్యూస్ ) కొత్తగూడ మండలం వెలుబెల్లి ఎం పి పి ఎస్ ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు వైద్య శిబిరం నిర్వహించి మందులు అందజేశారు.అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన మరియు ముందు జాగ్రత్త వ్యక్తిగత పరిశుభ్రత పై వివరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు,ఏ ఎన్ ఎం శివ రాణి, ఆశ అవంతిక, విద్యార్తులు పాల్గొన్నారు.

# నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క.**
**- మార్చి 2025 నాటికి ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేయాలి.**






ఏటూరునాగారం(ములుగు)ఆగస్టు3 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:సెంట్రల్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ద్వారా ముందస్తుగా దరఖాస్తుల పరిశీలన.4 దశలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కొరకు ప్రత్యేక బృందాల ఏర్పాటు.రాబోయే 3 నెలలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలిఎల్ .ఆర్.ఎస్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన డిప్యూటీ సీఎంరాష్ట్రంలో క్రమబద్ధికరణ కోసం దరఖాస్తు చేసుకున్న ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పూర్తి చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి భూపాల్ పల్లి జిల్లా ఐడిఓసి నుంచి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి. శ్రీజ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్ ముందస్తుగా ఎల్.ఆర్.ఎస్ పథకం కింద వచ్చిన దరఖాస్తులు, వాటి ప్రస్తుత స్థితిగతులు, ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ పూర్తి చేసేందుకు నిర్దేశించుకున్న ప్రణాళిక మొదలగు వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల సంబంధించి అనుసరించాల్సిన విధానం పై ప్రభుత్వం సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించి, న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ప్రక్రియమొదలుపెట్టాలని నిర్ణయించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్ట్ సిస్టం అధికారులకు పూర్తి స్థాయిలో అందిస్తామని అన్నారు. 2020 నాటి ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా,ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియ ద్వారా ఎక్కడ ప్రభుత్వ భూమికి నష్టం కలగవద్దని, అదే విధంగా నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. ఎల్.ఆర్.ఎస్ సంబంధించి దాదాపు 20 లక్షలకు పైగా దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటి స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం స్క్రూటినీ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపించి సకాలంలో పూర్తి చేయాలని , దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ 2020 క్రింద 25 లక్షల 70 వేల 708 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో ఇప్పటి వరకు 4 లక్షల 28 వేల 832 దరఖాస్తుల స్క్రూటినీ చేసి 60 వేల 213 దరఖాస్తుల ఆమోదించి సదరు భూముల క్రమబద్ధికరణ చేశామని అన్నారు. ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న దాదాపు 20 లక్షలకు పైగా ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ ప్రారంభించాలని, 4 దశలలో ఎల్.ఆర్.ఎస్ స్క్రూటిని ఉంటుందని మంత్రి తెలిపారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ కోసం జిల్లా కలెక్టర్లు వారి పరిధిలోని ప్రతి గ్రామానికి, మున్సిపాలిటీకి రెవెన్యూ ఇన్స్పెక్టర్,నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ వివరాలు సమర్పించాలని అన్నారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను ముందుగా సిజిజి (సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్ లైన్ లో ఫిల్టర్ చేసి, ధరణి ప్రొహిబిటెడ్ జాబితాలోని ఆస్తుల సర్వే నెంబర్ లతో చెక్ చేసి 2 లక్షల 5 వేల 562 దరఖాస్తులను గుర్తించి సదరు దరఖాస్తుదారులకు సమాచారం అందించడం జరిగిందని మంత్రి తెలిపారు. మిగిలిన ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను సంబంధిత అధికారులకు స్కూటినీ కోసం పంపామని పేర్కొన్నారు. ఎల్.ఆర్.ఎస్ మొదటి దశలో సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీ లలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లతో ఏర్పాటు చేసిన బృందానికి దరఖాస్తులు చేరుతాయని అన్నారు. ఈ బృందం క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమి కో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ నాలా,చెరువులు హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ధ్రువీకరణ కోసం ఆగస్టు మొదటి వారం నుంచి ప్రత్యేక డ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలని, ఈ బృందాలు ఫీల్డ్ వెరిఫికేషన్ సకాలంలో చేసే విధంగా జిల్లా కలెక్టర్లు పర్య వేక్షించాలని మంత్రి ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశలో సదరు దరఖాస్తులు స్థానిక సంస్థల నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా, రోడ్డు వెడల్పు ఓపెన్ స్పేస్ మొదలగు నిబంధనలు లేఔట్ లో పాటించారా అనే అంశాన్ని పరిశీలించి టౌన్ ప్లానింగ్ అధికారి ఆమోదిస్తారని, వెంటనే ఎల్.ఆర్.ఎస్ సంబంధించిన ఫీజు జనరేట్ అవుతుందని దీనిని దరఖాస్తుదారులకు తెలియజేయాలని, ఎల్.ఆర్.ఎస్ ఫీజు చెల్లించిన తర్వాత మూడో దశకు దరఖాస్తులు వెళ్తాయని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ రెండవ దశ పూర్తి చేసిన దరఖాస్తులలో నుంచి 1 శాతం దరఖాస్తులను యాదృచ్ఛికంగా డిప్యూటీ తహసిల్దార్ కి పంపి క్రాస్ చెక్ చేయాలని, ఈ ప్రక్రియ పక్కాగా జరిగే విధంగా జిల్లా కలెక్టర్ పర్యవేక్షించాలని మంత్రి సూచించారు. మూడవ దశలో ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తులను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, హైదరాబాద్ జిహెచ్ఎంసి హెచ్ఎండిఏ పరిధిలోని సిటీ ప్లానర్స్ డైరెక్టర్స్ పరిశీలించి ధ్రువీకరిస్తారని, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పరిధిలోనిగ్రామపంచాయతీలలోని దరఖాస్తులను సైతం అదనపు కలెక్టర్ధ్రువీకరిస్తారని, అదనపు కలెక్టర్ ధ్రువీకరణతో ఎల్.ఆర్.ఎస్ ప్రో సీడింగ్ జారీ అవుతాయని మంత్రి తెలిపారు.ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ లెవెల్ వెరిఫికేషన్ సజావుగా నిర్వహించేందుకు బృందాలకు అవసరమైన శిక్షణ అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని, జిల్లా కలెక్టరేట్, మున్సిపాలిటీ, అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కార్యాలయాల్లో ఎల్.ఆర్.ఎస్ సహాయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు.ఎల్.ఆర్.ఎస్ సంబంధించి జిల్లా మండల మున్సిపల్ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించే దరఖాస్తుదారులకు ఎల్.ఆర్.ఎస్ ప్రక్రియను వివరించాలని, ఎల్.ఆర్.ఎస్ కింద ఉన్న దరఖాస్తులను మార్చి 2025 నాటికి పూర్తి స్థాయిలో పరిష్కరించాలని ఆదేశగా అధికారులు పనిచేయాలని మంత్రి ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమంలో.. ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**- రామగుండం నగరపాలక సంస్థ కమిషనర్**





రామగుండం ఆగస్టు 3, నిజం న్యూస్.ఆగస్టు 5 నుండి 9 వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సి హెచ్ శ్రీకాంత్ కోరారు. ఈ మేరకు శనివారం నగర పాలక సంస్థ కార్యాలయంలో వివిధ విభాగాల అధికారులు , వార్డు అధికారులు , మెప్మా ఆర్ పి లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రార%శీ%భిస్తున్న ఈ కార్యక్రమాన్ని రామగుండం నగరంలో అమలు చేయడానికి జిల్లా కలెక్టర్ నిర్దేశించిన విధి విదానాలననుసరించి ఐదు రోజుల కార్యాచరణ ప్రణాళికా రూపొందించినట్లు తెలిపారు.ఆగస్టు 5 న ప్రారంభ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ,స్వయం సహాయక సంఘాలు , వార్డు కమిటీ సభ్యుల సహకారంతో స్వచ్ఛదనం %-% పచ్చదనం మెరుగుపరచడం పై అవగాహనా సమావేశాలు ర్యాలీ, ఇతర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఆగస్టు 6 న త్రాగు నీటి వనరులు, వాన నీటి సంరక్షణ కు సంబందించిన పనులు , 7 న నీరు నిలిచిన గుంతలను పూడ్చడం , మురుగు నీరు నిలువ ఉండ కుండా ఏర్పాట్లు చేయడం , 8 న వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది సహకారంతో.. జ్వర సర్వే ,అంటువ్యాధుల వ్యాప్తి నివారణా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.అలాగే పశు సంవర్ధక శాఖ సిబ్బంది సహకారంతో కుక్కల సర్వే , మనుషులపై దాడి చేసే స్వభావం ఉన్న వీధి కుక్కలను గుర్తించి స్టెరిలైజ్ చేయడం, జంతు జనన నియంత్రణ కేంద్ర నిర్వహణ తదితర కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఆగస్టు 9 న డ్రై డే పాటిస్తూ.. నివాస గృహాలతో పాటు ప్రభుత్వ సంస్థలు , ప్రభుత్వ స్థలాలను శుభ్రం చేయడం , శిథిలావస్థ కు చేరుకున్న భవనాలు , గోడలను గుర్తించి తొలగించడం, వన మహెూత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం , మొక్కలు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళి విజయవంతంగా నిర్వహించడానికి, అందరు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ సెక్రెటరీ రాజు ,సూపరిండెంట్ మనోహర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ మంజూరై కొద్ది రోజుల్లో తరగతుల ప్రారంభం అవుతున్న సందర్భంగా వారం రోజుల ఉత్సవాలు జరుపుకుంటున్న ఐక్య విద్యార్థి సంఘాలు

నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు3(నిజం న్యూస్ )నర్సంపేట అభివృద్ధి ప్రదాత %ఢ% మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి గారి కృషితో నర్సంపేట ప్రాంతానికి ప్రభుత్వ మెడికల్ కాలేజ్ మంజూరై కొద్ది రోజుల్లో తరగతుల ప్రారంభం అవుతున్న సందర్భంగావారం రోజుల ఉత్సవాల్లో భాగంగానేడు మాజీ సీఎం కెసిఆర్ గారికి %ఢ% వైద్యశాఖ మాజీ మంత్రివర్యులు మంత్రి హరీష్ రావు గారికి నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ.నర్సంపేట పట్టణంలోని కాకతీయ కలతోరణం కూడలి వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో. టపాసులు కాల్చి %ఢ% స్వీట్స్ పంపిణీ చేసిన విద్యార్థి సంఘాల నాయకులు ఈ సందర్భంగా బిఆర్ఎస్వి డివిజన్ నాయకులు సదిరం వినయ్ గారు మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని నర్సంపేట ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దడానికి కృషి చేసి, నర్సంపేట పట్టణానికి మెడికల్ కళాశాల మంజూరు కోసం మాజీ ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, హరీష్ రావు గార్ల దృష్టికి తీసుకువెళ్లి నర్సంపేట ప్రాంతానికి మెడికల్ కళాశాల మంజూరు చేయించి,జీవో జారీ చేసిన ఒక సంవత్సరం వ్యవధిలోనే మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఏనేలేని కృషిచేసిన ఘనత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారిది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు అజయ్,బొట్ల నరేష్,బి ఆర్ ఎస్ వి నర్సంపేట పట్టణ అధ్యక్షులు దేవోజు హేమంత్, బాలకృష్ణ, సిద్దు,నల్లరవీందర్,నరేష్,ప్రశాంత్,వినోద్,రాకష్ ,రోషన్ ,శ్రీశాంత్ ,యశ్వంత్ బాలకృష్ణ ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చాల్లా ధర్మారెడ్డి



వరంగల్ ప్రతినిధి ఆగసు 3 నిజం న్యూస్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్16. 15 16వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్ మొగిలిచర్ల గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించిన పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇటీవల మృతి చెందిన సట్ల వీరలక్ష్మి బిద్యాల రమణయ్య కుటుంబాలలో పరామర్శించి ఓదార్చి రగడ సానుభూతి తెలియజేయడం జరిగింది ఆ కుటుంబానికి ఎల్లవేళలా ఎప్పటికీ ఈ ఆపద వచ్చిన వెన్నంటి ఉండి ఆదుకుంటామని అన్నారు అనంతరం ఆరోగ్యంతో బాధపడుతున్న మొగిలిచర్ల వాస్తవ్యులు బిఆర్ఎస్ నాయకులు రవీందర్ రావు ఆరోగ్య పరిస్థితి బాగా లేని నందు వలన ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో16 వ డివిజన్ కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వరంగల్ ప్రతినిధి ఆగస్టు 3 నిజం న్యూస్ సంగెం మండలం కేంద్రం రైతు వేదికలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎం ఆరెఫ్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన పరకాల శాసనసభ్యులు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లో పెళ్లి అయిన కుటుంబంలో ఆడ పిల్లకు తల్లిదండ్రులకు అండగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి సిఎంఆర్ఎఫ్ పథకాలచే పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆపదలో ఆదుకుంటుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి ఇంటికి కుల మత భేదాలు లేకుండా ఏ కులమైన ప్రతి కుటుంబానికి నేనున్నానంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబానికి అమ్మాయి పెళ్లి ఖర్చులకోసం ప్రత్యేకంగా ఆ కుటుంబం ఇబ్బందులు పడకుండా పేద కుటుంబాల పెళ్లి ఖర్చులకోసం ఇచ్చే సహాయం కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పార్టీలకతీతంగా ప్రతి ఇంటికి అందుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో పెళ్లి అయిన తర్వాత కొన్ని నెలలు కొన్ని సంవత్సరాలు అధికారుల చుట్టూ ఆఫీసులో చుట్టూ తిరిగిన రోజులు ఉన్నాయి ఇప్పుడు అలా కాకుండా పెళ్లి అయిన తర్వాత వెంటనే ఆ కుటుంబానికి మేమున్నామంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కుటుంబానికి సంబంధించిన కల్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు ఆ కుటుంబానికి ఆ గ్రామానికి డివిజన్ కు మండలాలకు వచ్చి ఇవ్వడం జరుగుతుంది అన్నారు సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు కూడా ఎలాంటి ఇబ్బందులు అధికారుల చుట్టూ తిరగకుండా సకాలంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేయడం జరుగుతుందని అన్నారు పార్టీలకు అతీతంగా నిరుపేదలకు ప్రజలకు అందుబాటులో ఉండే ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు..ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సంగెం మండల్ పార్టీ అధ్యక్షులు చొల్లోటి మాధవరెడ్డి మాజీ ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి కాంగ్రెస్ నాయకులు రమేష్ రాజు, శ్రీకార్ 17వ డివిజన్ కాల్ రేట్ పార్టీ అధ్యక్షులు పసునూరి వేణుగోపాల్ (సాల్మన్ ) పసునూరి శ్రావణ్ పసునూరి సంపత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు మహిళలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ సిబ్బందికి జర్కిల్లు అందజేసిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్



గూడూరు ప్రతినిధి ఆగస్టు 03 (నిజం చెబుతాం) గూడూరు గ్రామపంచాయతీ పరిధిలో శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ సిబ్బంది 22 మంది వర్కర్స్ కు జర్కిన్లు మరియు గూడూరు గ్రామపంచాయతీ సంబంధించిన ఆటో డ్రైవర్స్ అందరికీ జిల్లా కార్యదర్శి వంకుడోత్ కొమ్మలు నాయక్ ఆధ్వర్యంలో, జర్కిల్లు అందరికీ పంచడం జరిగింది. ముఖ్య అతిథులుగా గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్టి వెంకన్న గారు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీ పాల్ రెడ్డి గారు, పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా సహకార దర్శి అర్రెమ్ వీరస్వామి గూడూరు టౌన్ ప్రెసిడెంట్ రాస మల్ల యాకయ్య, మండల ప్రచార కమిటీ ఎలమందల శ్రీనివాస్, టౌన్ కార్యదర్శి సూర శీను, మైనార్టీ మండల ప్రధాన కార్యదర్శి హుస్సేన్, మండల సీనియర్ నాయకులు రాస మల్ల రాములు, బుర్ర జోగయ్య, ఏదుల ఆదినారాయణ, మండల శీను, గూడూరు మండల్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్, మండల నాయకులు సోమన్న మాజీ వంకుడోత్ వార్డ్ నెంబర్ పిసా చట్ట ఉపాధ్యక్షుడు కిషన్ నాయక్ మాజీ వార్డ్ నెంబర్ వాకుడోత్ రవి, వాంకుడోత్ శీను,శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శినాగలి వీరస్వామి,ఆటో యూనియన్ అధ్యక్షుడుతంగేళ్లపల్లి కృష్ణ జిపి కార్మికులు పూల వెంకన్న బత్తుల వెంకన్న కాసిం వీరమల్లు మొదలైన కార్మికులు పాల్గొన్నారు,

## జయముఖి కళాశాలలో హెటిరో ల్యాబ్స్ క్యాంపస్ ప్లేస్మెంట్స్ డ్రైవ్




నర్స%శీ%పేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 3(నిజం న్యూస్ )స్థానిక జయముఖి ఫార్మసీ కళాశాలలో ప్రముఖ ఫార్మసిటికల్ కంపెనీ హెటిరో ల్యాబ్స్ ప్రాంగణ నియామకాలు నిర్వహించినారు ఈ యొక్క కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.జయముఖి ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ సెలక్షన్ నిర్వహించారని కళాశాల ప్రిన్సిపల్స్ డాక్టర్ వాసుదేవ మూర్తి మరియు డాక్టర్ జి అనిల్ కుమార్ తెలిపారు.హైదరాబాదుకు చెందిన ప్రముఖ ఎమ్ న్ సి కంపెనీ ఎటిరో ఫార్మా కంపెనీ నిర్వహించిన ఎంపికలో ఫార్మసీ విద్యార్థులు 150 మంది పైగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం శ్రీ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతి ఒక్కరు ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకొని ప్లేస్మెంట్ సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కంపెనీ ప్రతినిధులు శ్రీ సుబ్రహ్మణ్యం మరియు శ్రీ రామాంజనేయులు మాట్లాడుతూ కంపెనీలోని వివిధ శాఖలు వాటి పనితీరు గురించి వివరించినారు ఇందులో భాగంగా విద్యార్థులకు మూడంచెల పరీక్షలు నిర్వహించారు అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఎంపిక చేశారు ఎంపికైన విద్యార్థులకు కళాశాల డైరెక్టర్ శ్రీ ఎన్ చంద్రశేఖర్ రెడ్డి మరియు కళాశాల ఉపాధి కల్పన విభాగాధిపతి శ్రీ టి అశ్విన్ కుమార్ డాక్టర్ శ్రీరామ్ అభినందించారు క్యాంపస్ ప్లేస్మెంట్స్ డ్రైవ్

## 256 కిలోల భారీ స్థాయి గంజాయిని తరలిస్తున్న గంజాయి స్మాగ్లర్లు అరెస్ట్




నర్సంపేట టౌన్ రిపోర్టర్ ఆగష్టు 3(నిజం న్యూస్ ) టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్న సంఘటన వరంగల్ జిల్లా నర్సంపేటలో చోటుచేసుకుంది. రూ.64 లక్షల విలువ గల 256 కిలోల గంజాయి సహా రెండు కార్లు, మూడు మొబైల్స్ పట్టుబడినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు చెందిన బానోతు బాబు కుమారస్వామి, నస్పురి కుమారస్వామి లు జీవనోపాధి కోసం కారు డ్రైవింగ్ చేసేవారు. ఈజీ మనీ కోసం అలవాటు పడిన వీరు చెడు మార్గం వైపు వెళ్లారు. ఈ క్రమంలోనే ఏపీలోని డొంకరాయి పరిసర ప్రాంతాల నుంచి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి ఇతర రాష్ట్రాలకు రహస్యంగా తరలించి గంజాయిని ఎక్కువ ధరకు విక్రయించేవారు. ఈ క్రమంలోనే డొంకరాయి లోని ముకుంద్ తో వీరికి పరిచయం ఏర్పడింది. మరో ముగ్గురితో కలిసి 256 కిలోల గంజాయిని కొనుగోలు చేశారు.రెండుకిలోల చొప్పున మొత్తం 128 ప్యాకెట్లలో సిద్ధం చేసి తరలించేందుకు ఏర్పాట్లు చేశారు. డొంకరాయి నుంచి భద్రాచలం, మహబూబాబాద్ మీదుగా నర్సంపేటకి నిందితులు కారులో గంజాయిని తరలిస్తున్నట్లుగా పోలీసులకు పక్కా సమాచారం అందింది. శనివారం వేకువజామున టాస్క్ ఫోర్స్ పోలీసులు స్థానిక పోలీసులు సంయుక్తంగా వాహన తనిఖీలు చేపట్టారు. కమలాపురం గ్రామ క్రాస్ రోడ్ దగ్గర పోలీసులను గుర్తించిన నిందితులు తప్పించుకునే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు నిందితుల కారును అడ్డగించారు. కారులో గంజాయి ప్యాకెట్లను గుర్తించి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. జలెందర్, అంగోతు రాజేందర్, ముకుంద్ అనే వ్యక్తులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ ముఠా సభ్యులను అరెస్టు, గంజాయిని స్వాధీనం చేసుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోలీసులను సీపీ అభినందించారు

## ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్ ప్రెస్ మీట్

**- బీజేపీ, బిఆర్ఎస్ పై ఫైర్**



వేములవాడ, ఆగస్టు3, (నిజం చెపుతాం)గత పదేళ్లుగా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వాలు వేములవాడ రాజన్న ఆలయానికి ఎన్ని నిధులు తెచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలేదు, ఎలా ప్రభుత్వ దిష్టి బొమ్మను బీజేపీ నాయకులు దహనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలు ఆశీర్వాదం చేసి ఎన్నుకున్నారని, 2024-25లో బడ్జెట్ లో విటీడీఏ 50 కోట్లు పెట్టించామని, బీజేపీ, బిఆర్ఎస్ నాయకులు ఎం సమాధానం చెబుతారని, బీజెపీ ప్రభుత్వం రాజన్న ఆలయానికి ఎం చేసింది, దేశ ప్రధాని హెూదాలో నరేంద్ర మోడీ వచ్చి ఏం ప్రకటన చేయలేదు, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రాజన్న ఆలయ అభి వృద్ధినీ విస్మరించారన్నారు. మేము ఇప్పటికే సిఎం హెూదాలో విటిడి ఏ పై మీటింగ్ పెట్టాడని, ఏడాది కాక ముందే రాజన్న ఆలయ అభి వృద్ధి కోసం 50 కోట్లు బడ్జెట్ లో పెట్టామని, బీజేపీ నాయకులు బేషరతుగా మళ్ళీ రాష్ట్ర ప్రభుత్వానికి పాలాభిషేకం చేయాలని, గత మాజీ ఎమ్మెల్యే సోషల్ మీడియాలో ఇష్టం వచ్చినట్లు పోస్టులు పెడుతున్నారని, ఏటా 100 కోట్లు బడ్జెట్ లో పెడుతా అని చెప్పినా కెసిఆర్ మోసం చేశారని, నేను మా మంత్రుల సహకారంతో 50 కోట్లు పెట్టించాను, బీజెపీ నాయకులు రాజకీయం కోసం మాత్రమే ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసారని, ప్రభుత్వానికి క్షమాపణ చెప్పాలి, రైతాంగానికి ఆదుకోవాలని ఎల్లంపల్లి రెండవ దశ నిర్మాణం కోసం నిధులు వెచ్చించాము హంగు ఆర్భాటాలు మేము చేయడం లేదు, రంగుల రంగుల బ్రోచర్లు మేము ఏనాడూ విడుదల చేయలేదని రైతులకు రుణ మాఫీ, మహిళలకు ఫ్రీ బస్సు, ఇప్పటికే చేసామని, ప్రతి పక్షాలకు భయం వేస్తుందని, మేము ఇచ్చిన హామీలు అమలు చేస్తున్నామని, తెల్లవారు జామున వరకు అసెంబ్లీ కోసాగించాము, చరిత్ర బిఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన బతుకమ్మ చీరాల బకాయిలను మా ప్రభుత్వం తీరుస్తుంది, ముంపు గ్రామాల సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయి, బీజేపీ, బిఆర్ఎస్ దిష్టి బొమ్మ దహనం నాటకాలను ప్రజలు మీరు గమనించండి.గత బిఆర్ఎస్ ఎంఎల్ఏ చేతగాని తనంతో వేములవాడ నియోజక వర్గం అభివృద్ధి విషయంలో వెనక బడి పోయింది. నేను కింది నుండి వచ్చిన వాడిని, అర్థం చేసుకోవాలి, అందరికీ గౌరవం ఇస్తే వాళ్ళు బుద్ధి చూపిస్తున్నారని, నేను సేవకుడిగా ఉంటాను, సేవ చేస్తాను, ఎస్సి వర్గీకరణ పై తీర్పును స్వాగతిస్తున్నామనీ ఆయన తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించిన బిజెపి నాయకులు

**- అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు**
**- ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**
**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము**



వనపర్తి బ్యూరో 03 ఆగస్టు ( నిజం న్యూస్ ) : వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శనివారం వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షులు బచ్చురాము ఆధ్వర్యంలో గత మూడు శతాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ, ఎస్టీ (ఏ బి సి డి) వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నారని ఈ నేపథ్యంలో హైదరాబాద్ వేదికగా విశ్వరూప్ మహాసభలో ప్రధాని నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకోవడం గర్వకారణంగా ఉందని పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అన్నారు. నరేంద్రుని నోట మాట వచ్చిందంటే కచ్చితంగా అమలు చేస్తారని తెలిపారు .ఎస్సీ వర్గీకరణ( ఏ బి సి డి )సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగారంటీలు అని చెప్పి అబద్ధాలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత ఇంతవరకు ఒక్కటి కూడా అమలు కాలేదు మహిళలకు గృహలక్ష్మి కింద సిలిండర్లు ఇవ్వలేదు, రేషన్ కార్డులు ఇస్తానని చెప్పి ఈరోజు ఆరోజు అని కాలయాపన చేయడం కాంగ్రెస్ పార్టీ కే చెల్లింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వనపర్తి బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టి (ఏబిసిడి) వర్గీకరణ కు భారత ప్రధాని మోదటి నుంచి సానుకూలంగా ఉన్నారని ఈ విజయంలో ఆయన పాత్ర మరువలేనిదని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చ రాష్ట్ర నాయకులు చిత్తారి ప్రభాకర్ ,జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి,సుమిత్రమ్మ,రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు,జిల్లా కార్యదర్శి రామ్మోహన్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మామిళ్ళపల్లి రాయన్న సాగర్, బిజెపి ఎస్సీ మోర్చా సీనియర్ నాయకులు నారాయణ, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సుబ్రహ్మణ్యం ,బిజెపి సీనియర్ నాయకులు బి సుబ్రహ్మణ్యం,జిల్లా కార్యవర్గ సభ్యులు గోపీనాథ్, బిజెపి సీనియర్ నాయకులు బాలస్వామి, కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి జ్ఞానేశ్వర్ జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ నరసింహ, బిజెపి పట్టణ ఉపాధ్యక్షులు పెద్దమారు రాము,ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్,మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఖలీల్, పట్టణ కార్యదర్శి కడ మంచి శివ బిజెపి నాయకులు నవీన్,బిజెపి సీనియర్ నాయకులు పెద్దపులి కిరణ్,బిజెపి నాయకులు రాములు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## ధరణి లో వచ్చిన దరఖాస్తులను అధికారులు వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి బ్యూరో 03 ఆగస్టు (నిజం న్యూస్) : ధరణిలో వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించి కలెక్టర్ లాగిన్ కు పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం ధరణి దరఖాస్తుల పెండింగ్ పై ప్రిన్సిపల్ సెక్రటరీ ల్యాండ్ రెవెన్యూ నవీన్ మిట్టల్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ధరణి కేసులు పెండింగ్ లేకుండా వచ్చిన రెండు మూడు రోజుల్లో పరిష్కరించాలని, ఒక వేళ దరఖాస్తును తిరస్కరించాల్సి వస్తె అందుకు గల నిర్దిష్టమైన కారణాలను చూపిస్తూ తిరస్కరించాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆర్డీఓ, తహశీల్దార్లతో సమీక్ష నిర్వహించారు. ధరణి దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని, ముఖ్యంగా సక్సెషన్, మ్యూటేషన్ వంటివి లాగిన్ లో పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆర్డీవో, తహశీల్దార్లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్, ఆర్డీవో పద్మావతి, ఏ. ఒ భానుప్రకాష్, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## బస్సు కోసం విద్యార్థుల కష్టాలు



కామారెడ్డి జిల్లా బాన్సువాడ , నియోజకవర్గం జూలై 3 (నిజం చెపుతాం న్యూస్)బాన్సువాడ పట్టణంలోని తాడుకోలు చౌరస్తా వద్ద ఆర్టీసీ కి సంబంధించిన బస్సులో ప్రయాణించడానికి స్కూల్ విద్యార్థులు బయలుదేరుతారు ఉదయం బాన్సువాడ నుండి ఎల్లారెడ్డి కొత్త బాద్ మోడల్ స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సులు లేక సరిపోక ఇబ్బందులు పడుతున్నారు ప్రమాద అంచుల్లో విద్యార్థులు స్కూలు పిల్లలు చిన్నారులు స్కూల్ సమయానికి బస్సులు వేయకుండా ఒకే బస్సు వేయడం వల్ల బాన్సువాడ డిపో బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న చిన్నారులు విద్యార్థులు ఉచిత బస్సు ప్రయాణం రేవంత్ రెడ్డి సర్కార్ చిన్నారులకు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే కామారెడ్డి జిల్లా కలెక్టర్ గారు బస్ డిపో మేనేజర్ గారు చర్యలు తీసుకొని బస్సులు చిన్నారుల కోసం స్కూల్ సమయానికి ఎక్కువ బస్సులు వేయాలని ప్రజలు కోరుతున్నారు పిల్లల తల్లిదండ్రులు ప్రజలు కోరుతున్నారు ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజలు బాన్సువాడ బిజెపి పార్టీ తరఫున బిజెపి కార్యకర్త గుడుగుట్ల అనిల్ కుమార్ ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు సరిపడే విధంగా ఎలాంటి ప్రమాదాలు జరగకముందే ఆర్టీసీ డిపో ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలి బిజెపి, నాయకులు డిమాండ్ చేశారు

## విద్యార్థులకు ఉచితంగా టై, బెల్ట్ ల పంపిణీ



మహబూబాబాద్ బ్యూరో ఆగస్టు 3 (నిజం న్యూస్) మహబూబాద్ వాస్తవ్యులు తాడూరి మల్లిఖార్జున్ వారి తల్లిదండ్రులైన తాడూరి లక్ష్మయ్య, నరసమ్మల జ్ఞాపకార్థం.. మండలంలోని రాజోలు ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థినీ, విద్యార్థులకు సుమారు 70కి పైగా టై, బెల్టులను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయరాణి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు టై ,బెల్టులు అందించడం అభినందనీయమని... ప్రభుత్వ పాఠశాలలో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన జరుగుతుందని.. నాణ్యమైన చదువుతోపాటు.. ఉచిత భోజనం.. పాఠ్యపుస్తకాలు అందిస్తున్నామన్నారు... విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరు సేవా గుణం కలిగి ఉండాలని కోరుతూ తమ పాఠశాల పిల్లలకు టై, బెల్టులు అందించిన తాడూరి మల్లికార్జున్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తరపున.. విద్యార్థిని విద్యార్థుల తరఫున.. కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని శాలువాతో సత్కరించారు.ఇంకా ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి. రాములు.. జి. కార్తీక్, ఎ.సుభాషిణి, ఎస్.కె. అస్మత్ పాషా, వి. దయా, తబిత పాల్గొన్నారు

## ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టులో ఆమోదించిన సందర్భంగా సిరి సిల్లలో సంబరాలు..




సిరిసిల్ల టౌన్ ఆగస్టు 3(నిజం చెబుతాము) రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసిన సందర్భంగా రేవంత్ రెడ్డి గారికి. దళితుల ఆశాజ్యోతి ఎంఆర్పిఎస్ వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ గారికి శుభాకాంక్షలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు. కత్తెర దేవదాసు గారు. లింగంపల్లి సత్యనారాయణ 9 వాడు కౌన్సిలర్. అవునురీ వెంకట్ రాములు. మాట్లా శంకర్. నేదురు లక్ష్మణ్. గడ్డం కిరణ్. గడ్డం వెంకటస్వామి. బొడ్డు నారాయణ. సిరిసిల్ల నరసన్న. శ్యాగా దేవేందర్. సిరిసిల్ల పరశురాములు. ఆకునూరు బాలకృష్ణ. పంగా శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయానికి దాతృత్వం చాటుకున్న దాతలు

**- ఏఎస్పీ శేషాద్రిని చేతులమీదుగా అందజేత**



వేములవాడ,ఆగస్టు 3,(నిజం చెపుతాం)ఈనెల 9న పేదింటి అమ్మాయి వివాహం జరగనుండడంతో పెళ్లికూతురు తల్లి కోసిని లక్ష్మి ట్రస్టును సంప్రదించగా ట్రస్టు మరియూ ఇతర గ్రూపులలో పోస్ట్ చేయగా దాతలు స్పందించి పట్టుచీర, 50కిలోల బియ్యం, 25వేల రూపాయలు విరాళాల రూపంలో అందించగా శనివారం రోజున పెళ్లికూతురు తల్లి లక్ష్మికి ఏఎస్పీ శేషాద్రిని చేతుల మీదుగా అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వహకులు తెలియజేశారు.ట్రస్టు సభ్యులు డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గ్రూపులో పోస్టు చేసిన 24 గంటల్లో స్పందించి విరాళాలు అందించిన దాతలకు కృతజ్ఞతలు అన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, తాళ్లపల్లి ప్రశాంత్, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, పొలాస రాజేందర్, తోట రాజు, నంది సాయికుమార్, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చదనం-పరిశుభ్రతపై సమావేశం - ఎంపీడీఓ కుసుమ, మాధురి



కల్వకుర్తి అమనగల్ ఆగస్ట్ 03 ప్రతినిధి సిద్ధిక్ (నిజం చెపుతాం ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని గ్రామాల్లో పటిష్టంగా అమలుపరిచి విజయవంతం చేయాలని అమనగల్లు మండల ఎంపీడీఓ కుసుమ.మాధురి అన్నారు. శనివారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎం.ఈ.ఓ. సర్దార్ మున్సిపల్ కమిసనర్ వసంత,వైద్యదికారి మంజుల దేవి,ఏపియం వెంకట్ రెడ్డి, గ్రామ ప్రత్యేక అధికారులు,గ్రామపంచాయతీ కార్యదర్శిల తో కలిసి ఎంపీడీఓ కుసుమ మాధురి స్వచ్ఛదనం.పచ్చదనం కార్యక్రమం పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లెలను పట్టణాలకు దీటుగా అభివృద్ధి చేయాలని ఉద్దేశ్యంతో ఈ నెల 5 నుండి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం చేపట్టనుందని. ఈ కార్యక్రమంతో ప్రతి గ్రామం పారిశుధ్యంతో స్వచ్ఛదనం, మొక్కలు నాటడంతో పచ్చదనం సంతరించుకుని గ్రామాల రూపు రేఖలు మారేలా గ్రామస్థాయి అధికారులు నాయకుల,ప్రజల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ నెల 5న గ్రామాల్లో నీస్వయం సహాయక సంఘాల మహిళలతో,యువతతో సమావేశము నిర్వహించి వారితో గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలన్నారు.ఈ నెల 6న ప్రతీ గ్రామంలో ఉన్న త్రాగునీటి ట్యాంకులను శుభ్రం చేయించి, క్లోరినైజేశన్ చేపట్టాలని, 7న రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చే కార్యక్రమం,8న వైద్యాధికారులతో కలసి డెంగ్యూ, మలేరియా వంటి విష జ్వరాల బారిన పడకుండా ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కల్పించాలని, 9 న ప్రభుత్వ కార్యాలయ పరిసరాల ను శుభ్రం చేయించాలని, అదేవిదంగా వనమహోత్సవంలో భాగంగా మొక్కలను నాటాలని సూచించారు.ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో పతిష్టవంతంగా అమలు చేసి స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది. ఆశా వర్కర్స్,మహిళల సంఘాల అధికారులు,వివిధ గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## గద్దర్ అవార్డులను ఇవ్వడం సంతోషకరం

**- గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ యాదగిరి**



మహేశ్వరం, ఆగస్టు 3 నిజం, న్యూస్ ప్రతినిధి:ప్రభుత్వం గద్దర్ అవార్డులను ఇవ్వడానికి సానుకూలంగా అంగీకరించడాన్ని స్వాగతిస్తున్నామని గద్దర్ అభిమానుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీఎల్ యాదగిరి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గద్దర్ అవార్డులపై ఫిలిం ఇండస్ట్రీ లో ఎవ్వరు స్పందించ లేదని ముఖ్యమంత్రి ఏ నుముల రేవంత్ రెడ్డి అసంతృ ప్తి వ్యక్తం చేయడంపై మెగాస్టార్, పద్మ విభూషణ్, చిరంజీవి స్పందించారనీ ఆయన తెలిపారు. ప్రజా వాగ్గేయకారుడు, నిరంతర శ్రామిక కాళాకారుడు, గద్దర్ పేరుతో అవా ర్డులివ్వడ%శీ% సము చితమని ఈ నిర్ణయము తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి ఆయన ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. తెలుగు సినీపరిశ్రమ తరపున ఫిలిం చాంబర్ ప్రొడ్యూసర్ కౌన్సిల్ ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకెళ్లేలా భాద్యత తీసుకోవాలని ఎక్స్ వేదిక గా పోస్ట్ చేయడాన్ని గద్దర్ అభిమానుల సంఘం అభినదిస్తుందనీ ఆయన తెలిపారు. సినీ రంగ%శీ%లోనే వారు కాకుండ ప్రజా ఉద్యామాలలో ఉంటు పాటలు, కవితలు, రచనలు, చేస్తున్న వారికి, రాజకీయంగా ప్రజలతో కలసి వారి సమస్యలు తీర్చే పొలిటికల్ లీడర్ల కు గద్దర్ అవార్డు లను ఇవ్వాలని గద్దర్ అభి మానుల సంఘం అభిప్రాయం వ్యక్తం చేస్తుందనీ ఆయన పేర్కొన్నారు. ఈ సంవత్సరం నుండే అవార్డులు ఇవ్వడం చేపట్టాల ని ఆయన ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 6న రవీంద్రభారతిలో జరిగే గద్దర్ వర్ధంతి సభను కవులు, కళాకారులు, మేధావులు, విద్యావంతులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పచ్చదనం స్వచ్ఛతనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**- చైర్మన్ కాంటేకార్ మధుమోహన్.**



మహేశ్వరం, ఆగస్టు 3 నిజం, న్యూస్ ప్రతినిధి:పచ్చదనం, స్వచ్ఛదనం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములై విజయవంతం చేయాలని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ అన్నారు. శనివారం తుక్కుగూడ మున్సిపాలిటీలో జరిగిన పచ్చదనం, స్వచ్ఛతనం కార్యక్రమంలో కమిషనర్ వెంకటరామ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమంలో పాల్గొని తుక్కుగూడ మున్సిపాలిటీ నీ స్వచ్ఛ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ అభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. ఈనెల 5 నుండి 9 వ తారీకు వరకు జరిగే పచ్చదనం కార్యక్రమంలో మొక్కలను నాటి సంరక్షించాలని ఆయన సూచించారు. మొక్కలు మానవాళికి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎవరి వాటా ఎంతో తేల్చాకే వర్గీకరణ చేపట్టాలి

**- సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకుడు గాలెంకి రాములు.**



మహేశ్వరం, ఆగస్టు 3 నిజం, న్యూస్ ప్రతినిధి:ఎవరి వాటా ఎంతో తేల్చాకనే వర్గీకరణ అంశం చేపట్టాలని సీనియర్ అంబేద్కర్ సంఘం నాయకులు గాలెంకి రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజం న్యూస్ ప్రతినిధితో ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆర్డినెన్స్ తీసుకొచ్చి వర్గీకరణ చేపడతామనడం అనే ప్రతిపాదనను విరమించుకోవాలని ఆయన సూచించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులో విధి విధానాలను తెలుసుకోకుండా నిండు అసెంబ్లీ సమావేశంలో ఏకపక్షంగా వ్యవహరించడం సమంజసం కాదని ఆయన అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఆయన తెలిపారు. గతంలో మాజీ సీఎం కేసీఆర్ ప్రభుత్వంలో ఎలాగైతే ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహించారో అదే తరహాలో కులగననను చేపట్టాలని ఆయన తెలిపారు. కులగనన చేసిన తర్వాతనే ఎవరి వాటా ఎంతో తేల్చి వివిధ వర్గాలకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించే విధంగా ఉందని ఆయన ఉద్ఘాటించారు. కేంద్రంలోని ప్రధాని కార్యాలయం నుండే మొత్తం డాక్యుమెంట్లు సుప్రీంకోర్టుకు వెళ్లి అక్కడ నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. కులగనన చేసి అన్ని వర్గాలకు సమన్యాయం చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలతో వివిధ కులాలలో ఘర్షణలు తలెత్తే పరిస్థితులు నెలకొంటాయని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కాపీలను క్షుణ్ణంగా చదివిన తర్వాతనే నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నారు.

## మొక్కలను నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి



**- ఎంపీడీవో శైలజా రెడ్డి.**

మహేశ్వరం, ఆగస్టు 3 నిజం, న్యూస్ ప్రతినిధి:మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని ఎంపీడీవో శైలజ రెడ్డి అన్నారు. శనివారం వన మహోత్సవంలో భాగంగా మన్ సాన్ పల్లి,సుభాన్పూర్, పడమటి తండ, ఉప్పు గడ్డ తండా లలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని జోరుగా కొనసాగిస్తున్నట్లు ఆమె వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఓ పరిమళ, మహేందర్, జంగయ్య, గ్రామ పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## గద్దర్ వర్ధంతి సభను విజయవంతం చేయండి





**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నేషనల్ కో-ఆర్డినేటర్ వరుణ్ కుమార్.**

**- ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్.**

మహేశ్వరం, ఆగస్టు 3 నిజం, న్యూస్ ప్రతినిధి:ఈనెల 6న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగే గద్దర్ ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నేషనల్ కో-ఆర్డినేటర్ వరుణ్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కాడారం వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆగస్టు 6 మంగళవారం గద్దర్ యాది లో గద్దర్ వర్ధంతి సభను జయప్రదం చేద్దాం అని వారు అన్నారు. జనం గుండె చప్పుడు నోరులేని వారి గొంతుక ఆ గొంతుక మూల భారతీయుల సాంస్కృతిక రథసారధి, అలుపెరుగని పోరాట యోధుడు, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గజ్జ కట్టి పాదయాత్ర చేసిన మహా విప్లవ కళాకారుడు గద్దర్ అని పేర్కొన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్న కులరహిత సమాజం కోసం తన ఆట, మాట, పాటలతో తన జీవిత కాలాన్ని వెచ్చించి చైతన్య పరిచిన మహా కళాకారుడు, ప్రజావాగ్గేయకారుడు గద్దర్ అని వారు తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా సామాజిక మార్పు, ఆర్థిక విముక్తి, సాంస్కృతిక పునరేకికరణ సాధ్యమని నమ్మి తన జీవితం చివరి అంకంలో ఓటు చైతన్యంతో రాజ్యాధికారం సాధ్యమని నమ్మిన వ్యక్తి ఒక శక్తి గద్దర్ అని వారు చెప్పారు. బుద్ధుని మార్గంలో ప్రయాణం చేసి దమ్మ విప్లవాన్ని తీసుకురావాలని నమ్మిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. మహా కళాకారుడు గద్దర్ వర్ధంతిని ఘనంగా సబ్బండ వర్గాలు ఏకమై ఘనంగా జరుపుకుందా మనీ అన్నారు. ఆగస్టు 6 మంగళవారం మధ్యాహ్నం రెండు గంటల నుండి రాత్రి 9 గంటల వరకు రవీంద్రభారతిలో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆట మాట పాటలతో గద్దర్ యాది సభలో గద్దర్ వర్ధంతిని ఘనంగా జరుగుతుందనీ వారు పేర్కొన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం అన్ని జిల్లా కేంద్రాలలో గద్దర్ వర్ధంతిని ఘనంగా జరుపుకుంటుందని వారు తెలిపారు. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమానికి ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని ఆ మహా కళాకారునికి ఘనమైన నివాళు లర్పించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రటరీ జనరల్ పి. జయ ప్రకాష్, జాతీయ ఉపాధ్యక్షుడు బంటు వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బేకరీ రాజు, రాష్ట్ర కోశాధికారి బాపనపల్లి ప్రమోద్ కుమార్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కర్క నాగరాజ్, పంజాగుట్ట స్టాచు కమిటీ అధ్యక్షుడు పుణ్య భాను ప్రకాష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు నియోజకవర్గ స్థాయిలో ఏర్పడిన సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటము



శేరిలింగంపల్లి, 03 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :- హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీలో స్థానిక కాలనీ సభ్యులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్. రామకృష్ణ నగర్,హాఫీజ్ పెట్ డివిజన్. కాంగ్రెస్ ప్రభుత్వానికి గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉందని,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పక్క ప్రణాళికతో గ్రేటర్ హైదరాబాద్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తుందని,శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి గడపకు వెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని,ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారం చూపుతామని,నియోజకవర్గ పరిధిలోని ప్రతి కాలనీ/బస్తీలో అభివృధి పనులను సంబంధిత అధికారులతో త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేల అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర గౌడ్.. ఈరోజు హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డు పనులను మరియు చేపట్టాల్సిన పనులపై స్థానిక ప్రజలతో కలిసి పాదయాత్ర నిర్వహించారు అనంతరం కాలనీలో ఉన్న సమస్యలను పరిశీలించారు..ఈ కార్యక్రమంలో నాయకులు నాగేశ్వరరావు,విష్ణు,బాలకృష్ణ,శ్రీనివాస్ గౌడ్,పృథ్వి,విజయ్ కుమార్,రవి చందర్,కృష్ణ రెడ్డి,సతీష్,రమణారెడ్డి,రంగారావు,మున్న,మోహన్,సుమన్, నియోజకవర్గ యువ యల ఉదయ్ కిరణ్,వెంకటేష్ యాదవ్,సాయి యాదవ్,షేక్ బాజి తదితరులు పాల్గొన్నారు..

## దళిత బంధు దారి మళ్లితే సహించేది లేదు

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు హెచ్చరిక**



చింతకాని ఆగస్టు 3, నిజం చెపుతాం.దళిత బంధు పథకం దారి పడితే సహించేది లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు హెచ్చరించారు. శనివారం చింతకాని రైతు వేదికలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి, చింతకాని మండల దళిత బంధు పథక గ్రామ ప్రత్యేక అధికారులతో దళిత బంధు పథక అమలుపై ఉప ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతకాని మండలంలో అర్హులైన లబ్ధిదారులందరికి దళిత బంధు పథక లబ్ధి మంజూరు అయినట్లు తెలిపారు. దళిత బంధు దుర్వినియోగంలో లబ్ధిదారునికి ఎంత పాత్ర ఉంటుందో, ప్రత్యేక అధికారులకు అంతే పాత్ర ఉంటుందన్నారు. మొదటి దశ విజయవంతంగా పూర్తి చేసిన దళిత బంధు లబ్ధిదారులకు వారంలోగా రెండవ దశ నిధులు విడుదల చేస్తామని ఆయన అన్నారు. దళిత బంధు పథకంలో చింతకాని మండలం శాచ్యురేషన్ పద్ధతిలో ఎంపికైందని, అన్ని గ్రామాలను ప్రత్యేక అధికారులు సందర్శన చేసి దళిత బంధు పథకం కింద లబ్ధి పొందిన వారిని గుర్తించి వివరాలు సేకరించాలన్నారు. దళిత బంధు కింద మంజూరైన యూనిట్లు లబ్ధిదారుల వద్ద ఉన్నాయా? లేదా? అవి దారి మళ్లాయా విచారణ చేయాలన్నారు. ఇతరులకు అమ్మారా...,? బదిలీ చేశారా...? గుర్తించి, వాటన్నిటిని వారంలోగా తిరిగి లబ్ధిదారులకు ప్రత్యేక అధికారులు అందించాలన్నారు. దళిత బందు పథకం కింద మంజూరైన యూనిట్లను అమ్మడం కానీ, బదిలీ చేయడం నేరమని హెచ్చరించారు. లబ్ధిదారులు స్మాల్ స్కేల్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవడానికి అవసరమైతే ఇండస్ట్రియల్ పార్కును మంజూరు చేస్తామన్నారు. డెయిరీ,మేకలు, గొర్రెలు యూనిట్లకు ఇన్సూరెన్స్ చేయించింది, చనిపోయిన వాటికి ఇన్సూరెన్స్ ఇప్పించారా..? అని అధికారులను ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ చేయించడం, ఇప్పించడం అధికారుల బాధ్యతని ఆయన అన్నారు. డెయిరీ యూనిట్లలో గేదెలు ఏమయ్యాయి..? లబ్ధిదారులు వాటిని ఎక్కడ అమ్ముకున్నారు...? విచారించాలన్నారు. జేసీబీలు, ట్రాలీలను ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ పనులలో ఉపయోగించాలన్నారు. అవసరం అయితే అధికారులు జేసీబీ యజమానులకు, కాంట్రాక్టర్లకు మధ్య అనుసంధానకర్తలుగా వ్యవహరించి వాటిని ప్రభుత్వ పనుల్లో ఉపయోగించేలా చర్యలు చేపెట్టాలన్నారు. దళితబంధు పథకం వందకువంద శాతం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దళిత బంధు పథకం లో లబ్ధి పొందిన వారు ఎలాఉపయోగించుకుంటున్నారు... అనే సమాచారాన్ని నిరంతరం ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. దళిత బందులో పథకం లబ్ధిదారులు తమ పథకాన్ని మరొకరికి అమ్ముకోవడంగాని, వెరొక్కరికి ధారాదత్తం చేయడానికి వీల్లేదని హెచ్చరించారు. దళిత బంధు పథకం లబ్దిదారులు ఆ పథకం ఎలా నిర్వహిస్తున్నారు చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని, నూటికి నూరు పాళ్ళు దళిత బంధు లబ్దిదారులు వ్యాపారం చేయాల్సిందేనని, వారి వద్దనే వ్యాపారానికి కేటాయించిన యూనిట్లు ఉండాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో చింతకాని మండలాన్ని దళిత బంధు పథకానికి సాచురేషన్ మోడ్ లో ఎంపిక కాగా, 3,462 మంది లబ్దిదారులని గుర్తించినట్లు తెలిపారు. 1,888 మంది లబ్ధిదారులకు వంద శాతం దళిత బంధు లబ్ది చేకూర్చగా, మిగిలిన 1,574 మందికి మొదటి దఫా యూనిట్లు మంజూరు చేసి, గ్రౌండింగ్ చేశామన్నారు. మొదటి దఫా యూనిట్ల మొత్తం పోనూ, రూ. 28 కోట్లు లబ్ధిదారుల ఖాతాల్లో, రూ. 2 కోట్లు గేదెలు, గొర్రెల యూనిట్ల కొనుగోలుకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఖాతాలో నిల్వ ఉన్నాయన్నారు. వారం రోజుల్లో గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామాల సందర్శన చేసి, మంజూరు యూనిట్ల స్థితిగతులు ఆరా తీస్తారన్నారు. దళిత బంధు పథకం పక్కదారి పట్టించిన చోట, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు. విజయవంతంగా నడుస్తున్న యూనిట్లకు సంబంధించి, లబ్దిదారులకు రెండో దఫాలో ఏ తరహా యూనిట్లు మంజూరు చేయాలి, వారి ఆర్థికాభివృద్ధికి ఎలా చేస్తే బాగుంటుందనే దారిపై సమగ్రంగా పరిశీలన చేసి, నివేదిక సమర్పిస్తారని కలెక్టర్ అన్నారు. సమీక్ష లో గ్రామ ప్రత్యేక అధికారులు, ఆయా గ్రామాల్లో మంజూరు యూనిట్లు, వాటి స్థితిగతులను వివరించారు. ఉప ముఖ్యమంత్రి రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్ధ్ విక్రమ్ సింగ్, ఎస్సి కార్పొరేషన్ ఇడి ఏలూరి శ్రీనివాసరావు, రాష్ట్ర హస్త కళల అభివృద్ధి సహకార ఛైర్మన్ నాయుడు సత్యనారాయణ, చింతకాని మండల యమ్ పి పి.కె. పూర్ణయ్య, జెడ్పిటిసి పి. తిరుపతి కిషోర్, గ్రామ ప్రత్యేక అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

**ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ..**



మాద్గుల ఆగస్టు 03 (నిజం చెపుతాం): తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం అని తల్లిపాల వలన పిల్లలకు రోగనిరోధ శక్తిని పెంపొందించడానికి దివ్య ఔషధంగా పనిచేస్తాయని మాడ్గుల ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ అన్నారు.శనివారం మాడ్గుల మండలంలోని నర్సాయపల్లి, మాడ్గుల 2 అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించగా సూపర్వైజర్ జయమ్మ ఆయా కేంద్రాలలో పాల్గొని తల్లులకు పలు సూచనలు చేశారు.బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రు పాలు తాగించాలని తద్వారా గుండె జబ్బులు, క్యాన్సర్,బిపి,శ్వాస కోస వంటి ఎలర్జీ వ్యాధులను ఎదుర్కొనే శక్తి బిడ్డలో వస్తుందని ఆమె చెప్పారు.ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు సూదిని అనిత,యాదమ్మ,పాఠశాల ఉపాధ్యాయులు,ఆయాలు, గర్భిణీ స్త్రీలు తదితర మహిళలు పాల్గొన్నారు.

## జర్నలిజం సర్టిఫికెట్ కోర్సు లో ఉచిత శిక్షణ

శేరిలింగంపల్లి, ఆగష్టు 03, ( నిజాం చెపుతాం ) :- శేరిలింగంపల్లి మండల పరిధిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ( సి సి జె ) సర్టిఫికేట్ ఇన్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం కోర్సులో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు సివిలిటీ మీడియా అకాడమీ ఒక ప్రకటనలో తెలియజేసింది. రెగ్యులర్, కరస్పాండెన్స్ విధానంలో కొనసాగే ఈ కోర్స్ కాలవ్యవధి మూడు నెలలనీ, కోర్సు బోధన తెలుగు మీడియంలో ఉంటుందని ఆ సంస్థ తెలియజేసింది. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి సర్టిఫికెట్స్ అందచేయునుంది. ఆసక్తి కలవారు ఆగస్టు 20వ తేదీ లోపు దరఖాస్తుచేసుకోవాలని,మరింత సమాచారం కోసం సివిలిటీ మీడియా అకాడమీ కోఆర్డినేటర్ పులి అమృత్ గౌడ్, ఫోన్ నెంబర్ 9948967077 ను సంప్రదించవలసిందిగా ఆ సంస్థ తెలియచేసింది.

## నూతనంగా బాధ్యతలు చేపట్టిన కార్మిక శాఖ అధికారికి సన్మానం

**- కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్..**



కడ్తాల్ ఆగస్టు 3 (నిజం చెపుతాం): నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇబ్రహీంపట్నం కార్మిక శాఖ అధికారి ప్రమీలను శనివారం కడ్తాల్ మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్ ఇబ్రహీంపట్నంలోని కార్మిక శాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ కడ్తాల్ మండల శాఖ అధ్యక్షుడు పోతుగంటి అశోక్ 18 సంవత్సరాల నుండి 55 సంవత్సరాల వయసు గల కార్మికులందరికీ లేబర్ కార్డులు మంజూరు అయ్యేవిధంగా చూడాలని ఆమెను కోరగా సానుకూలంగా స్పందించి కార్మికులందరికీ లేబర్ కార్డు అందే విధంగా కృషి చేస్తానని ఆమె తెలిపారని కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోట్ర మల్లారెడ్డి,మాదారం సురేష్,రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యానికి నిలువుట(అద్దం)

**- అధికారులు తీరుకు ప్రతిబింబం**




సంగారెడ్డి ఆగస్టు 03 ( నిజం చెపుతాం) అధికారుల తీరు మేకపోతు గాంబీర్యం.!విద్యార్థులను పాఠశాలలకు తరలించే విషయంలో పాఠశాలల యాజమాన్యాలు వసూళ్లు చేసే తీరు విద్యార్థుల తల్లిదండ్రులకు వెన్నులో చలి పుట్టించే తీరుగా ఉంటుంది.!కానీ ఇక్కడ కనిపిస్తున్న దృశ్యం పటాన్చెరు మండలం ఇంద్రేశం గ్రామ పరిధిలోనీ ఓ పాఠశాల బస్సు వెనక అద్దం ధ్వంసమైన చిత్రం.!అయితే ఇదే గ్రామ పరిధిలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఉంది.!పాఠశాలల బస్సులు విషయంలో ఎంతో జాగ్రత్తగా ఉన్నాం.! అని చెప్పుకొనే ఎంవీఐ ఇక్కడ ఏం ఏం చేస్తున్నట్లు.? అంటూ ఈ బస్సును చూస్తున్న ప్రజలు అనుకుంటున్నారు.,,!ఇంత ప్రమాదకరంగా బస్సుకు వెనక అద్దం లేకుండా ప్రమాదకర స్థితిలో విద్యార్థులను తరలిస్తుండడంతో తల్లిదండ్రులను ఆందోళన కలిగిస్తున్న విషయం.! దీనిపై వెంటనే ఉన్నతాధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతో ఉంటుంది.సదరు పాఠశాల బస్సు వెనక అద్దం ప్రమాదకరంగా ఉన్న దృశ్యం శనివారం “నిజం” పత్రిక కెమెరాకు చిక్కింది.

## రోడ్డు ప్రమాదాలు నివారణకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గుంతలు పూడ్చివేత



దమ్మపేట ఆగస్ట్ 03(నిజం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలంలోని మందలపల్లి నుండి అశ్వారావుపేట వెళ్లే మార్గంలో రోడ్డుపై ఉండే గుంతల వలన ఇటీవల కాలంలో అనేక రోడ్డు ప్రమాదాలు జరుగిన విషయం మనందరికీ విధితమే.ఈ ప్రమాదాలు కొంతవరకు అయిన అరికట్టాలని దమ్మపేట పోలీస్ శాఖ వారు బాధ్యతతో రోడ్డు పై ఉన్న గుంతలు వారే స్వయంగా శ్రమదానం చేసి పూడ్చారు.ఈ కార్యక్రమంలో దమ్మపేట కానిస్టేబుల్ కాలేషా, హెూంగార్డ్ నరసింహారావు యువత పానుగంటి లోకేష్,ఆళ్ల పండు పాల్గొన్నారు.